

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI



ఆదివారం | 19-10-2025 | పేజీలు: 14 + 28 పేజీల ఆదివారం అనుబంధం | వెల (Price) : Rs. 8.00 | సంపుటి (Volume) : 66 సంచిక (Issue) : 184 | శ్రీ విశ్వావసునామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజమాసం, బహుళపక్షం, తిథి: త్రయోదశి మ.1.52 తదుపరి చతుర్దశి, నక్షత్రం: ఉత్తర సా.5.50 తదుపరి హస్త, వర్జ్యంతె.3.05-4.51, దుర్ముహూర్తం: సా.4.14-5.00, అమృతఘడియలు: ఉ.9.59-11.44, రాహుకాలం: సా.4.30-6.00, సూర్యోదయం: 6.12, సూర్యాస్తమయం: 5.47 | విజయవాడ సిటీ**

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

ఆంధ్రజ్యోతి
స్పోర్ట్స్
విజయవాడ ● ఆదివారం 19 అక్టోబరు 2025



ఒత్తిడిలో హర్మన్ సేన

నేడు ఇంగ్లండ్‌తో భారత్ కీలక పోరు

మ. 3 నుంచి స్టార్ నెట్‌వర్క్‌లో

మహిళల వన్డే ప్రపంచ కప్

ఇండోర్: వరుసగా రెండు మ్యాచుల్లో ఓటమితో తీవ్ర ఒత్తిడిలో పడిన భారత మహిళల జట్టు మరో కీలక పోరుకు సిద్ధమైంది. వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా ఆదివారం ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలుపే లక్ష్యంగా పోటీ పడనుంది. సెమీస్ చేరాలంటే హర్మన్‌ప్రీత్ సేన తాము ఆడాల్సిన మూడు మ్యాచ్‌లలో కనీసం రెండు నెగ్గాలి. విశాఖలో దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియాతో మ్యాచ్‌లను ఓడడంతో భారత జట్టు వ్యూహాలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఇంగ్లండ్ లాంటి పటిష్ట జట్టును ఎదుర్కొనేందుకు ఆరో బౌలర్‌తో బరిలోకి దిగాలనుకొంటోంది. ఈ క్రమంలో పేసర్ రేణుక, స్పిన్నర్ రాధా యాదవ్‌లో ఒకరికి చోటు దక్కే అవకాశం ఉంది. టాపార్డర్ స్మృతి మంధాన, ప్రతీక రావల్, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్ నిలకడలేని ఆట జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. మరోవైపు ఓటమి లేకుండా సాగుతున్న ఇంగ్లండ్‌కు ఈ మ్యాచ్‌లో గెలిస్తే సెమీస్ బెర్త్ దాదాపు ఖరారవుతుంది. పెద్దగా ఒత్తిడి లేకపోవడంతో బ్రంట్ సారథ్యంలోని ఇంగ్లండే ఫేవరెట్‌గా కనిపిస్తోంది. బ్యాటింగ్ విభాగం తడబాటుకు గురవుతున్నా..బౌలింగ్ మెరుగ్గా ఉంది.

పాక్-కివీస్ మ్యాచ్ వర్షార్పణం
సెమీస్‌కు దక్షిణాఫ్రికా

కొలంబో: మహిళల వన్డే ప్రపంచ కప్‌లో కొలంబో వేదికపై జరుగుతున్న మ్యాచ్‌లను వరుణుడు వెంటాడుతున్నాడు. ఇప్పటికే ఈ వేదికపై ఆడిన చివరి నాలుగు మ్యాచ్‌ల్లో మూడు వర్షంతో రద్దవగా.. తాజాగా పాకిస్థాన్-న్యూజిలాండ్ జట్ల మధ్య శనివారం జరిగిన మ్యాచ్‌కు కూడా వర్షం అడ్డుపడింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్ 25 ఓవర్లలో 92/5 స్కోరు దగ్గర ఉన్నప్పుడు భారీ వర్షం కురిసింది. రాత్రి 9 గంటల వరకు వేచిచూసినా వరుణుడు తగ్గకపోవడంతో అంపైర్లు మ్యాచ్ రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. రియాజ్ (28), మునీబా (22) రాణించగా, తహుహుకు 2 వికెట్లు దక్కాయి. మ్యాచ్ రద్దుతో పాక్ ఆశలు అడుగంటిపోగా.. కివీస్ టోర్నీలో నిలవాలంటే మిగిలిన రెండు మ్యాచ్‌లను నెగ్గాల్సిన పరిస్థితి నెలకొంది. తాజా ఫలితంతో.. 8 పాయింట్లతో ఉన్న దక్షిణాఫ్రికా అధికారికంగా సెమీఫైనల్లో అడుగుపెట్టింది. ఇప్పటికే ఆసీస్ సెమీస్ చేరిన సంగతి తెలిసిందే.

సాత్విక్ జోడీకి నిరాశ

ఓడెన్స్: డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టికి డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో చుక్కెదురైంది. ఈ భారత జంట సెమీఫైనల్లో 21-23, 21-18, 16-21తో జపాన్ ద్వయం టకురో హోకి/యుగో కొబయాషి చేతిలో ఓటమిపాలైంది.



యాదగిరీశుడి సేవలో
సింధు దంపతులు

యాదగిరిగుట్ట (ఆంధ్రజ్యోతి): బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు, వెంకటదత్త సాయి దంపతులు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని శనివారం దర్శించుకున్నారు. స్వామివారి నిత్య కల్యాణోత్సవంలో సింధు కుటుంబసభ్యులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. వీరికి మండపంలో పండితులు వేద ఆశీర్వచనం చేశారు.

తుదిపోరుకు తన్వీ

ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్



గువాహటి: వర్ధమాన షట్లర్ తన్వీ శర్మ.. బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ జూనియర్ చాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఈ క్రమంలో సైనా నెహ్వాల్, అపర్ణ పోపట్ తర్వాత ఈ టోర్నీ తుది పోరుకు చేరుకొన్న మూడో భారత మహిళా షట్లర్‌గా తన్వీ నిలిచింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో తన్వి 15-11, 15-9 లి సి య (చైనా)పై గెలిచింది. ఆదివారం జరిగే ఫైనల్లో రెండో సీడ్ అన్యపట్ పిచిట్‌ప్రీచెస్క్ (థాయ్‌లాండ్)తో తన్వి అమీతుమీ తేల్చుకోనుంది.

జ్యోతి సురేఖ కొత్త చరిత్ర

ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్లో కాంస్యం కైవసం



నాన్జింగ్ (చైనా): రికార్డులు కొల్లగొట్టడాన్ని ఆనవాయితీగా మార్చుకున్న తెలుగు ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ఖాతాలో మరో ఘనత చేరింది. ఈ విజయవాడ అమ్మాయి.. ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్స్‌లో కాంస్యం దక్కించుకుంది. దీంతో ఈ మెగా టోర్నమెంట్‌లో పతకం సాధించిన భారత తొలి మహిళా కాంపౌండ్ ఆర్చర్‌గా సురేఖ కొత్త చరిత్ర సృష్టించింది. ప్రపంచ నెం.2 ర్యాంకర్ ఎల్లా గిబ్సన్ (బ్రిటన్)తో శనివారం జరిగిన కంచు పతక పోరులో జ్యోతి అద్భుత ప్రదర్శన చేసింది. ఒక్క తప్పునకు తావివ్వకుండా..15కు 15 బాణాలను గురి చూసి సంధించి 10 పాయింట్ల చొప్పున రాబట్టింది. తద్వారా 150-140 స్కోరుతో గిబ్సన్‌ను చిత్తు చేసి కాంస్యం అందుకుంది. వరల్డ్ కప్ సిరీస్‌లలో చివరిదైన ఫైనల్లో మొత్తం ఎనిమిది మంది ఆర్చర్లు తలపడ్డారు. 29 ఏళ్ల సురేఖ క్వార్టర్‌ఫైనల్లో 143-140 స్కోరుతో అలెక్సిస్ రూయిజ్ (అమెరికా)పై విజయంతో టోర్నీలో శుభారంభం చేసింది. అయితే హోరాహోరీగా సాగిన సెమీఫైనల్లో ప్రపంచ టాప్ ర్యాంకర్ ఆండ్రియా బెకెరా (మెక్సికో) చేతిలో 143-145 సురేఖ ఓటమిపాలైంది. ఫలితంగా కాంస్యం పోటీలో నిలిచిన సురేఖ.. ప్రత్యర్థిపై అమోఘంగా రాణించి పతకం కైవసం చేసుకుంది.

వీరిపైనే కళ్లన్నీ!

గిల్ సారథ్యంలో ఉత్సాహంగా టీమిండియా

నితీశ్‌కు చాన్స్!

ఆస్ట్రేలియాతో తొలి వన్డే నేడు

ఉదయం 9 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో



పెర్త్: ఏడు నెలల సుదీర్ఘ విరామం తర్వాత స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ బరిలోకి దిగబోతున్నారు. అంతే కాదు.. సారథిగా శుభ్‌మన్ గిల్ ఆధ్వర్యంలో భారత వన్డే జట్టు తమ ప్రస్థానాన్ని ఆరంభించబోతోంది. ఈనేపథ్యంలో టీమిండియా ఆస్ట్రేలియా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగే తొలి పోరుకు పెర్త్ వేదిక కానుంది. వెటరన్ విరాట్, రోహిత్‌లకు ఇదే ఆఖరి ఆసీస్ పర్యటన కావచ్చన్న వార్తలు వినిపిస్తుండడంతో.. వీరి ఆటను తిలకించేందుకు ఇరు జట్ల అభిమానులు భారీగా స్టేడియానికి తరలిరానున్నారు. టెస్టులు, టీ20లకు గుడ్‌బై చెప్పాక వన్డేలకే పరిమితమైన రో-కో.. మార్చిలో చాంపియన్స్ ట్రోఫీతో చివరిసారి ఆడారు. ఇప్పుడు దృష్టంతా తమపైనే ఉండడంతో అంచనాలకు అనుగుణంగా రాణించాలన్న పట్టుదలతో ఉన్న వీళ్లిద్దరు..ఇప్పటికే నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చారు. అటు గిల్‌కు సారథిగా ఈ సిరీస్ కీలకం కానుంది. 2027 వరల్డ్‌కప్‌నకు అతని ఆధ్వర్యంలోనే జట్టు వెళ్లనుండడంతో వన్డేల్లో నాయకుడిగా గిల్ ప్రతిభ నిరూపించుకోవాల్సి ఉంది. మరోవైపు మిచెల్ మార్ష్ నేతృత్వంలోని ఆస్ట్రేలియా జట్టు సొంతగడ్డపై తడాఖా చూపాలనుకుంటోంది.



పటిష్టంగా భారత్: మాజీ కెప్టెన్ రోహిత్, నూతన సారథి గిల్‌తో ఇన్నింగ్స్ ఆరంభించనుండగా.. ఆ తర్వాత విరాట్, శ్రేయాస్, రాహుల్ రూపంలో టాపార్డర్‌తో పాటు మిడిలార్డర్ పటిష్టంగా కనిపిస్తోంది. హార్దిక్ లేకపోవడంతో సీమ్ ఆల్‌రౌండర్‌గా ఆంధ్ర క్రికెటర్ నితీశ్ కుమార్ అరంగేట్రం చేయొచ్చు. అక్షర్ ఏడో నెంబర్‌లో రానుండగా, స్పిన్నర్లు కుల్దీప్, సుందర్‌లలో ఒకరిని ఎంపిక చేయొచ్చు. బౌన్సీ పిచ్‌పై పేసర్లుగా సిరాజ్, అర్ష్‌దీప్‌లకు తోడుగా బంతి చేతపట్టేందుకు ప్రసిద్ధ్, హర్షిత్‌ల మధ్య పోటీ ఉంది.

తుది జట్లు (అంచనా)

భారత్: గిల్ (కెప్టెన్), రోహిత్, విరాట్, శ్రేయాస్, రాహుల్, నితీశ్, అక్షర్, సుందర్/కుల్దీప్, హర్షిత్, సిరాజ్, అర్ష్‌దీప్.

ఆస్ట్రేలియా: హెడ్, మిచెల్ మార్ష్ (కెప్టెన్), లబుషేన్, షార్ట్, కూపర్, ఫిలిప్, ఓవెన్, స్టార్క్, హాజెల్‌వుడ్, కునేమన్, ఎల్లిస్.

క్రికెటర్ల మృతికి అఫ్ఘాన్ ఆటగాళ్ల సంతాపం



ఆటగాళ్లను బలి తీసుకుంటారా..
మీతో ఆడేది లేదు

పాక్‌తో ముక్కోణపు సిరీస్ నుంచి వైదొలగిన అఫ్ఘానిస్థాన్

పాక్ వైమానికి దాడిలో.. అఫ్ఘాన్ క్రికెటర్ల మృతికి నిరసన

ఏసీబీకి ఐసీసీ, బీసీసీఐ మద్దతు

కాబూల్: పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనున్న ముక్కోణపు టీ20 సిరీస్ నుంచి వైదొలగుతున్నట్టు అఫ్ఘానిస్థాన్ ప్రకటించింది. అఫ్ఘానిస్థాన్‌లోని పక్తికా ప్రావిన్స్‌పై పాకిస్థాన్ శుక్రవారం అర్ధరాత్రి జరిపిన వైమానిక దాడిలో 14 మంది మరణించారు. ఇందులో ముగ్గురు దేశవాళీ క్రికెటర్లు కబీర్ ఆఘా, సిబ్గతుల్లా, హరూన్ ఉన్నారు. పాకిస్థాన్ దాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించిన అఫ్ఘానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఏసీబీ).. వచ్చేనెల 17 నుంచి 29 వరకు రావల్పిండి, లాహోర్ వేదికలుగా జరిగే ముక్కోణపు టోర్నీనుంచి తప్పుకొంటున్నట్టు వెల్లడించింది. ఈ టోర్నీలో పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌తోపాటు శ్రీలంక పాల్గొనాల్సి ఉంది.

క్రికెట్ ప్రపంచానికి నష్టం: జైషా

'ముగ్గురు క్రికెటర్ల మరణం అఫ్ఘాన్‌కే కాదు క్రికెట్ ప్రపంచానికే నష్టం. ఈ క్లిష్ట సమయంలో అఫ్ఘాన్ క్రికెట్ బోర్డుకు అండగా ఉంటాం' అని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఛైర్మన్ జై షా, బీసీసీఐ కార్యదర్శి సైకియా తెలిపారు.

టోర్నీ కొనసాగుతుందన్న పాక్ క్రికెట్

అఫ్ఘానిస్థాన్ వైదొలగినా ముక్కోణపు టీ20 సిరీస్ యథాప్రకారం కొనసాగుతుందని పాక్ క్రికెట్ బోర్డు (పీసీబీ) స్పష్టం చేసింది. అఫ్ఘానిస్థాన్ స్థానంలో జింబాబ్వే జట్టును ఆడిస్తున్నట్టు పీసీబీ ప్రకటించింది.

పాక్ సూపర్ లీగ్‌కు రషీద్ గుడ్‌బై!

దాడి అనైతికమని అఫ్ఘానిస్థాన్ స్టార్ క్రికెటర్ రషీద్ ఖాన్ అన్నాడు. ఈ దాడికి ప్రతిగా.. పాకిస్థాన్ సూపర్ లీగ్‌ను రషీద్ బహిష్కరించినట్టు సమాచారం. తాను ప్రాతినిథ్యం వహిస్తున్న పీఎస్ఎల్ జట్టు లాహోర్ క్వలాండర్స్ పేరును రషీద్ తన ఎక్స్ ఖాతా నుంచి తొలగించడం ఇందుకు ఊతమిస్తోంది.

యూపీతో ఆంధ్ర రంజీ డ్రా

రింకూ అజేయ శతకం

కాన్పూర్: ఆంధ్ర భారీ స్కోరు చేసినా.. రింకూ సింగ్ (165 నాటౌట్) శతకం దెబ్బకు కీలక పాయింట్లు కోల్పోవాల్సి వచ్చింది. గ్రూప్-ఎలో ఉత్తరప్రదేశ్‌తో రంజీ మ్యాచ్‌ను ఆంధ్ర డ్రాగా ముగించింది. అయితే, తొలి ఇన్నింగ్స్‌లో ఒక్క పరుగు ఆధిక్యం సాధించిన యూపీ 3 పాయింట్లు ఖాతాలో వేసుకోగా.. ఆంధ్రకు ఒక పాయింట్ లభించింది. నాలుగో, ఆఖరి రోజు 294/6తో మొదటి ఇన్నింగ్స్ కొనసాగించిన యూపీ 471/8 స్కోరు చేసింది. ఆంధ్ర తొలి ఇన్నింగ్స్‌లో 470 రన్స్‌కు ఆలౌటైంది. గ్రూప్-డిలో ఢిల్లీతో హైదరాబాద్ మ్యాచ్ డ్రాగా ముగిసింది.

రన్నరప్.. భారత్

జొహార్ కప్ హాకీ చాంపియన్ ఆసీస్

జొహార్ బహ్రు (మలేసియా): సుల్తాన్ జొహార్ కప్ జూనియర్ హాకీ టోర్నీలో యువ భారత్‌కు చుక్కెదురైంది. శనివారం జరిగిన హోరాహోరీ ఫైనల్లో ఆస్ట్రేలియా 2-1తో భారత్‌ను ఓడించి నాలుగోసారి చాంపియన్‌గా నిలిచింది. ఈ టోర్నీలో మూడుసార్లు ట్రోఫీ నెగ్గిన భారత్.. రన్నరప్‌నకు పరిమితమవడం ఇది ఐదోసారి. కాగా, చివరి రెండు టోర్నీల్లో కాంస్యంతో సరిపెట్టుకున్న భారత్ ఈసారి రజత పతకంతో ప్రదర్శనను మెరుగుపరచుకుంది.

బిజినెస్ ప్లస్

సంవత్ 2082 మెరుపులివే

సోమవారంతో ముగిసే 'సంవత్ 2081' స్టాక్ మార్కెట్ మదుపరులను తీవ్రంగా నిరాశ పరిచింది. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాలు మార్కెట్లను తీవ్ర ఆటుపోట్లకు గురి చేశాయి. దీంతో ఈ ఏడాది మార్చిలో ఒక దశలో సెన్సెక్స్ 71,500 పాయింట్లు, నిఫ్టీ సూచీ 21,750 పాయింట్ల కనిష్ఠ స్థాయిలను తాకాయి. ప్రస్తుతం మార్కెట్లు కొద్దిగా కోలుకున్నా గత ఏడాది కాలంగా చూస్తే సెన్సెక్స్, నిఫ్టీ రెండూ దాదాపు 1.5 శాతం నష్టపోయాయి. రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువగా మదుపు చేసే నిఫ్టీ మిడ్, స్మాల్ క్యాప్ సూచీలూ 5.4 శాతం నుంచి 5.6 శాతం వరకు నష్టపోయాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ట్రంప్ సుంకాల పోటు అలాగే ఉన్నా సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు ఈ దీపావళితో ప్రారంభమయ్యే 'సంవత్ 2082' మదుపరులకు మంచి లాభాలు పంచే అవకాశం ఉందని బ్రోకరేజీ సంస్థలు అంచనా వేస్తున్నాయి. దీనికి సంబంధించి కొన్ని కంపెనీల షేర్లను బ్రోకరేజీ సంస్థలు సిఫారసు చేశాయి. 'ఆంధ్రజ్యోతి బిజినెస్' పాఠకుల కోసం ఆ వివరాలు...

దీపావళితో ప్రారంభమయ్యే సంవత్ 2082లో వినియోగం, డిఫెన్స్, ఇన్‌ఫ్రా, టెక్నాలజీ రంగ షేర్లు బాగా పుంజుకుంటాయని విశ్లేషకుల అంచనా. మదుపరులు కూడా తమ దైన పరిశోధన జరిపి లేదా ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్‌ను సంప్రదించి పెట్టుబడులపై నిర్ణయం తీసుకుంటే మంచిది.

నిర్మల్ బంగ్	ప్రస్తుత ధర	టార్గెట్ ధర
జీఎన్‌జీ ఎలక్ట్రానిక్స్	రూ.322.90	రూ.482
ఫినోలెక్స్ ఇండస్ట్రీస్	రూ.190.90	రూ.278
స్టోన్‌క్రాఫ్ట్	రూ.688.45	రూ.870
టీసీఎస్	రూ.2,962.60	రూ.3,611
వరుణ్ బెవరేజెస్	రూ.461.40	రూ.541
ఐసీఐసీఐ బ్యాంక్	రూ.1,436.70	రూ.1,631
గ్లాక్సో స్మిత్‌క్లైన్ ఫార్మా	రూ.2,741.35	రూ.3,425
డిఫ్యూజన్ ఇండస్ట్రీస్	రూ.361.55	రూ.466

జేఎం ఫైనాన్షియల్స్		
మారుతి సుజుకీ	రూ.16,399.90	రూ.19,000
ఫీమ్ ఇండస్ట్రీస్	రూ.1,935.05	రూ.2,400
యాక్సిస్ బ్యాంక్	రూ.1,200.15	రూ.1,330
ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్	రూ.497.95	రూ.600
ఎల్ అండ్ టీ ఫైనాన్స్	రూ.266.35	రూ.300
అపోలో హాస్పిటల్స్	రూ.7,909.15	రూ.9,000
లాయిడ్స్ మెటల్స్	రూ.1,322.90	రూ.1,680
రత్నమణి మెటల్స్	రూ.2,391.35	రూ.2,900
బ్రెయిన్‌బీస్ సొల్యూషన్స్	రూ.365.65	రూ.460
అనంత రాజ్	రూ.621,30	రూ.844
ఆస్ట్రల్	రూ.1,440.65	రూ.1,600

రెలిగేర్ బ్రోకింగ్..		
పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్	రూ.396.65	రూ.502
రిలయన్స్ ఇండస్ట్రీస్	రూ.1,416.95	రూ.1,600
హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్	రూ.745.90	రూ.870
ఎం అండ్ ఎం ఫైనాన్షియల్	రూ.300.95	రూ.327
నువోకో విస్టాస్	రూ.411.50	రూ.478

కోటక్ సెక్యూరిటీస్		
అక్యుటాస్ కెమికల్స్	రూ.1,646.60	రూ.1,780
అదానీ పోర్ట్స్	రూ.1,479	రూ.1,900
కమిన్స్	రూ.3,976.10	రూ.4,400
ఎటర్నల్	రూ.342.70	రూ.375
ఐసీఐసీఐ బ్యాంక్	రూ.1,436.70	రూ.1,700
మహీంద్రా అండ్ మహీంద్రా	రూ.3,648.45	రూ.4,000

పీఎల్ క్యాపిటల్		
ఐటీసీ	రూ.412.10	రూ.530
ఐసీఐసీఐ బ్యాంక్	రూ.1,436.70	రూ.1,730
ఎరిస్ లైఫ్‌సైన్సెస్	రూ.1,596	రూ.1,975
అపోలో హాస్పిటల్స్	రూ.7,909.15	రూ.9,300
డామ్స్ ఇండస్ట్రీస్	రూ.2,478.75	రూ.3,085
బ్రిటానియా ఇండస్ట్రీస్	రూ.6,080.10	రూ.6,484
కేఈఐ ఇండస్ట్రీస్	రూ.4,129.80	రూ.4,996
ఎస్‌బీఐ	రూ.889.345	రూ.960

ఎల్‌కేపీ సెక్యూరిటీస్		
నైకా	రూ.261.20	రూ.340
బజాజ్ ఫైనాన్స్	రూ.1,070.15	రూ.1,260
దివీస్ ల్యాబ్స్	రూ.6,618.70	రూ.8,000
ఎస్‌బీఐ కార్డ్స్	రూ.926.30	రూ.1,100
స్విగ్గీ	రూ.432	రూ.540

ధనత్రయోదశికి
వెండి జిగేల్

సిల్వర్ విక్రయాల్లో 40% వృద్ధి

విలువపరంగా రెట్టింపు పెరుగుదల

అధిక ధరల కారణంగా 15% తగ్గిన పసిడి విక్రయాలు

ముంబై/న్యూఢిల్లీ: బంగారం, వెండి వంటి విలువ లోహాల కొనుగోలుకు ధనత్రయోదశి అత్యంత శుభప్రదమైన రోజుగా హిందువులు భావిస్తారు. ఈ ఏడాదిలో వీటి ధరలు అమాంతం పెరిగినప్పటికీ, కొనుగోళ్లు మాత్రం బాగానే జరిగాయని మార్కెట్ వర్గాలు పేర్కొన్నాయి. ఈ ధనత్రయోదశికి బంగారంతో పోలిస్తే వెండికి అధిక గిరాకీ కన్పించిందని.. వెండి నాణేలు, పూజ వస్తువుల విక్రయాలు గతసారితో పోలిస్తే 35-40 శాతం పెరిగాయని, విక్రయాల విలువ రెట్టింపునకు పైగా పెరిగిందని ఆభరణాల వర్తక సంఘం వెల్లడించింది. బంగారం విక్రయాల పరిమాణం మాత్రం గత సారితో పోలిస్తే 15 శాతం వరకు తగ్గిందని అసోసియేషన్ పేర్కొంది. గత ఏడాదిలాగే ఈసారీ ధనత్రయోదశి రెండు రోజులు (శనివారం నుంచి ఆదివారం మధ్యాహ్నం 1.45 గంటల వరకు) జరుపుకుంటున్నారు. దీంతో నగల షాపులు ఆదివారం కూడా తెరిచి ఉండనున్నాయి. శనివారం మధ్యాహ్నం నుంచి ధనత్రయోదశి విక్రయాలు జోరందుకున్నాయని, వినియోగదారులు అధికంగా నాణేల కొనుగోలుకు మొగ్గుచూపారని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. పెట్టుబడి, పెళ్లి అవసరాల కోసం 1-50 గ్రాముల వరకు బులియన్ కొనుగోళ్లు జరిపారని వారు తెలిపారు.

మరోవైపు హైదరాబాద్‌లో ధనత్రయోదశి విక్రయాలు 50 శాతం వరకు తగ్గినట్లు వర్తకులు తెలిపారు. వినియోగదారులు కూడా కొద్ది మొత్తంలో పసిడి, వెండి కొనుగోళ్లకు మొగ్గు చూపినట్లు వారు పేర్కొన్నారు. మరోవైపు ఆన్‌లైన్ కొనుగోళ్లకు మాత్రం వినియోగదారులు మక్కువ చూపినట్లు క్విక్ కామర్స్ రంగ ప్రతినిధులు తెలిపారు.

రూ.50,000 కోట్లకు పైగా విక్రయాలు: గత ఏడాదితో పోలిస్తే ఈసారి ధంతేరస్ విక్రయాలు పరిమాణంపరంగా 10-15 శాతం తగ్గినప్పటికీ, అమ్మకాల విలువ భారీగా పెరిగిందని ఆల్ ఇండియా జెమ్ అండ్ జువెలరీ డొమెస్టిక్ కౌన్సిల్ (జీజేసీ) ఛైర్మన్ రాజేశ్ రోక్డే అన్నారు. ఈసారి మొత్తం విక్రయాలు రూ.50,000 కోట్లు దాటవచ్చన్నారు. కాగా విక్రయాల పరిమాణం తగ్గినప్పటికీ, కొనుగోలు లావాదేవీల సగటు విలువ 20-25% పెరిగిందని జీజేసీ వైస్ ఛైర్మన్ అవినాశ్ గుప్తా అన్నారు.

ఒక్క రోజులో రూ.లక్ష కోట్లు: ఈ ధనత్రయోదశికి భారత వినియోగదారులు బంగారం, వెండి సహా ఇతర కొనుగోళ్లకు మొత్తం రూ.లక్ష కోట్లు వెచ్చించి ఉండవచ్చని ది కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సీఏఐటీ) అంచనా వేసింది. అందులో బంగారం, వెండి కొనుగోళ్ల వాటానే రూ.60,000 కోట్లుగా ఉంటుందని, గత ఏడాదితో పోలిస్తే వీటి అమ్మకాలు 25 శాతం పెరిగాయని అసోసియేషన్ పేర్కొంది. గడిచిన ఏడాది కాలంలో బంగారం ధరలు 60 శాతం పెరిగి రూ.1.30 లక్షలు దాటినప్పటికీ, నగల షాపులకు వినియోగదారులు పోటెత్తారంటోంది

పసిడి కాస్త దిగొచ్చే: ధనత్రయోదశి నాడు పసిడి కొనుగోలుదారులకు స్వల్ప ఊరట లభించింది. ధరలు ఆల్‌టైం రికార్డు స్థాయి నుంచి కాస్త దిగివచ్చాయి. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి (99.9 శాతం స్వచ్ఛత) బంగారం శనివారం రూ.2,400 తగ్గి రూ.1,32,400కు జారుకుంది. వెండి విషయానికొస్తే, కిలో ధర మరో రూ.7,000 తగ్గి రూ.1.70 లక్షలకు పరిమితమైంది.



బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)	24 క్యారెట్లు	22 క్యారెట్లు	కేజీ వెండి
హైదరాబాద్	1,30,860 ▼	1,19,950 ▼	1,90,000 ▼
విజయవాడ	1,31,950 ▼	1,26,000 ▼	1,69,500 ▼
విశాఖపట్నం	1,29,440 ▼	1,18,650 ▼	1,90,000 ▼
రాజమండ్రి	1,30,850 ▼	1,19,950 ▼	1,74,000 ▼
ప్రొద్దుటూరు	1,31,100 ▼	1,20,610 ▼	1,71,000 ▼
ముంబై	1,29,584 ▲	1,18,699 ▲	1,69,230 ▲

ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్‌కు 60% వాటా

- డీల్ విలువ రూ.26,853 కోట్లు
- భారత ఆర్థిక రంగంలో ఇదే అతిపెద్ద లావాదేవీ

న్యూఢిల్లీ: భారత బ్యాంకింగ్ రంగంలో బడా డీల్‌కు రంగం సిద్ధమవుతోంది. ఆర్‌బీఎల్ బ్యాంక్‌లో యూఏఈకి చెందిన రెండో అతిపెద్ద బ్యాంక్ ఎమిరేట్స్ ఎన్‌బీడీ బ్యాంక్ 60 శాతం వాటాను రూ.26,853 కోట్ల (300 కోట్ల డాలర్లు)కు కొనుగోలు చేయనుంది. ఈ కొనుగోలు పూర్తయితే భారత ఆర్థిక రంగంలో విలువపరంగా ఇదే అతిపెద్ద డీల్ కానుంది. అంతేకాదు దేశీయ ఆర్థిక సేవల రంగంలో భారీ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డీఐ) కూడా ఇదే అవుతుంది. సెప్టెంబరు త్రైమాసిక ఆర్థిక ఫలితాలను బోర్డు ఆమోదించిన సందర్భంగా ఎన్‌బీడీ బ్యాంక్ కొనుగోలు ప్రతిపాదనను ఆమోదించిందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో ఆర్‌బీఎల్ బ్యాంక్ తెలిపింది. రూ.10 ముఖ విలువతో కలిగిన ఒక్కో షేరును రూ.280 ధరతో మొత్తం 95.90 కోట్ల షేర్లను ప్రిఫరెన్షియల్ ఇష్యూ ప్రాతిపదికన 60 శాతం వాటాను రూ.26,853 కోట్లకు ఎన్‌బీడీకి కేటాయించేందుకు శనివారం బోర్డు ఆమోదం తెలిపిందని పేర్కొంది. ఎన్‌బీడీ బ్యాంక్ విదేశీ సంస్థ కావటంతో రెగ్యులేటరీ అనుమతులకు లోబడి ఈ డీల్ ఉంటుందని తెలిపింది. కాగా ఈ ఏడాది యస్ బ్యాంక్‌లో జపాన్‌కు చెందిన ఎస్ఎంబీసీ 24.9 శాతం వాటాలను రూ.16,333 కోట్లకు చేజిక్కించుకున్న సంగతి విదితమే.

ఏజీఐ గ్రీన్‌ప్యాక్ ఆదాయం రూ.602 కోట్లు

ఏజీఐ గ్రీన్‌ప్యాక్ లిమిటెడ్.. సెప్టెంబరుతో ముగిసిన త్రైమాసికంలో రూ.602 కోట్ల ఆదాయంపై రూ.76 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో ఆదాయం రూ.599 కోట్లుగా ఉండగా లాభం రూ.72 కోట్లుగా నమోదైంది. మధ్యప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తున్న గ్లాస్ కంటైనర్స్ ప్లాంట్ వచ్చే ఏడాదిన్నర కాలంలో అందుబాటులోకి రానుందని పేర్కొంది. అలాగే కంపెనీ అల్యూమినియం క్యాన్స్ విభాగంలోకి అడుగుపెడుతోందని, ఇందుకోసం ఉత్తరప్రదేశ్‌లో ఏర్పాటు చేస్తున్న ప్లాంట్ 2027-28 తృతీయ త్రైమాసికంలో అందుబాటులోకి రావచ్చని అంచనా వేస్తున్నట్లు తెలిపింది.



ఫారం గేటు అమ్మకం ధరలు (నెక్ 100 గుడ్లు) 19వ తేదీ			
హైదరాబాద్	535	విజయవాడ	560
వరంగల్	537	గోదావరి	550
చిత్తూరు	583	విశాఖపట్నం	545
		దజను గుడ్లు రూ. 72	



ఫామ్‌గేట్ ధర		వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్	
హైదరాబాద్	112	విజయవాడ	126
వరంగల్	112	గుంటూరు	121
కరీంనగర్	112	ఒంగోలు	121
మహబూబ్‌నగర్	112	చిత్తూరు	110
కర్నూలు	112	నెల్లూరు	115
విశాఖపట్నం	129	అనంతపురం	115
గోదావరి	126		

www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI

ఆదివారం | 19-10-2025 | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | విజయవాడ సిటీ

మారీచ కుట్రలు!



అతి పెద్ద డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖకు పెట్టుబడుల వరద ప్రవహిస్తుందని ఐటీ రంగ నిపుణులు చెబుతున్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇదొక మైలురాయి.

ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ ఏఐ హబ్ గేమ్ చేంజర్ అనే చెప్పవచ్చు. అల్ప బుద్ధులు ఉన్న వారికి ఇది అర్థం కాదు. చేపలు, రొయ్యల దుకాణాలు ఏర్పాటు చేయించడమే అభివృద్ధి అని గొప్పలు చెప్పుకొన్న వారికి ఇలాంటి పెద్ద విషయాలు అర్థం కావు.

'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్నట్టుగా అధికారంలో ఉన్నంత కాలం విషతుల్యమైన మద్యాన్ని ప్రజలకు విక్రయించి మద్యం కొనుగోళ్లలో అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్ అండ్ కో, ఇప్పుడు కల్తీ మద్యాన్ని తెర మీదకు తెచ్చింది. 'మద్యం ద్వారా నేను ఒక్కడినే సొమ్ములు వెనుకేసుకోలేదు.. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే పని చేస్తున్నారు' అని ప్రజలను నమ్మించడానికే ఈ తాపత్రయం.

గత కొంత కాలంగా క్షేత్రస్థాయిలో తెలుగుదేశం- జనసేన మధ్య తగవులు పెట్టడానికి చెయ్యని ప్రయత్నం లేదు. అయితే వారికి నిరాశే మిగిలింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందించాల్సిందే. కాపుల ముసుగులో జగన్ రెడ్డి మద్దతుదారులు ఎంతగా రెచ్చగొడుతున్నా ఆయన సంయమనమే పాటిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు కమ్మ-కాపులు సఖ్యంగానే ఉండేవారు. వంగవీటి రంగా హత్యానంతరం వైఎస్ రాజశేఖర రెడ్డి రంగప్రవేశంతో ఈ రెండు సామాజిక వర్గాల మధ్య పూడ్చలేని అగాథాన్ని సృష్టించారు. కందుకూరులో జరిగిన సంఘటన ఇద్దరు వ్యక్తులకు సంబంధించినదే. ఇందులో ఆ రెండు కులాలకు చెందిన ఇతరుల ప్రమేయం ఏముంది? కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కాపులే కాదు కమ్మ వారు కూడా హత్యలకు గురయ్యారు. ఈ హత్యలకు స్థానిక పరిస్థితులే కారణం కానీ కులాలు కావు కదా?

అప్పట్లో 'ఏబీఎన్' ప్రసారాల నిలిపివేతపై న్యాయస్థానాలు ప్రశ్నించగా, మాకేమి సంబంధం అని బుకాయించారు. అప్పుడు సాటి మీడియాను రాజకీయ ప్రత్యర్థులుగా ప్రకటించుకున్నది ఎవరు? ఇప్పుడు మీ మీడియాను కూడా అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థిగానే భావించడంలో తప్పేముంది?

కొత్త పలుకు -ఆర్కే విశ్లేషణ 4లో..

గట్టిగా తిప్పికొట్టండి!

జగన్ కుట్రలు శ్రుతి మించుతున్నాయ్

దళితులను రెచ్చగొట్టేందుకు అంబేడ్కర్ విగ్రహాన్ని తగలబెట్టించారు

లిక్కర్ స్కామ్ నుంచి దృష్టి మరల్చేందుకు నకిలీ మద్యాన్ని తెరపైకి తెచ్చారు

పీపీపీల విషయంలోనూ వైసీపీ కుట్రలు

వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పార్టీ నేతలకు చంద్రబాబు దిశా నిర్దేశం

చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో అంబేడ్కర్ విగ్రహాన్ని తమ పార్టీ సర్పంచితో తగులబెట్టించి, ఆ నెపాన్ని మనపై వేసేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారు. రూ.వేల కోట్ల మద్యంస్కామ్ నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నకిలీ మద్యాన్ని తమ పార్టీ నేతలతో తయారుచేయించి, దానిని మనపై నెట్టేందుకు సిద్ధమయ్యారు. మెడికల్ కాలేజీల పీపీపీ విధానం విషయంలోనూ వైసీపీ నేతలు దుష్ప్రచారం సాగిస్తున్నారు. వీరి కుట్రలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించడంలో వెనుకబడుతున్నాం. జగన్‌ను, వైసీపీని సమర్థవంతంగా ఎదుర్కోవడంలో తడబడుతున్నాం. - చంద్రబాబు

అమరావతి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాలు చేయడమే లక్ష్యంగా వైసీపీ, ఆ పార్టీ అధినేత జగన్ చేస్తున్న కుట్రలు రోజురోజుకూ శ్రుతి మించుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వాటిని సమర్థంగా అడ్డుకోవడంలో టీడీపీ నేతలు విఫలమవుతున్నారని అభిప్రాయపడ్డారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు, పార్టీకి చెందిన వివిధ విభాగాల ఇన్‌చార్జిలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా

మిగతా 11వ పేజీలో...



ఉద్యోగులకు దీపావళి ధమాకా

శనివారం ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు

ఒక డీఏ కానుక

నవంబరు నుంచి సొమ్ము జమ

'ఆర్టీసీ' ప్రమోషన్లకు పరిష్కారం

రిటైరయ్యేలోగా ఎప్పుడైనా వాడుకునేలా చైల్డ్‌కేర్ లీవ్

పోలీసులకు నవంబరు, జనవరిలో ఈఎల్స్ సొమ్ము

ఉద్యోగ సంఘ భవనాలకు ఆస్తి పన్ను బకాయిలు మాఫీ

60 రోజుల్లో ఈహెచ్ఎస్ సేవలు మెరుగుపరుస్తాం

ఓపీఎస్ వర్తింపుపై ఉపసంఘం

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన

ఉద్యోగ సంఘాలతో సీఎం చర్చలు

ఆర్థిక వెసులుబాటు రాగానే పీఆర్సీ: సీఎం

జగన్ పాలనలో భవిష్యత్తులో తాగబోయే మద్యాన్ని కూడా తాకట్టు పెట్టి రూ.26,000 కోట్ల అప్పు తెచ్చారు. ప్రజలు, రాష్ట్రమే కాదు ఉద్యోగులు కూడా వైసీపీ ప్రభుత్వ బాధితులే. కనీసం సకాలంలో జీతాలు, పెన్షన్లు కూడా ఇవ్వలేదు. సమావేశాలు కూడా పెట్టుకోనివ్వలేదు.

కూటమి ప్రభుత్వం ఉద్యోగులతో ఉంటుంది. కలిసి పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం. మీ గౌరవాన్ని పెంచేలా నిర్ణయాలు తీసుకుంటాం. ఉద్యోగులు కొన్ని చోట్ల అద్భుతంగా పనిచేస్తున్నారు. మరికొన్ని చోట్ల ఔట్‌సోర్సింగ్‌తో కూడా పనిచేయించుకోలేకపోతున్నారు. ఉత్సాహంగా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడపాలి. - సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. ఉద్యోగులకు ఒక విడత డీఏ (కరువు భత్యం) విడుదల చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. నవంబరు నుంచి ఉద్యోగుల ఖాతాల్లో డీఏ సొమ్ము జమ అవుతుందని తెలిపారు. దీనికిగాను నెలవారీగా రూ.160 కోట్లు వెచ్చించనున్నట్టు వెల్లడించారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం మంత్రివర్గ ఉప సంఘ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. ఆ తర్వాత రాత్రి స్వయంగా

మిగతా 11వ పేజీలో...

ఉద్యోగ నేతల హర్షం

దశలవారీ పరిష్కారానికి సీఎం హామీ: విద్యాసాగర్

ఆ ఐదేళ్లలో ఎన్నడూ లేని ఆనందమిది: బొప్పరాజు



ఓ కార్యక్రమంలో పక్కపక్కనే కూర్చున్న జనార్దనరావు, జోగి రమేశ్

జనార్ధనరావు–జోగి బలమైన మద్యం బంధం!

ఒక్కొక్కటిగా బయటపడుతున్న ఆధారాలు

ఇద్దరూ దర్జాగా కూర్చున్న ఫొటోలు వైరల్

రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారు చేసినట్టు ఇప్పటికే అద్దేపల్లి వీడియో

వాట్సాప్ చాటింగ్ వివరాలూ బయటికి..

మాజీ మంత్రి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

12

అందరం కలిసే చేశాం

విచారణలో సురేంద్రనాయుడు ఒప్పుకోలు

ములకలచెరువు నుంచి మా ఇంటికి సరుకు

అక్కడి నుంచి బెల్ట్‌షాపులు.. ఆంధ్రా వైన్స్‌కు..

జయచంద్రారెడ్డి మరిది ద్వారా జనార్దనరావు పరిచయం

రెండో రోజూ కొనసాగిన పది మంది నిందితుల విచారణ

సైబర్ వలలో టీడీపీ ఎమ్మెల్యే

1.07 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

మనీ లాండరింగ్ కేసు పేరుతో భయపెట్టి, అరెస్టు పేరిట లూటీ

హైదరాబాద్ పోలీసులకు పుట్టా సుధాకర్ ఫిర్యాదు

12

సొంత ఖర్చుతో రోడ్లను బాగు చేసేందుకు సిద్ధం

» బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ ప్రకటన



బెంగళూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): బెంగళూరు నగర రోడ్ల దుస్థితి, చెత్త దిబ్బలపై ఇటీవల వరుస పోస్టులు పెట్టిన బయోకాన్ ఎండీ కిరణ్ మజుందార్ షా తాజాగా సొంత డబ్బుతో 15 రోడ్లను బాగు చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. రోడ్ల మరమ్మతు, నిర్వహణ ఖర్చులు భరిస్తానని ఆమె ప్రభుత్వానికి ప్రతిపాదన చేసినట్లు సమాచారం. బెంగళూరు నగర జిల్లా ఆనేకల్ తాలూకా హెబ్బగూడి గ్రామ పంచాయతీలో బయోకాన్ సంస్థ కార్యాలయం ఉంది. ఆ ప్రాంతంలోని సుమారు 13-15 రోడ్లను బాగు చేసేందుకు వివిధ శాఖల అధికారులతో బయోకాన్ సంస్థ అధికారులు చర్చలు జరిపినట్లు తెలిసింది. అయితే ఏయే రోడ్లను బాగు చేస్తారనేది ఇంకా నిర్ధారించలేదు. ఈ విషయమై బెంగళూరు నగరాభివృద్ధి మంత్రి, డీసీఎం డీకే శివకుమార్ శనివారం స్పందించారు. కేఆర్‌పురలో 'బెంగళూరు నడక' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, 'రోడ్ల అభివృద్ధికి ఆమె (కిరణ్ మజుందార్‌షా) ముందుకొస్తే అప్పగిస్తాం' అని అన్నారు. ఇక్కడి ప్రజలు అధికంగా పన్నులు కడుతున్నారని, ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 కోట్ల నిధులు కేటాయించిందని చెప్పారు. పౌరులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. తనను కలుసుకోలేని వారు 1533 నంబరుకు కాల్ చేసి సమస్యలు చెప్పవచ్చని శివకుమార్ సూచించారు.

ఇద్దరు యువతులతో ప్రేమ, పెళ్లి

» చిత్రదుర్గలో ఒకే వేదికపై వివాహం



ఇద్దరు భార్యలతో వసీం

బెంగళూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): చిత్రదుర్గ పట్టణంలోని జేజేహట్టి కాలనీకి చెందిన వసీం షేక్(28) అనే యువకుడు ఇద్దరు యువతులను ఒకేసారి, ఒకే వేదికపై వివాహం చేసుకున్నాడు. వసీం గతంలో గోవాలో పనిచేసే సమయంలో షిఫా అనే యువతితో స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది. కొంతకాలం తర్వాత జన్నత్ అనే చిత్రదుర్గ యువతితో స్నేహం ఏర్పడి అది కూడా ప్రేమగా ఏర్పడింది. ఈ క్రమంలో ఇద్దరితోనూ వసీం ప్రేమ కొనసాగించాడు. ప్రేమిస్తున్న ఇద్దరినీ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. మూడు కుటుంబాల వారూ ఈ విషయమై చర్చించి వివాహానికి అనుమతించడంతో ఇద్దరినీ వసీం వివాహం చేసుకున్నాడు. ఈ నెల 15న ఎంకే ప్యాలెస్‌లో రిసెప్షన్ (వలీమా) జరుపుకొన్నారు. కాగా.. ఇద్దరితో వివాహం గురించి వసీం మీడియాతో మాట్లాడుతూ.. 13 ఏళ్ల క్రితం షిఫాతో, ఏడేళ్ల క్రితం జన్నత్‌తో పరిచయం ఏర్పడిందని, స్వచ్ఛమైన ప్రేమతోనే పెళ్లి చేసుకున్నానని చెప్పాడు. తమ వివాహాన్ని ఎవరూ వ్యతిరేకించలేదని తెలిపాడు.

లోకం తీరు



'బంగారు' మిఠాయి.. కిలో రూ.1,11,000



» 24 క్యారెట్ల తినగలిగే గోల్డ్‌తో జైపూర్‌లో తయారీ

» మన దేశంలో అత్యంత ఖరీదైన మిఠాయి ఇదే

జైపూర్, అక్టోబరు 18: మిలమిలలాడే బంగారాన్ని నచ్చిన డిజైన్లలో నగలుగా మార్చుకోవడమే తెలుసు కానీ నోట్లో వేసుకుంటే కరిగిపోయే మిఠాయి రూపంలో తినొచ్చా? రాజస్థాన్ జైపూర్‌లోని ఓ మిఠాయి దుకాణంలో అమ్ముతున్న ఓ ప్రత్యేకమైన స్వీటే దీనికి సమాధానం చెబుతోంది. అక్కడ 'స్వర్ణ ప్రసాదం' పేరుతో బంగారాన్ని మిక్స్ చేసిన మిఠాయిని అమ్ముతున్నారు. ఈ మిఠాయిలో 24 క్యారెట్ల తినగలిగిన బంగారం లేదా స్వర్ణ భస్మాన్ని పొదిగారు. మనదేశంలో ప్రస్తుతం అత్యంత ఖరీదైన మిఠాయి ఇదే. కిలో 'స్వర్ణ ప్రసాదం' ధర రూ.1,11,000. స్వీటు తయారీలో అఫ్ఘానిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే చిల్గోజా అనే అత్యంత ఖరీదైన డ్రైఫ్రూట్‌ను వాడారు. కుంకుమ పువ్వు, పైన్ నట్స్‌తో గార్నిష్ చేశారు. ఈ స్వీటులో స్వర్ణ భస్మం అనే 24 క్యారెట్ల బంగారాన్ని మిక్స్ చేస్తున్నామని షాపు యజమాని అంజలి జైన్ చెప్పారు.

పథకాలు, చట్టాలకు హిందీ, సంస్కృత పేర్లా?

» కేంద్రంపై సీఎం స్టాలిన్ ధ్వజం

చెన్నై, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఇనుపయుగం తమిళనాడు నుంచే ప్రారంభమైందన్న చారిత్రక వాస్తవాన్ని అంగీకరించేందుకు బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వెనుకాడుతోందని, కీళడి పురావస్తు తవ్వకాలకు సంబంధించిన నివేదికను ఆమోదించకుండా పక్కన పెడుతోందని డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం స్టాలిన్ ధ్వజమెత్తారు. ఆ మేరకు ఆయన తన ఎక్స్ పేజీలో కొన్ని ప్రశ్నలను సంధించారు. "బీజేపీ కూటమిలో చేరిన నేరస్థులు, అవినీతిపరులు ఎలా పవిత్రులుగా మారిపోతారో వివరించగలరా? దేశంలోని కీలకమైన పథకాలకు, చట్టాలకు హిందీ, సంస్కృతంలోనే పేర్లు పెట్టడం దురహంకారానికి నిదర్శనం కాదా? ప్రతిపక్ష పార్టీలు పాలించే రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా కుటిల రాజకీయాలు జరిపి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలలో గందరగోళం సృష్టించడం న్యాయమా? తమిళనాడు నుంచే ఇనుపయుగం ప్రారంభమైందనే వాస్తవాన్ని ఎందుకు అంగీకరించడం లేదు" అని ప్రశ్నించారు.

దీపావళి గిఫ్ట్‌గా ఫాస్టాగ్ వార్షిక పాస్ ఇవ్వండి

న్యూఢిల్లీ, అక్టోబరు 18: దీపావళి పండుగ నేపథ్యంలో ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను రాజ్‌మార్గ్‌యాత్ర యాప్ ద్వారా ఎవరికైనా కానుకగా అందించవచ్చని ఎన్‌హెచ్‌ఏఐ ప్రకటించింది. ఈమేరకు ఆ యాప్‌లో ఆ ఫీచర్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. రాజ్‌మార్గ్‌యాత్ర యాప్‌లోని 'యాడ్ పాస్' ఆప్షన్‌ను క్లిక్ చేసి ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను బహుమతిగా ఇవ్వాలనుకుంటున్న వ్యక్తి వాహనం నంబరు, సంప్రదింపు వివరాలను జోడించవచ్చని వెల్లడించింది. ఓటీపీ ధ్రువీకరణ తర్వాత ఆ వాహనానికి జోడించిన ఫాస్టాగ్‌పై వార్షిక పాస్ యాక్టివేట్ అవుతుందని ఎన్‌హెచ్‌ఏఐ వివరించింది. రూ.3 వేలు చెల్లించి ఈ వార్షిక పాస్‌ను తీసుకుంటే ఏడాదిలో 200 సార్లు టోల్‌ప్లాజాలు దాటొచ్చని స్పష్టం చేసింది.

జీఎస్టీ-2.0పై కేంద్ర మంత్రుల హర్షం

న్యూఢిల్లీ, అక్టోబరు 18: వస్తు, సేవల పన్ను(జీఎస్టీ)-2.0 సంస్కరణలు ఊహించని ఫలితాలు ఇస్తున్నాయని, ప్రజలకు మేలు చేస్తున్నాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. జీఎస్టీ శ్లాబులు తగ్గించిన కారణంగా అనేక వస్తువుల ధరలు వినియోగదారులకు అందుబాటులోకి వచ్చాయని, ఫలితంగా వాటి విక్రయాలు పుంజుకున్నాయని తెలిపారు. "కొన్ని వస్తువుల ధరలు అనుకున్న దానికంటే ఎక్కువగా దిగివచ్చాయి" అని వ్యాఖ్యానించారు. శనివారం ధన త్రయోదశిని పురస్కరించుకుని శనివారం ఢిల్లీలో కేంద్ర ఐటీ, సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మరో మంత్రి పీయూష్ గోయెల్‌తో కలిసి ఆర్థిక మంత్రి.. 'జీఎస్టీ పొదుపు ఉత్సవ్' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ సంస్కరణలతో భారత ఆర్థిక వ్యవస్థ తారాజువ్వలా పుంజుకోనుందన్నారు. జీడీపీ 6.6 శాతానికి చేరుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసిందని తెలిపారు. ఇదంతా ప్రధాని మోదీ నాయకత్వ పటిమకు నిదర్శనమని పేర్కొన్నారు.

రష్యా చమురును

భారత్ అస్సలు కొనదు!

ఇప్పటికే కొనుగోళ్లు తగ్గించేసింది.. భారత్-పాక్ యుద్ధాన్ని నేనే ఆపా

» పాక్-అఫ్ఘాన్ యుద్ధాన్ని చిటికెలో ఆపగలను

» జెలెన్‌స్కీతో భేటీ అనంతరం ట్రంప్

» తక్షణం యుద్ధం ఆపేయాలని రష్యా, ఉక్రెయిన్‌లకు పిలుపు



వాషింగ్టన్, అక్టోబరు 18: భారత్ రష్యా నుంచి చమురును అస్సలు కొనదని, కొనుగోళ్లు ఇప్పటికే తగ్గించిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్నారు. శ్వేతసౌధంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో భేటీ తర్వాత ట్రంప్ మీడియాతో మాట్లాడారు. "రష్యా నుంచి భారత్ అస్సలు చమురు కొనుగోలు చేయదు. ఇప్పటికే తగ్గించేసింది, దాదాపు పూర్తిగా ఆపేసింది. ఇకపై కొనదు.." అని పేర్కొన్నారు. భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని మరోసారి వ్యాఖ్యానించారు. మరెన్నో యుద్ధాలను కూడా ఆపానని.. కావాలనుకుంటే పాక్-అఫ్ఘానిస్థాన్ మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ఆపడం తనకు చిటికెలో పని అని పేర్కొన్నారు. యుద్ధాలను ఆపడం ద్వారా కోట్లాది మంది ప్రాణాలు కాపాడానన్నారు.

ఉన్నది ఉన్నట్టుగా ఆపేయండి.

ఉక్రెయిన్, రష్యా రెండు దేశాలు కూడా ఉన్నది ఉన్నట్టుగా, ఎక్కడున్నవాళ్లు అక్కడ యుద్ధాన్ని ఆపేయాలని ట్రంప్ పిలుపునిచ్చారు. లేకపోతే పరిస్థితి మరింత క్లిష్టమవుతుందని పేర్కొన్నారు. రష్యా ఆక్రమించిన భూభాగాలను వదులుకోవాలని ఉక్రెయిన్‌కు పరోక్షంగా స్పష్టం చేశారు. "ఇప్పటికే చాలా రక్తపాతం జరిగింది. ఇక చాలు. వెంటనే ఎక్కడ ఏది ఎలా ఉన్నది అలా యుద్ధాన్ని ఆపేయండి. ఇద్దరూ ఎవరికివారు విజయం సాధించినట్టు ప్రకటించుకోండి. ఏదైనా ఉంటే చరిత్ర నిర్ణయిస్తుంది.." అని ట్రంప్ పేర్కొన్నారు. ప్రస్తుతం ఉక్రెయిన్‌కు తొమహాక్ క్షిపణులు ఇచ్చే ఉద్దేశం లేదని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు. తొమహాక్‌లు అవసరం రాకపోవడమే మంచిదని, నిజాయతీగా చెప్పాలంటే యుద్ధం ముగియడమే మంచిదని జెలెన్‌స్కీకి సూచించారు. ఇక కాల్పుల విరమణకు, చర్చలకు సమయం ఆసన్నమైందని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ట్రంప్ చెబుతున్నది నిజమని, మొదట మనం ఎక్కడ ఉన్నామో అక్కడ ఆగి, ఆ తర్వాతే మాట్లాడాలని వ్యాఖ్యానించారు.

భార్యకు ఆర్థిక స్థోమత ఉంటే భరణం ఇవ్వాల్సిన పనిలేదు

» ఢిల్లీ హైకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, అక్టోబరు 18: భార్యకు ఆర్థిక స్థోమత ఉన్నప్పుడు ఆమెకు భర్త మనోవర్తి చెల్లించాల్సిన పనిలేదని ఢిల్లీ హైకోర్టు తీర్పు చెప్పింది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్-25ను ప్రస్తావిస్తూ ఆర్థిక స్వయం సమృద్ధి కలిగి ఉండి, స్వతంత్రంగా వ్యవహరిస్తున్న భార్యకు భరణం ఇవ్వాల్సిన పనిలేదని తెలిపింది. విడాకులు మంజూరయిన నేపథ్యంలో భర్త నుంచి భరణం ఇప్పించాలని కోరుతూ రైల్వే ట్రాఫిక్ సర్వీసులో గ్రూప్-1 అధికారిణిగా పని చేస్తున్న ఓ మహిళ చేసిన వినతిని తిరస్కరిస్తూ ధర్మాసనం ఈ విషయాన్ని స్పష్టం చేసింది. ఆమెకు ఓ న్యాయవాదితో 2010లో వివాహం జరిగింది. కేవలం ఏడాది పాటే కలిసి జీవించారు. తనను భార్య మానసికంగా, శారీరకంగా వేధిస్తోందని ఆరోపిస్తూ అయన కుటుంబ న్యాయస్థానంలో కేసు పెట్టాడు. ఈ ఆరోపణలను ఖండించిన ఆమె భర్తే తన పట్ల క్రూరంగా వ్యవహరిస్తున్నాడని ప్రత్యారోపణ చేసింది. వాదనలు విన్న న్యాయస్థానం 2023 ఆగస్టులో విడాకులు మంజూరు చేసింది. సెటిల్‌మెంట్ కింద రూ.50 లక్షలు ఇవ్వాలని ఆమె విన్నవించగా కోర్టు నిరాకరించింది. దీనిపై ఆమె హైకోర్టును ఆశ్రయించారు.



సిబ్ఘతులా, హరూన్, కబీర్ అఘా

పాక్ వైమానిక దాడుల్లో ముగ్గురు అఫ్గాన్ క్రికెటర్ల మృతి

» దేశవాళీ క్రికెటర్లు కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్ దుర్మరణం

కాబూల్/ఇస్లామాబాద్, అక్టోబరు 18: సరిహద్దుల్లో ఉద్రిక్తతల వేళ పక్తికా ప్రావిన్స్‌లో పాక్ జరిపిన వైమానిక దాడుల్లో ముగ్గురు అఫ్గాన్ క్రికెటర్లతో పాటు 14 మంది పౌరులు మృతిచెందారు. దేశవాళీ క్రికెట్ ఆడే కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్ మృతిచెందినట్లు అఫ్గాన్ క్రికెట్ బోర్డ్ వెల్లడించింది. పక్తికా ప్రావిన్స్ రాజధాని శరణలో జరిగే ఫ్రెండ్లీ మ్యాచ్‌లో పాల్గొనేందుకు వచ్చి పాక్ దాడుల్లో మృతిచెందారని ఏసీబీ తెలిపింది. ఘటన నేపథ్యంలో వచ్చే నెలలో పాకిస్థాన్‌లో జరిగే ముక్కోణపు టి-20 సిరీస్‌లో పాల్గొనరాదని ఏసీబీ నిర్ణయించింది. అయితే అఫ్గాన్ పాల్గొనకున్నా తాము ముక్కోణపు సిరీస్ నిర్వహిస్తామని పాక్ స్పష్టం చేసింది. ఇలా ఉండగా పాక్ వరుసగా రెండోరోజు కూడా అఫ్గాన్‌పై వైమానిక దాడులు నిర్వహించింది. తాజా దాడుల్లో పలువురు తాలిబన్ ఫైటర్లు హతమయ్యారని పాక్ సైనిక వర్గాలు తెలిపాయి. మరోవైపు ఖతార్ మధ్యవర్తిత్వంలో దోహాలో పాక్, అఫ్గాన్ ప్రతినిధుల మధ్య శాంతి చర్చలు జరిగాయి. చర్చల్లో రెండు దేశాల రక్షణ మంత్రులు, ఇంటలిజెన్స్ చీఫ్‌లు పాల్గొన్నారని తెలిసింది. కాల్పుల విరమణ కొనసాగుతున్నా పాక్ వైమానిక దాడులకు పాల్పడటంపై అఫ్గాన్ ప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేసినట్లు సమాచారం. పాక్ సైన్యం సాధారణ పౌరులను లక్ష్యంగా చేసుకోవడంపై బదులు తీర్చుకుంటామని తాలిబన్ ప్రభుత్వం ఇప్పటికే హెచ్చరించింది.

భారత భూభాగంలోనూ దాడులు చేయగలం!

» రెచ్చగొడితే విరుచుకుపడతాం!

» పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ మునీర్ ప్రేలాపనలు

» 'అణుబూచి' చూపిస్తూ హెచ్చరికలు



ఇస్లామాబాద్, అక్టోబరు 18: సరిహద్దులు దాటి, భారత భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలిగేలా రక్షణ సామర్థ్యాన్ని పెంచుకున్నామని పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసీమ్ మునీర్ ప్రకటించారు. 'గీత దాటలేరు' అనే భారత నమ్మకాన్ని వమ్ము చేయగలమని హెచ్చరించారు. ఏ చిన్న రెచ్చగొట్టే కార్యక్రమానికి దిగినా.. తీవ్రంగా స్పందిస్తామని భారత్‌ను హెచ్చరించారు. మరోసారి 'అణు బూచి' కూడా చూపించారు. 'అణ్వస్త్ర సామర్థ్యం ఉన్నప్పుడు యుద్ధానికి చోటు ఉండదని గుర్తుంచుకోవాలి' అని హెచ్చరించారు. కాకుల్‌లోని పాక్ మిలిటరీ అకాడమీలో శనివారం జరిగిన కార్యక్రమంలో మునీర్ భారత్‌ను ఉద్దేశించి పలు ప్రేలాపనలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో తాము స్పష్టమైన విజయాన్ని సాధించామని మునీర్ తెలిపారు. ఇకపై అలాంటి ఏ చిన్న ఘటన ఎదురైనా నిర్ణయాత్మక శక్తితో విరుచుకుపడతామని రెచ్చగొట్టేలా వ్యాఖ్యానించారు. శత్రు దేశం(భారత్) ఆర్థిక, సైనిక నష్టాన్ని భారీగా చవిచూస్తుందని వ్యాఖ్యానించారు. అయితే.. ఆపరేషన్ సిందూర్‌తో పాక్ చావుదెబ్బ తినిందని భారత్ ఇదివరకే పలుమార్లు స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన సాక్ష్యాధారాలనూ ప్రపంచంముందుంచింది.

భారత్ ప్రతినిధిగా అఫ్ఘానిస్థాన్!

పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ మరోసారి తన నోటికి పనిచెప్పారు. అఫ్ఘానిస్థాన్‌తో పాక్‌కు కొనసాగుతున్న వివాదంలో భారత్ ప్రస్తావనకు తీసుకొచ్చి, లింక్ చేయడం ద్వారా ఉద్రిక్తతలు మరింత రాజేసే ప్రయత్నం చేశారు. కాబూల్ భారత్ ప్రతినిధిగా మారిందని వ్యాఖ్యానించారు. అఫ్ఘానిస్థాన్.. న్యూఢిల్లీ, నిషేధిత తెహ్రీక్-ఐ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ)తో కలిసి పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా కుట్రలు చేస్తోందని 'ఎక్స్'లో ఆరోపించారు. ఇప్పుడు భారత్ ఒడిలో కూర్చొని తమ దేశానికి వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్న అఫ్ఘాన్ పాలకులు.. ఒకప్పుడు తమ రక్షణలో ఉన్నారని, తమ భూభాగంపై ఆశ్రయం తీసుకున్నారన్నారు. అఫ్ఘానిస్థాన్‌తో సంబంధాలను ముగిస్తున్నట్లు ప్రకటించిన ఆయన.. 'మా దేశంలో నివసిస్తున్న అఫ్ఘాన్లు అందరూ వారి మాతృభూమికి వెళ్లిపోవాలి' అని పేర్కొన్నారు.

పాక్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ పరిధిలోనే

» ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమే: రాజ్‌నాథ్ సింగ్



లఖ్‌నవూ, అక్టోబరు 18: పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం బ్రహ్మోస్ పరిధిలో ఉందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దాయాది దేశాన్ని గట్టిగా హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ కేవలం ట్రైలర్ మాత్రమేనని చెప్పారు. భారత్‌కు విజయాలు అలవాటుగా మారాయని చెప్పడానికి ఆ ఆపరేషన్ నిదర్శనమన్నారు. ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌నాథ్‌తో కలిసి ఆయన సరోజిని నగర్‌లో బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్ నుంచి తయారైన తొలి బ్రహ్మోస్ క్షిపణులను సైన్యానికి శనివారం అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "బ్రహ్మోస్ ఓ క్షిపణి మాత్రమే కాదు. మన దేశ వ్యూహాత్మక ధైర్యానికి అదొక ప్రతీక. ఎలాంటి దాడినైనా తిప్పికొట్టగలిగే సామర్థ్యం మన రక్షణ వ్యవస్థకు ఉంది. రక్షణ ఉత్పత్తుల్లో పెరుగుతున్న మన నమ్మకానికి, సామర్థ్యానికి ఇక్కడి బ్రహ్మోస్ ప్రాజెక్టు ఓ ప్రతీక. ఇక్కడి క్షిపణులను తయారు చేయడం ఒకప్పుడు కల. ఇప్పుడు వాస్తవరూపం దాల్చింది" అని పేర్కొన్నారు.

శబరిమల ఆలయానికి కొత్త ప్రధాన అర్చకుడు

» బంగారు తాపడాలను తిరిగి అమర్చిన దేవస్థానం బోర్డు

శబరిమల, అక్టోబర్ 18: శబరిమల వార్షిక తీర్థయాత్ర కొన్ని వారాల్లో మొదలవుతున్న వేళ, అయ్యప్ప స్వామి ఆలయ కొత్త మెల్శాంతిగా (ప్రధాన అర్చకుడిగా) ప్రసాద్ ఈ.డీ శనివారం నియమితులయ్యారు. నెలవారీ పూజల కోసం శుక్రవారం శబరిమల ఆలయం తెరుచుకోగా, ఉషాపూజ అనంతరం ట్రావెన్‌కోర్ దేవస్థానం ఆధ్వర్యంలో సంప్రదాయ లాటరీ పద్ధతి ద్వారా ఈ ఎంపిక జరిగింది. ఇక, శబరిమల గర్భగుడి ముందున్న ద్వారపాలకుల విగ్రహాలపై ఉన్న బంగారు తాపడాలను దేవస్థానం బోర్డు అమర్చింది.

కరూర్ మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు

» విజయ్ పార్టీ తరఫున ఖాతాల్లో జమ

చెన్నై, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కరూర్ తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమిళగ వెట్రి కళగం(టీవీకే) పార్టీ రూ.20 లక్షల చొప్పున అందజేసింది. కరూర్ వేలుచామిపురంలో గత నెల 27న టీవీకే అధ్యక్షుడు, నటుడు విజయ్ ప్రచార సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతిచెందగా, 100 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. గాయపడిన వారు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది డిశ్చార్జి అయ్యారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని, రూ.20లక్షల చొప్పున సాయం అందిస్తామని టీవీకే అధ్యక్షుడు విజయ్ ఇంతకు ముందే ప్రకటించారు.

తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. జీతంలో కోత

» 10-15 శాతం కట్ చేసి వారి ఖాతాలో వేస్తా

» ఈ మేరకు త్వరలో చట్టం కూడా తీసుకొస్తాం: తెలంగాణ సీఎం

హైదరాబాద్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): "ఉద్యోగులూ.. తల్లిదండ్రులను సంరక్షించుకోవడం.. పుట్టి పెరిగిన ఊరును అభివృద్ధి చేసుకోవడం మన బాధ్యత. రక్తం చెమటగా మార్చి మిమ్మల్ని ఇంతవాళ్లను చేసిన తల్లిదండ్రులను మరిచిపోవద్దు. ఉద్యోగులు ఎవరైనా వారి తల్లిదండ్రులను పట్టించుకోకపోతే.. వారి జీతంలో నుంచి 10-15 శాతం కోత విధిస్తా. ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రుల ఖాతాలో వేస్తా. ఒకటో తేదీన మీకు జీతం ఎలా వస్తుందో.. అలాగే ఆ మొత్తం మీ తల్లిదండ్రుల ఖాతాలో కూడా ఒకటో తేదీనే పడుతుంది. ఈ మేరకు త్వరలో చట్టం తీసుకొస్తాం" అని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ మీరు సామాన్యులని, ఈరోజు నుంచి అధికారులని, బాధ్యతను సమర్థంగా నిర్వహించి 'రైజింగ్ తెలంగాణ 2047' విజన్ డాక్యుమెంట్‌కు అనుగుణంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా నిలపాలని నిర్దేశించారు. గ్రూప్-2కు ఎంపికైన 783 మందికి శిల్పకళా వేదికలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియామక పత్రాలు అందించారు.

అల్లుడిని అంబానీ.. బిడ్డను బిర్లా

పదేళ్ల అధికారంలో ఉండి ఆ పెద్ద మనిషి(మాజీ సీఎం కేసీఆర్) చేసిన పాపాల పుట్ట పగులుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన కుటుంబం, బంధు వర్గమంతా అగర్భ శ్రీమంతులు కావాలని, సంపదలో నిజాం నవాబుతో పోటీ పడాలన్న లక్ష్యంతో కేసీఆర్ పని చేశారని, అల్లుడిని అంబానీ, బిడ్డను బిర్లా చేయాలని కలలు కంటూ.. పాలన కొనసాగించారని ధ్వజమెత్తారు. వాళ్ల దోపిడీ గురించి తాము చెప్పడం లేదని, వాళ్ల కుటుంబ సభ్యులే చెబుతున్నారని అన్నారు. 64 కళల్లో చోర కళ కూడా ఒకటని కేసీఆర్ ద్వారా తెలిసిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు.


దీపావళి శుభాకాంక్షలు
తగ్గించిన 28% 18% GST
ధరలతో LED, ఎయిర్ కండీషనర్స్ కొనుగోలుచేయండి.
దానిపైన దీపావళి ప్రత్యేక తగ్గింపు
సోనోవిజన్
దీపావళి డిస్కౌంట్ సేల్
మా నూతన ప్రారంభమైన షోరూం
SONOVISION
RELIABLE SERVICE
సోనోవిజన్ SONOVISION
ఏలూరు రోడ్, ఎనికేపాడు, విజయవాడ.
8712416250, 51, 52.
మా నూతన ప్రారంభమైన షోరూం
SONOVISION
RELIABLE SERVICE
సోనోవిజన్ SONOVISION
దుర్గా ప్లాజా, యం.జి. రోడ్, పటమట, విజయవాడ. - 8712417841
6% పైన అదనపు డిస్కౌంట్ లభించే స్క్రాచ్ కార్డ్ స్కీమ్
ప్రతి ₹2000/- కొనుగోలుతో స్క్రాచ్ కార్డ్ పొందండి
₹100/- నుండి ₹1,00,000/- వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి.
(Selected Models)
అద్భుతమైన క్యాష్‌బ్యాక్ ఆఫర్స్‌తో దీపావళి పండగ జరుపుకోండి
HDB FINANCIAL SERVICES
Upto 25000 క్యాష్ బ్యాక్
క్రెడిట్ కార్డ్ & డెబిట్ కార్డ్ ఇ.యం.ఐ. కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.
IDFC FIRST Bank
Upto 30000 క్యాష్ బ్యాక్
కంపెనీటర్ కొనుగోలుదారులకు, ఎగ్జేంజింగ్ కొనుగోలుదారులకు, క్రెడిట్ కార్డ్ కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.
BAJAJ FINSERV
Upto 15000 క్యాష్ బ్యాక్
బజాజ్ ఫైనాన్స్ ఇ.యం.ఐ. కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.
1 EMI FREE
సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.
HDFC BANK ICICI Bank SBI
Upto 26000 క్యాష్ బ్యాక్
క్రెడిట్ కార్డ్ కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్‌పై. షరతులు వర్తిస్తాయి.
LG
Life's Good.
Celebrate Festivities with Reduced Prices
GST
28% >>> 18%*
Festive Offers*
3 YEAR WARRANTY (On Select LG TVs)
Up to 26% CASHBACK Max ₹26000 ON SELECT CREDIT / DEBIT CARDS
Up to 30% OFF ON LG SOUNDBAR (With Select 4K TVs)
FIXED EMI Starting from ₹2999*
LG BEST Care Ask for AMC Starting from ₹18 per day*
Powered by Microsoft Copilot
α11 4K AI Processor Gen2
AI Voice ID Chatbot
Dolby VISION·ATMOS
webOS Re:New Program
LG BEST Care
LG 24 x 7 CUSTOMER CARE
08069379999
www.lg.com/in/support
LG WhatsApp No. 9711709999
LG Service India Mobile App Available at Google Play
www.facebook.com/lgindiapage/
www.x.com/lgindia
To know more about LG, visit www.lg.com/in
For Corporate/Institutional enquiries, please write to corp.enquiries@lge.com
Scan to know more about LG AI TV
Regd. Office: LG Electronics India Limited, A-24/6, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi-110044
CIN No. U32107DL1997PLC220109
*T&C Apply. Unless mentioned otherwise, offers are valid till 31st Oct 2025 or till the stock lasts, whichever is earlier. Offers are available on selected products only, kindly check with store manager for offers before purchase. 3 Year Warranty is applicable on select LG OLED TVs. This includes 1 Year standard warranty and next 2 Year free of Cost promotional warranty. Labour cost is chargeable for 2nd & 3rd year. Cashback up to 26% or max ₹26000 (whichever is lower) is applicable on select TVs and will be posted to the consumer account after 90 days from end of offer period, unless instant cash back is active in the store. Cashback on Credit and Debit card, EMI / Non EMI transactions depends on bank to bank. 1 EMI Off & FIXED EMI (starting from ₹2999) is applicable on select TV models. Cashback & EMIs are at the sole discretion of Bank/Finance Company and is governed by their TnC. LG India Ltd. expressly disclaims any liability in any manner whatsoever. LG Best Care AMC plan starting from ₹18 per day applicable on 106cm (42) OLED TVs for 2 years Platinum plan. For more information on the plans, please visit www.lg.com/in. AMC price mentioned is in Indian Rupee and exclusive of taxes. LG reserves the right to modify, alter, withdraw or extend the offer at any point of time without any prior notice or justification. Offer cannot be clubbed and gifts cannot be redeemed for cash at any point of time. Products are available for purchase without the offers as well. Offer is applicable only on retail sales at select outlets in select cities and may not applicable on institutional sales, B2B, B2C, online channel, E- commerce, Government sales etc. and other modes of sales transactions which do not specifically fall under the category of retail sales. LG decision regarding all matters under offers shall be final and binding and no claims shall be entertained in this regard. All disputes are to be settled /adjudicated in Delhi Courts only. LG shall not be responsible for any loss or damage, if it has to alter, modify or withdraw this offer in compliance with any law, ruling, order, regulation, requirement or instruction of any Central/State Government, or for any other unavoidable reason beyond their control. This offer is subject to Force Majeure conditions including but not limited to Pandemic, Epidemic, and Natural Disasters Etc. Features are subject to change and may vary from model to model. Logos shown in the creative belong to respective trademark owners only. Product images shown are for representative purpose only. Actual products may differ. Products are available without these offers as well. For more information, please visit www.lg.com/in or contact retailer/store manager.
అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్
మా నూతన ప్రారంభమైన షోరూంల కు ఆహ్వానం
ఏలూరు రోడ్డు, ఎనికేపాడు, విజయవాడ. 8712416250, 51, 52.
దుర్గా ప్లాజా, యం.జి. రోడ్, పటమట, విజయవాడ. 8712417841
విజయవాడ, విజయప్లాజా, ఏలూరు రోడ్, విజయవాడ 9154281648, 649, 650.
విజయవాడ, ఏలూరు రోడ్, రామమందిరం దగ్గర. 9440804182, 9246666202
విజయవాడ, ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట. 9246666664, 9100991701, 9440804184
విజయవాడ, యం.జి.రోడ్, ఆల్ ఇండియా రేడియో ఎదురు. 9246666203, 9154281640
విజయవాడ, పటమట, మోహన్‌దాస్ థియేటర్ దగ్గర. 9246661616, 9100991702
విజయవాడ, కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్ 9440804183, 9246666209
గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్. 8333924930, 9154281628
విజయవాడ, కానూరు, యం.జి.రోడ్. 8712600536, 8712600537,
శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్డు, విజయవాడ. 8712600531, 32, 33
మెయిన్ రోడ్డు, చికిత్స హాస్పిటల్ దగ్గర, పాయకాపురం. విజయవాడ. ఫోన్ : 8712648704, 05, 06.
ఎనికేపాడు - 1, ఏలూరు రోడ్, విజయవాడ. 9100991703, 9154281626
పోరంకి, మెయిన్ రోడ్ సెంటర్. 9154281645, 46, 47
కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి. 7331149366, 367, 368
గుడివాడ, ఏలూరు రోడ్. 9154281178, 79
మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు. 7331149379, 80, 81

ఆంధ్రజ్యోతి
▲ తమసోమా జ్యోతిర్గమయ



కొత్తపలుకు

▪ఆర్కే RK

తెలుగుదేశం–జనసేన మధ్య విభేదాలు రాకపోతాయా? చంద్రబాబు–పవన్ కల్యాణ్ కొట్టుకొని విడిపోకపోతారా? అని జగన్ అండ్ కో ఇప్పటి వరకూ ఆశగా చూశారు. తాజాగా పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రకటనలతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది. దీంతో అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. గత కొంత కాలంగా క్షేత్రస్థాయిలో తెలుగుదేశం– జనసేన మధ్య తగవులు పెట్టడానికి చెయ్యని ప్రయత్నం లేదు. అయితే వారికి నిరాశే మిగిలింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందించాల్సిందే. కాపుల ముసుగులో జగన్‌రెడ్డి మద్దతు దారులు ఎంతగా రెచ్చగొడుతున్నా ఆయన సంయమనమే పాటిస్తున్నారు. జనసైనికులకు కూడా దిశానిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రం బాగుపడాలంటే కనీసం పదిహేనేళ్ల పాటు కూటమి అధికారంలో కొనసాగాలని సూచిస్తున్నారు. అయితే అవతల ఉన్నది జగన్ అండ్ కో! హుందాతనంతో కూడిన రాజకీయాలను ఆ గుంపు నుంచి ఆశించలేము.

మారీచ కుట్రలు!

విశాఖపట్నం సమీపంలో 1.36 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడితో గూగుల్ సంస్థ ద్వారా ఏఐ హబ్ ఏర్పాటుకు అంకురార్పణ జరిగింది. దేశ చరిత్రలోనే ఇది అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని కేంద్రం ప్రకటించింది. మన దేశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుసకొడుతున్న వేళ ఆ దేశానికి చెందిన గూగుల్ సంస్థ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. అతి పెద్ద డేటా సెంటర్ ఏర్పాటుతో విశాఖకు పెట్టుబడుల వరద ప్రవహిస్తుందని ఐటీ రంగ నిపుణులు చెబుతున్నారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో ఇదొక మైలురాయి. భారీ పెట్టుబడి సాధించినందుకు 'ఆహా' అని మురిసిపోవాలి. అయితే పునాదులు కూడా దాటని వైద్య కళాశాలల నిర్మాణాలను చూసి 'ఆహా' అని ఆశ్చర్యపోవాలని చెప్పుకొన్న మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అండ్ కో మాత్రం విషం కక్కడం మొదలుపెట్టారు. గూగుల్ ఏర్పాటు చేయనున్న డేటా సెంటర్ వల్ల పర్యావరణం దెబ్బతింటుందని ఏడుపులు లంకించుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పర్యటనలకు వెళ్లినప్పుడు పచ్చని చెట్లను నరికేసినా పర్యావరణం గురించి ఒక్క నోరు కూడా పెగల్లేదు. ఇంతటితో ఆగకుండా ప్రతిపాదిత డేటా సెంటర్‌ను తక్కువ చేసి మాట్లాడే ప్రయత్నాలు మొదలయ్యాయి. డేటా సెంటర్ అంటే సాదా సీదా గోడౌన్ లాంటిది అని, కంప్యూటర్లను లోపల పెట్టి బయటి నుంచి తాళాలు వేస్తారని వెకిలి మాటలు మాట్లాడుతున్నారు. జగన్ అండ్ కోలో ఇంత మనోవికారం ఎందుకు ఏర్పడిందో అంతుపట్టదు. రాష్ట్రాభివృద్ధిని కాంక్షించే వారే అయితే తాము అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి చంద్రబాబును మించి పెట్టుబడులు సాధిస్తామని చెప్పుకోవాలి. అలా కాకుండా పొరుగు రాష్ట్రాలకు ఈర్ష్యగా మారిన ఈ ఒప్పందంపై విషం చిమ్మడం ఏమిటి? దీన్నిబట్టి వారి మెదళ్లు ఎంత విషతుల్యం అయ్యాయో అర్థం చేసుకోవచ్చు. గూగుల్ సంస్థ డేటా సెంటర్ల ఏర్పాటుకు అమెరికాలోనూ భారత్‌లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోందని ప్రముఖ అంతర్జాతీయ పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ ఈ నెల 11న ఒక ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న జగన్‌రెడ్డికి ఇలాంటి పెద్ద విషయాలు తెలియకపోవచ్చు అంటే అర్థం చేసుకోవచ్చు. ఆయన మద్దతుదారుల్లో అంతో ఇంతో చదువుకున్న వాళ్లు ఉన్నారు. వారికి కూడా తెలియకపోతే ఎలా? రాష్ట్రానికి పెట్టుబడులు వస్తే చంద్రబాబుకు గానీ, ఐటీ మంత్రి లోకేశ్‌కు గానీ వ్యక్తిగతంగా లాభం ఏమీ ఉండదు. పెట్టుబడుల ఫలితాలను ప్రజలు అనుభవిస్తారు. హైదరాబాద్ మహానగరమే ఇందుకు నిదర్శనం. ఆహా అని మెచ్చుకోవాల్సిన సందర్భాలలో కూడా విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. గూగుల్‌తో ఒప్పందానికి సంబంధించిన వార్తను జగన్ మీడియా అస్సలు పట్టించుకోలేదు. అంటే సదరు రోత మీడియాకు రాష్ట్ర ప్రయోజనాలు అంత ముఖ్యం కాదు.. జగన్‌రెడ్డి ప్రయోజనాల కోసమే ఆ మీడియా పనిచేస్తోందన్న మాట! ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో గూగుల్ ఏఐ హబ్ గేమ్ చేంజర్ అనే చెప్పవచ్చు. అల్ప బుద్ధులు ఉన్న వారికి ఇది అర్థం కాదు. చేపలు, రొయ్యల దుకాణాలు ఏర్పాటు చేయించడమే అభివృద్ధి అని గొప్పలు చెప్పుకొన్న వారికి ఇలాంటి పెద్ద విషయాలు అర్థం కావు. చేపలు, రొయ్యలను తాజాగా కొని తెచ్చుకొని తినవచ్చునని పులివెందుల ప్రజలు ఊహించారా? అని సెలవిచ్చిన జగన్‌రెడ్డి నుంచి ఇంతకంటే ఎక్కువ ఆశించలేము! ప్రభుత్వం సరఫరా చేసే విషతుల్యమైన మద్యం తాగుతూ చేపలూ రొయ్యలూ వండుకొని నంజుకుతింటూ కునారిల్లుతూ ఉండాలన్నది జగన్ అండ్ కో కోరిక. థింక్ బిగ్.. డ్రీమ్ బిగ్ అని దివంగత అబ్దుల్ కలాం చెప్పేవారు. జగన్ అండ్ కో నుంచి అంత ఆశించలేము. వినూత్న ఆవిష్కరణలు, భారీ పెట్టుబడుల గురించి ఆలోచించకపోయినా పర్వాలేదు– రాష్ట్రాభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాలపై మారీచ, సుబాహుల వలె నిప్పులు పోయడం ఏమిటి? సంక్షేమం పేరిట ప్రభుత్వం విసిరే మెతుకులు తింటూ జనం ఎదుగూ బొదుగూ లేని జీవితం గడపాలన్నదే జగన్ అండ్ కో అభిలాష. అధికారంలో ఉన్నప్పుడు ఆ దిశగానే అడుగులు వేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిస్థితిలో మార్పు మొదలైంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి మొదలైంది. గూగుల్ నిర్ణయం తర్వాత మరెందరో ఏపీకి రావొచ్చు. ఇదే ఒరవడి కొనసాగితే ప్రజల్లో కూటమికి ఆదరణ పెరుగుతుంది. అదే జరిగితే తమకు రాజకీయంగా నష్టమని భావిస్తున్న జగన్ అండ్ కో కుత్సితపు ఆలోచనలకు తెర తీశారు. కుట్రల అమలు మొదలుపెట్టారు. ఏదో ఒకటి చేసి పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉండకుండా చేయాలన్న ప్రయత్నాలు మొదలయ్యాయి. త్వమేవాహం అంటే త్వమేవాహం అనుకొనేలా కాకుండా జగన్‌రెడ్డికి భిన్నంగా చంద్రబాబు పని చేయడం ఏమిటి? ఆయన ప్రయత్నాలు ఫలించడం ఏమిటి? కేంద్రం నుంచి సహకారం అందడం ఏమిటి? అని రగిలి పోతున్నారు.

ఆ చావులు మరిచారా?

'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్నట్టుగా అధికారంలో ఉన్నంత కాలం విషతుల్యమైన మద్యాన్ని ప్రజలకు విక్రయించి మద్యం కొనుగోళ్లలో అవినీతిని వ్యవస్థీకృతం చేసిన జగన్ అండ్ కో, ఇప్పుడు కల్తీ మద్యాన్ని తెర మీదకు తెచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతోనే రాష్ట్రవ్యాప్తంగా కల్తీ మద్యం వ్యాపారం జరుగుతోందని అదే పనిగా ప్రచారం చేస్తున్నారు. నిజానికి కల్తీ మద్యం అమ్మకాలు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జరుగుతూనే ఉంటాయి. కల్తీ సారా, కల్తీ మద్యం తాగి మన తెలుగునాటే కాదు, ఇతర రాష్ట్రాలలోనూ ఎంతో మంది మరణించిన సంఘటనలను చూశాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గానీ, రాష్ట్రం విడిపోయాక గానీ ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారిలో ఒక్క జగన్మోహన్‌రెడ్డి మినహా మరే ముఖ్యమంత్రి కూడా మద్యం ద్వారా సొమ్ములు దండుకొనే ఆలోచన కూడా చేయలేదు. వైఎస్ రాజశేఖరరెడ్డి కూడా మద్యం ద్వారా వెనుకేసుకోవాలని భావించలేదు. కాసులకు కక్కుర్తిపడి విషతుల్యమైన మద్యాన్ని సరఫరా చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన ఘనత మాత్రం జగన్‌రెడ్డికే దక్కుతుంది. ఇప్పుడు కల్తీ మద్యం గురించి గగ్గోలు పెడుతున్న జగన్ అండ్ కో పాలనలో కల్తీ మద్యం సరఫరా కాలేదా? అంటే జంగారెడ్డిగూడెంతో పాటు మరికొన్ని ప్రాంతాలలో ఆ మద్యం తాగి పలువురు మరణించిన విషయం అప్పుడే మరచిపోతే ఎలా? గతంలో ఏమి జరిగినా చర్యలు ఉండేవి కావు. ఇప్పుడు ములకలచెరువులో ఈ వ్యవహారం బయటకు రాగానే బాధ్యులందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. తీగ లాగితే డొంకంతా కదిలినట్టు కూటమి ప్రభుత్వాన్ని అప్రతిష్ఠపాల్జేయడానికే వైసీపీకి చెందిన మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రోద్బలంతోనే కల్తీ మద్యం తయారు చేశానని ప్రధాన నిందితుడు జనార్దనరావు చెప్పారు. ఇందులో నిజానిజాలు త్వరలోనే బయటికొస్తాయి. పాపం పండే ప్రమాదం ఉందని తెలియడంతో జగన్‌రెడ్డి రోత మీడియా యథావిధిగా అభూత కల్పనలతో కథనాలను వండి వారుస్తోంది. ఈ క్రమంలో ప్రజలకు నిజాలు చెప్పాలని ప్రయత్నిస్తున్న 'ఆంధ్రజ్యోతి' పత్రికపై మాజీ మంత్రి పేర్ని నాని విషం కక్కుతున్నారు. 'ఆంధ్రజ్యోతి' కథనాలు జుగుప్స కలిగిస్తున్నాయని ఆయన నోరు పారేసుకున్నారు. నిజానికి ఒకప్పుడు సౌమ్యుడిగా పేరున్న నాని వైసీపీలో చేరిన తర్వాత వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరంగా ఉంది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. అప్పుడు ఆయన ప్రవర్తన సంస్కారవంతంగా ఉండేది. జగన్‌రెడ్డితో చేతులు కలిపిన తర్వాత ఆయన ప్రవర్తన మారింది. మంచివాడు అనిపించుకున్న పేర్ని నాని వంటి వారు కూడా వివేకం మరచి విజ్ఞత లేకుండా మాట్లాడటం చూస్తుంటే వారు ఏదైనా వైరస్ బారినపడ్డారా అన్న అనుమానం కలుగుతుంది. లేని పక్షంలో మంచివాళ్లు కూడా జగన్ పక్షం చేరగానే హద్దూ అదుపూ లేకుండా ఎలా వ్యవహరించగలరు? కల్తీ మద్యం తయారీ అనేది అసాధారణ సంఘటన ఏమీ కాదు. అయితే జగన్ అండ్ కో దీనికి ఎందుకంత ప్రాధాన్యం ఇస్తున్నారంటే, కారణం లేకపోలేదు. మద్యం ద్వారా నేను ఒక్కడినే సొమ్ములు వెనుకేసుకోలేదు.. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే పని చేస్తున్నారని ప్రజలను నమ్మించడానికే ఈ తాపత్రయం. అదే సమయంలో మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు. జగన్‌రెడ్డి ఒక పార్టీకి అధిపతి కనుక ఇలాంటి ట్రిక్కులు చేయడంలో ఆశ్చర్యం ఉండకపోవచ్చు. చంద్రబాబుపై రాజకీయంగా బురద చల్లడాన్ని కూడా అర్థం చేసుకోవచ్చు. కానీ, రాష్ట్రంపై కూడా విషం చిమ్మాలనుకోవడం ఏమిటి? అభివృద్ధిని అడ్డుకోవడానికి ప్రయత్నించడం ఏమిటి? ఈ క్రమంలో జగన్ అండ్ కో గత కొంత కాలంగా చేస్తున్న ప్రచారం, అమలు చేస్తున్న కుట్రలను పరిశీలిస్తే వారికి ఇలాంటి విషపూరిత ఆలోచనలు ఎలా వస్తాయో అని ఆశ్చర్యం వేస్తుంది.

గూగుల్ నిర్ణయం తర్వాత మరెందరో ఏపీకి రావొచ్చు. ఇదే ఒరవడి కొనసాగితే ప్రజల్లో కూటమికి ఆదరణ పెరుగుతుంది. అదే జరిగితే తమకు రాజకీయంగా నష్టమని భావిస్తున్న జగన్ అండ్ కో కుత్సితపు ఆలోచనలకు తెర తీశారు. కుట్రల అమలు మొదలుపెట్టారు. ఏదో ఒకటి చేసి పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉండకుండా చేయాలన్న ప్రయత్నాలు మొదలయ్యాయి.

కులాల కుంపట్లలో చలి కాచుకుంటూ..

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడంలో తప్పు లేదు. ప్రజల తరఫున ప్రతిపక్షంగా పోరాటం చేయడం కూడా వారి హక్కు. అంతేగానీ జరగనిది జరిగినట్టుగా, ఏమీలేని చోట విద్వేషాలు రగిలించే ప్రయత్నాలు చేయడం, కులాల కుంపట్లు రగిలించడం ఏమిటి? దారి తప్పిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే కూటమి ప్రభుత్వం మరో పదిహేనేళ్లు అధికారంలో ఉండాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి, జనసేనాని పవన్ కల్యాణ్ పదే పదే చెబుతున్నారు. తెలుగుదేశం–జనసేన మధ్య విభేదాలు రాకపోతాయా? చంద్రబాబు–పవన్ కల్యాణ్ కొట్టుకొని విడిపోకపోతారా? అని జగన్ అండ్ కో ఇప్పటి వరకూ ఆశగా చూశారు. తాజాగా పవన్ కల్యాణ్ చేస్తున్న ప్రకటనలతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది. దీంతో అవకాశం కోసం ఎదురుచూస్తున్నారు. గత కొంత కాలంగా క్షేత్రస్థాయిలో తెలుగుదేశం– జనసేన మధ్య తగవులు పెట్టడానికి చెయ్యని ప్రయత్నం లేదు. అయితే వారికి నిరాశే మిగిలింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను అభినందించాల్సిందే. కాపుల ముసుగులో జగన్‌రెడ్డి మద్దతుదారులు ఎంతగా రెచ్చగొడుతున్నా ఆయన సంయమనమే పాటిస్తున్నారు. జనసైనికులకు కూడా దిశా నిర్దేశం చేస్తున్నారు. రాష్ట్రం బాగుపడాలంటే కనీసం పదిహేనేళ్ల పాటు కూటమి అధికారంలో కొనసాగాలని సూచిస్తున్నారు. అయితే అవతల ఉన్నది జగన్ అండ్ కో! హుందాతనంతో కూడిన రాజకీయాలను ఆ గుంపు నుంచి ఆశించలేము. ఈ నేపథ్యంలోనే నెల్లూరు జిల్లా కందుకూరులో ఒక సంఘటన జరిగింది. ఇద్దరు వ్యక్తుల మధ్య చోటుచేసుకున్న వైషమ్యాల వల్ల ఒకరి హత్య జరిగింది. హత్యకు గురైన వ్యక్తి కాపు సామాజిక వర్గానికి చెందినవాడు. హత్య చేసిన వ్యక్తి కమ్మ సామాజిక వర్గానికి చెందినవాడు. ఇంకేముందీ.. వైసీపీకి చెందిన రాబందులు వాలిపోయాయి. కమ్మ–కాపు అంశాన్ని తెర మీదకు తెచ్చి వైషమ్యాల సృష్టికి చేయని ప్రయత్నం లేదు. నిజానికి హతుడు–హంతకుడు కొంత కాలం క్రితం వరకు సన్నిహితంగానే ఉండేవారు. కారణాలు ఏమైనా వారి మధ్య వైరం ఏర్పడింది. దీంతో కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి మదంతో విచక్షణ మరచి కారుతో తొక్కించి చంపాడు. జరిగినది హత్య అని తెలియగానే పోలీసులు ఈ దురాగతానికి పాల్పడిన వ్యక్తితో పాటు అతడి తండ్రిని కూడా హత్యా నేరం కింద అరెస్టు చేశారు. ఇక్కడ కులాల గొడవ తలెత్తకూడదు. అయితే అలా వదిలేస్తే వారు జగన్ అండ్ కో ఎందుకవుతారు? వైసీపీకి మద్దతుగా ఉంటున్న కాపు సామాజికవర్గానికి చెందిన కొద్ది మంది అక్కడ వాలిపోయారు. కాపులను రెచ్చగొట్టే విధంగా వీడియోలు వదిలారు. ఫేక్ ఐడీలతో సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వీరంగం వేస్తున్నారు. అధికారంలో ఉన్నది కమ్మ సామాజిక వర్గమని, అందుకే కాపులకు రక్షణ లేకుండా పోయిందని, సొంత సామాజిక వర్గాన్ని రక్షించుకోవడంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ విఫలమయ్యారని, కమ్మ వాళ్ల చేతిలో కాపులు మరోసారి మోసపోయారంటూ కాపులను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఒక ముస్లిం మహిళకు వంగవీటి శిరీష అనే పేరు తగిలించి పోస్టులు పెట్టించారు. చౌదరి గారు ఆశపడితే నాయుడు తన భార్యను పంపకపోతే పరిణామం ఇలాగే ఉంటుందని తీవ్రమైన వ్యాఖ్యలతో సదరు ఫేక్ ఐడీ ద్వారా పోస్టులను సోషల్ మీడియాలో తిప్పారు. రాజకీయాల్లో ఇంత నీచత్వం ఏమిటి? ఫేక్ ఐడీలతో ప్రజల మెదళ్లలో విషం నింపే ప్రయత్నాలు చేయడాన్ని మించిన దురాగతం ఉంటుందా?

కూటమిలో చిచ్చు కోసం తహతహ!

ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు మరెక్కడైనా వ్యక్తుల మధ్య వివాదాలు ఏర్పడటం, ఘర్షణలు జరిగి హత్యలకు దారి తీయడం కొత్త కాదు. అన్నదమ్ములే కొట్టుకు చస్తున్నారు. ఏ సంఘటనలోనైనా ఒకరు బాధితుడైతే మరొకరు నేరస్తుడవుతారు. కందుకూరులో కూడా ఇదే జరిగింది. అతడు కాపు.. చంపిన వ్యక్తి కమ్మ కావడం యాదృచ్ఛికం. ఈ దురాగతానికి పాల్పడిన వాడిని కాపాడటానికి ప్రభుత్వం గానీ, ముఖ్యమంత్రి చంద్రబాబు గానీ ప్రయత్నించలేదు కదా? హంతకుడు జైల్లోనే ఉన్నాడు. అధికారంలో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్‌ను అనేక విధాలుగా అవమానించడమే కాకుండా ఆయన నటించిన సినిమాలు కూడా నడవకుండా అడ్డుపడిన జగన్ అండ్ కో, ఇప్పుడు కాపులను రెచ్చగొట్టడం చూస్తే వారి అంతర్యం అర్థం చేసుకోవచ్చు. ఎలాగైనా కూటమిలో చిచ్చు పెట్టాలి. చంద్రబాబు–పవన్ కల్యాణ్ మధ్య విభేదాలు సృష్టించాలి. ఇందుకోసం గోతి కాడ నక్కల్లా ఎదురు చూస్తున్నారు. కూటమి ఐక్యంగా ఉంటే మళ్లీ అధికారంలోకి రావాలన్న తమ కోరిక కలగానే మిగిలిపోతుందన్నది వారి బాధ. ఆంధ్రప్రదేశ్‌లో ఒకప్పుడు కమ్మ–కాపులు సఖ్యంగానే ఉండేవారు. వంగవీటి రంగా హత్యానంతరం వైఎస్ రాజశేఖరరెడ్డి రంగప్రవేశంతో ఈ రెండు సామాజిక వర్గాల మధ్య పూడ్చలేని అగాథాన్ని సృష్టించారు. కందుకూరులో జరిగిన సంఘటన ఇద్దరు వ్యక్తులకు సంబంధించినదే. ఇందులో ఆ రెండు కులాలకు చెందిన ఇతరుల ప్రమేయం ఏముంది? కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కాపులే కాదు కమ్మ వారు కూడా హత్యలకు గురయ్యారు. ఈ హత్యలకు స్థానిక పరిస్థితులే కారణం కానీ కులాలు కావు కదా? మెదళ్ల నిండా విషం నింపుకొని రాజకీయం చేయాలనుకుంటున్న జగన్ అండ్ కోను అర్థం చేసుకోవడం మానవమాత్రులకు సాధ్యం కాదు. ఈ నేపథ్యంలోనే సంప్రదాయ రాజకీయాలకు మాత్రమే అలవాటుపడిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలో ఉండి కూడా జగన్‌ను ఎదుర్కోవడానికి ఆపసోపాలు పడుతున్నారు. విచిత్రమేమిటంటే, జగన్‌రెడ్డి విషపూరిత ఆలోచనలు, కుట్రలను అమలుచేయడానికి ఆయనకు మనుషుల కొరత లేదు. అదేమిటో గానీ, జగన్‌ను సమర్థించే వారు గానీ, కుట్రల అమలులో పాలుపంచుకొంటున్న వారు గానీ విచక్షణ కోల్పోతున్నారు. అంతుపట్టని ఉన్మాదం వారిని ఆవహిస్తోంది. లేనిపక్షంలో జగన్ కోసం అడ్డమైన పనులూ చేసి ఇబ్బందులపాలవడానికి ఎందుకు సిద్ధపడతారు? చేసిన పాపాలకు జైలుకు వెళ్లి వచ్చిన వారిలో కూడా పశ్చాత్తాపం కనిపించకపోవడమే ఇందుకు నిదర్శనం. నేరం చేస్తే దొరికిపోతామన్న భయం వారిలో కనిపించడం లేదు. దొరికిపోయినా పర్వాలేదు జగన్‌రెడ్డి కోసం జైలుకు వెళ్లడానికి, చివరకు చనిపోవడానికి కూడా సిద్ధపడటాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఎలాగోలా జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని కేక్‌లా కోసుకు తినవచ్చునన్న ఆశల్లో విహరిస్తున్నారు. కందుకూరు సంఘటనపై ఫేక్ ఐడీతో పోస్టులు పెట్టిన మహిళ కేవలం డబ్బుల కోసమే ఆ పని చేశారని భావించలేము. ఆమెను అంతకు మించిన ఉన్మాదం ఏదో ఆవహించి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఈ బెడద పోవాలంటే పులివెందులను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించి దానికి జగన్‌రెడ్డిని శాశ్వత ముఖ్యమంత్రిగా చేస్తే సరిపోతుందేమో! లేని పక్షంలో జగన్‌రెడ్డి వ్యాపింపజేస్తున్న వైరస్ ఇతర జిల్లాల ప్రజలకు సోకి మొత్తం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుంది. ఎవరు అంగీకరించినా అంగీకరించకపోయినా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. విచిత్రం ఏమిటంటే హైదరాబాద్‌లో ఉంటూ జగన్‌కు మద్దతు పలికే వారికి మాత్రం ఆంధ్రప్రదేశ్ పురోగమించడం నచ్చడం లేదు. తెలంగాణలో కొత్త ప్రాజెక్టులు వచ్చినా, అభివృద్ధి జరిగినా ఆంధ్రప్రదేశ్‌లో నివసిస్తున్నవారు ఎవరూ విమర్శించలేదు. జగన్‌రెడ్డికి జలుబు చేస్తే తెలంగాణలో ఆయన మద్దతుదారులు ముక్కు చీదుకుంటూ ఉపశమనం కలిగించాలనుకుంటున్నారు. కూటమి ప్రభుత్వంపై లేని వ్యతిరేకతను సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో పత్రికా స్వేచ్ఛను హరిస్తున్నారని హైదరాబాద్‌లో కూర్చొని విమర్శలు చేస్తున్నారు. వాళ్లంతా జగన్‌రెడ్డి హయాంలో పత్రికా స్వేచ్ఛపై దాడి జరిగినప్పుడు కళ్లు మూసుకొని ఆనందించారు. ఇవాళ తన దాకా వచ్చేసరికి జగన్‌రెడ్డికి కూడా పత్రికా స్వేచ్ఛ గుర్తుకొచ్చింది. అధికారంలో ఉన్నంత కాలం 'ఏబీఎన్'తో పాటు 'టీవీ 5' ప్రసారాలను నిలిపివేయించలేదా? శాసనసభ కార్యక్రమాలను కూడా కవర్ చేయకుండా 'ఏబీఎన్'ను నిర్బంధించలేదా? సీఐడీ పోలీసులతో 'ఆంధ్రజ్యోతి' పత్రిక పైనా, సిబ్బందిపైనా కేసులు పెట్టించారు. ఆ కేసులకు సంబంధించి ఇప్పటికీ కోర్టులకు హాజరవుతున్నాం కదా? అధికారం కోల్పోయిన తర్వాత కూడా మా సంస్థలను దూరం పెట్టడం నిజం కాదా? జగన్ కార్యక్రమాలు, వైసీపీ నిర్వహించే విలేకరుల సమావేశాలకు 'ఆంధ్రజ్యోతి', 'ఏబీఎన్'లపై నిషేధాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు కదా? చివరకు నాపై కూడా దేశ ద్రోహం సెక్షన్ల కింద కేసులు పెట్టారు కదా? ఇప్పుడు పత్రికా స్వేచ్ఛ గురించి గొంతు చించుకుంటున్న వాళ్లు అప్పుడు నోరు కట్టేసుకోవడానికి కారణం ఏమిటి? పత్రికా స్వేచ్ఛ అనేది రాజ్యాంగం కల్పించిన హక్కు అని అప్పుడు గుర్తుకురాలేదా? నీవు నేర్పిన విద్యనే నీరజాక్షా.. అన్నట్టుగా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుండటాన్ని తప్పు పట్టే నైతిక హక్కు జగన్ అండ్ కోకు ఉందా? నాటి బాధితుల ఆక్రందనలు మీకు శ్రవణానందకరంగా ఉండి ఉండవచ్చు. ఇప్పుడు మీ ఆక్రందనలు కూడా ఇతరులకు అదే విధంగా శ్రవణానందకరంగా ఉంటాయని సరిపెట్టుకోండి. అందుకే 'ధర్మో రక్షతి రక్షితః' అని అంటారు. నాడు అధికార మదంతో విర్రవీగినందుకు ఇప్పుడు ఫలితం అనుభవించాలి కదా? ఇప్పుడు అద్దెకు తెచ్చుకున్న గొంతులు మీకు అనుకూలంగా మాట్లాడవచ్చు. మీకు మద్దతుగా మాట్లాడవచ్చు. అయితే అలాంటి గొంతులకు విలువ ఉండదు. దుష్ట సంప్రదాయాలను నెలకొల్పే ముందే ఆలోచించుకోవాలి. రేపు మనకూ అదే గతి పడుతుందని తెలుసుకోవాలి కదా? అప్పట్లో 'ఏబీఎన్' ప్రసారాల నిలిపివేతపై న్యాయస్థానాలు ప్రశ్నించగా, మాకేమి సంబంధం అని బుకాయించారు. అప్పుడు మీరు ఏర్పాటు చేసిన దారిలోనే ఇప్పుడు అధికారంలో ఉన్న వారు నడిస్తే ఎలా తప్పు పట్టగలరు? సాటి మీడియాను రాజకీయ ప్రత్యర్థులుగా ప్రకటించుకున్నది ఎవరు? ఇప్పుడు మీ మీడియాను కూడా అధికారంలో ఉన్నవారు తమ ప్రత్యర్థిగానే భావించడంలో తప్పేముంది? అధికారం శాశ్వతం అని విర్రవీగిన వారికి ప్రకృతి గుణపాఠం నేర్పుతుంది. అన్యాయం, అక్రమం, దుర్మార్గం, దారుణం అని ఇప్పుడు ఎంత ఘోషించినా అది అరణ్య రోదనే అవుతుంది. ఇప్పటికైనా జగన్‌రెడ్డి అండ్ కో బాధ్యతగా వ్యవహరిస్తే మంచిది. అలా కాకుండా తాము కాకుండా ఎవరు అధికారంలో ఉన్నా రాష్ట్రం సర్వనాశనం అవుతుందని నిత్యం గగ్గోలు పెట్టినా నిజం ఏమిటో తెలుసుకోలేని స్థితిలో ప్రజలు లేరు. అధికారంలో ఉన్నప్పుడు గిట్టని మీడియాను అణచివేయడానికి ఎంత ప్రయత్నించినా మీ ఓటమిని తప్పించుకోలేకపోయారు కదా? ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా నిజంగా తప్పు చేస్తే దాన్ని శిక్షించే విషయం ప్రజలే చూసుకుంటారు. అయితే ముందుగా మీ విశ్వసనీయత ఏపాటిదో తెలుసుకుంటే మంచిది. రాష్ట్రానికి మంచి జరిగినప్పుడు కూడా హర్షించలేని మనస్తత్వం ఉన్నవాళ్లను ఆ దేవుడే కాపాడాలి!



నిజానికి ఒకప్పుడు సౌమ్యుడిగా పేరున్న పేర్ని నాని వైసీపీలో చేరిన తర్వాత వ్యవహరిస్తున్న తీరు జుగుప్సాకరంగా ఉంది. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. అప్పుడు ఆయన ప్రవర్తన సంస్కారవంతంగా ఉండేది. జగన్‌రెడ్డితో చేతులు కలిపిన తర్వాత ఆయన ప్రవర్తన మారింది. మంచివాడు అనిపించుకున్న నాని వంటి వారు కూడా వివేకం మరచి విజ్ఞత లేకుండా మాట్లాడటం చూస్తుంటే వారు ఏదైనా వైరస్ బారినపడ్డారా అన్న అనుమానం కలుగుతుంది. లేని పక్షంలో మంచివాళ్లు కూడా జగన్ పక్షం చేరగానే హద్దూ అదుపూ లేకుండా ఎలా వ్యవహరించగలరు? కల్తీ మద్యం తయారీ అనేది అసాధారణ సంఘటన ఏమీ కాదు. అయితే జగన్ అండ్ కో దీనికి ఎందుకంత ప్రాధాన్యం ఇస్తున్నారంటే, కారణం లేకపోలేదు. మద్యం ద్వారా నేను ఒక్కడినే సొమ్ములు వెనుకేసుకోలేదు.. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే పని చేస్తున్నారని ప్రజలను నమ్మించడానికే ఈ తాపత్రయం. అదే సమయంలో మద్యం కుంభకోణంలో సిట్ దర్యాప్తు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడం కూడా వారి లక్ష్యం కావచ్చు.

వెలిగించుడు దీపాలను!

వెలిగించుడొక దీప కళిక స్వార్థధ్వాంత
పటలమంతయు పటాపంచలవగ
వెలిగించుడొక దీప కళిక ఘోర జిఘాంస
మానసమ్ములనుండి మలిగిపోవ
వెలిగించుడొక దీప కళిక కామాది షట్
శత్రువర్గంబెల్ల సమసిపోవ
వెలిగించుడొక దీప కళిక మానవజాతి
బురుషార్థములవెల్గు పొనరజేయ

మానవత్వపు మనికికి మరొక దివ్వె
జీవకారుణ్యమును పెంపు చేయనొకటి
విశ్వశాంతిని వెలయింప వేరుదివ్వె
ఆ పరంజ్యోతి రూపును చూపు దివ్వె

వెలిగించుడు దీపాలను
తొలగింపగ ఇరుల తెరలు దురితము దొరగన్
ఖలుడా నరకుని నీడయె
ఇలలో లేకుండ వెలుగులింపెసలారన్

– వేదాంతం శరచ్చంద్రబాబు

మమతల మతాబులు

చీకటిలో చిరుదివ్వెలు వెలిగించుటే పండుగోయి
అజ్ఞానపు అంధకారం విడుచుటనే పండుగోయి
నరకాసుర సంహారం జన జీవన సంతోషం
సత్యభామ వీరోచితం జగతి శాంతి కేతనం

అసుర గణ వధపర్వం ప్రగతి కాంతి పతాకం
అబల కాదు ఏ వనితా తెలుపుతోంది ఈ చరిత
చిచ్చుబుడ్లు కాకర్లు హృది వెలుగుల ఆనవాళ్లు
మదిలోపల కాలుష్యం మసై పోవుటే పండుగోయి

మనసు మనసు కలిసి మెలిసి పురివిప్పితేనే
మమతల మతాబులే ముదముగ విరజిమ్మునోయి
తిమిరంతో సమరమే వెలుగు పూల నిచ్చునోయి
సాంప్రదాయ సందళ్లే వసంతమై వచ్చునోయి..!

– కటుకోఝ్వల రమేష్

స్వర్ణ ధర్మ విజయ దీపావళి

స్వర్ణభారత ప్రాంగణద్వారములకు
పచ్చ మావి తోరణముల్ రెపరెపలాడ,
దీపములు గుండె గుమ్మాల తేజరిల్ల–
'దీపలక్ష్మి' భువికి వచ్చె– దివ్యగతిని!

సకల మానవకోటిని– జ్ఞానధర్మ
పథముల నడపు 'దీపాల పండుగ' ఇది!
ప్రతి గృహము 'అష్టలక్ష్మి' నివాసమవగ–
'స్వర్ణ దివ్య దీపావళి' పండుగ ఇది!

సకల దేవతాకోటికి సవినయముగ
మానవాళి కావించెడి– మంగళకర
భవ్య 'దీప పుష్పార్చనా' పర్వమిదియె!
'స్వర్ణ ధర్మదీపావళి' పర్వమిదియె!

అన్నదాతల మోముల – ఆశల చిరు
నవ్వుదివ్వెలు వెలిగించి, నవ్య అఖిల
భారతావని– భాగ్యాల పరిఢవిల్ల
'స్వర్ణ దీపలక్ష్మి' మము సాకుమమ్మ!

– కళ్యాణశ్రీ

ఇంటింటా ఆనందరవళి

ముదితల కన్నుల్లో మతాబులు
చిరుతల చేతులలో కాకర పూలు
తమ్ముళ్లు వెలిగించిరి భూచక్రాలు
పెద్దన్న మోగించే పేటేరు టపాసులు!

దీపావళీ రవళుల కాంతులు
టపాసుల చిటపట మోతలకు
అమావాస్య జడలతో తిష్ఠ వేసిన
కారుచీకటి ఊరి పొలిమేరలనుంచి
పారిపోయే
ఇంటింటా దీపావళి..
కంటికి ఇంపైన రూపావళి..!

– జి. సూర్యనారాయణ

వెలుగుదారి

తిమిరానవెల్గె జ్యోతులు
కమనీయ టపాసులెల్ల గంభీరగతిన్
క్షమనలరారెను ఋజు ధ
ర్మము నడయాడ
భరతోర్వరయు రాజిల్లెన్

చైతన్యపతాక యిదియె
జాతికి నవదీప్తి యిదియె
సత్యంబిదియే
నీతివిధానంబిదె వి
ఖ్యాతంబిదె దీపలక్ష్మికాభరణమిదే

వెలుగే మనసంకేతము
వెలుగే మనబాంధవుండు
వెలుగే హితుడున్
వెలుగుల ఛత్రంబెత్తుచు
వెలుగుల దారిపయనింప
విజయము మనదే

– మంకుశ్రీను

విశ్వమంతా ప్రేమ రంగులు

ఆశావాదపు రాకెట్ల సాక్షిగా
ఓటమి జ్వాలలను చిమ్ముతూ
గెలుపు అంతరిక్షంలోకి
చిచ్చుబుడ్లు స్వేచ్ఛగా దూసుకెళ్లేలా
సుర సుర బాణాల ఆత్మవిశ్వాస దీపావళి
ఆనంద డోలికల ఇంద్రధనస్సు కావాలి

చెడుపై రావణ సంహారం
మంచిపై రాముని సందేశం
మనలోని విద్వేషాల బాంబుల
నరకాసురుడు అస్తమించి
విశ్వమంతా ప్రేమ రంగుల
నవోదయ దీపావళి వికసించాలి
శాంతి మంత్రం జీవనదిలా ప్రవహించాలి

– ఫిజిక్స్ అరుణ్ కుమార్

శ్రీవారి దర్శనం పేరుతో మోసపోకండి: టీటీడీ చైర్మన్

తిరుమల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి దర్శనం, ఆర్జిత సేవలు, వసతి కోసం దళారులను నమ్మి మోసపోవద్దని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కొందరు టీటీడీలో, ప్రభావిత స్థానాల్లో పనిచేస్తున్న ఉన్నతాధికారులమంటూ ప్రలోభ పెడుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఇప్పటికే కొందరు దళారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. శ్రీవారి దర్శనం, ఆర్జితసేవలు, వసతి కోసం 'టీటీడీదేవస్థానమ్స్.ఏపీ.జీవీవో.ఇన్'లో బుక్ చేసుకోవాలని సూచించారు. సమాచారం కోసం టోల్‌ఫ్రీ నంబరు 155257లో సంప్రదించవచ్చన్నారు. దళారులపై అనుమానం వస్తే టీటీడీ విజిలెన్స్ అధికారులు 0877-2263828 నంబరు ద్వారా నిరంతరాయంగా అందుబాటులో ఉంటారని తెలిపారు.

రేపు తిరుమలలో దీపావళి ఆస్థానం

తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందున్న ఘంటా మండపంలో ఈ కార్యక్రమం జరుగుతుంది. సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతంగా మలయప్పస్వామి సహస్ర దీపాలంకార సేవలో పాల్గొని మాడవీధుల్లో ఊరేగి దర్శనమిస్తారు. ఈ నేపథ్యంలో సోమవారం కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలను టీటీడీ రద్దు చేసింది.

నాగార్జున కొండను సందర్శించిన గవర్నర్


మ్యూజియంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

విజయపురిసౌత్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండను గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా శనివారం సందర్శించారు. తెలంగాణలోని హిల్ కాలనీకి గవర్నర్ చేరుకోగా హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జిల్లా ఎస్పీ కృష్ణారావు ఘనస్వాగతం పలికారు. అనంతరం పర్యాటక శాఖ లాంచీలో గవర్నర్ నాగార్జున కొండకు చేరుకున్నారు. నాగార్జున కొండ చరిత్రను మ్యూజియం క్యూరేటర్ కమల్‌హాసన్ వివరించారు.

జగన్‌లా నేను గాడిదలు కాయడం లేదు

» వైసీపీ హయాంలో 118 మంది పిల్లలు మృతి: మంత్రి సంధ్యారాణి

పార్వతీపురం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ల కాలంతో పోలిస్తే కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని వైసీపీ నాయకులకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సవాల్ విసిరారు. దమ్ముంటే ఆ పార్టీ నేతలు ప్రజల్లోకి రావాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరులోని తన నివాసంలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ... 'మాజీ సీఎం జగన్‌లా నేను గాడిదలు కాసుకోవడం లేదు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో 118 మంది పిల్లలు మరణిస్తే ఒక్కరికైనా ఎక్స్‌గ్రేషియా అందించారా? కనీసం వారిని పరామర్శించారా? మాజీ ఉప ముఖ్యమంత్రులు పాముల పుష్ప శ్రీవాణి, పీడిక రాజన్నదొర విద్యార్థుల మరణాలను రాజకీయం చేస్తూ... కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. జగన్‌కు 11 అంటే ఇష్టం. ఇటీవల అనారోగ్యంతో మన్యంలో ఇద్దరు విద్యార్థినులు మరణిస్తే 11 మంది మరణించినట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉన్నారు. ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం.. ఆశ్రమ పాఠశాలల్లో పిల్లలకు కనీసం కంచాలు, పెట్టెలు, దుప్పట్లు ఇవ్వలేకపోయింది. విద్యార్థుల ఆరోగ్యం క్షీణించినా పట్టించుకోలేదు' అని సంధ్యారాణి ఆరోపించారు.

పండుగ వాతావరణంలో ధాన్యం కొనుగోళ్లు

» 48 గంటల్లోపే రైతుల ఖాతాల్లో డబ్బులు: మంత్రి నాదెండ్ల ఆదేశాలు

అమరావతి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈ ఏడాది ధాన్యం కొనుగోళ్లు పండుగ వాతావరణంలో పారదర్శకంగా సాగాలని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై శనివారం విజయవాడలోని ఓ హోటల్‌లో అధికారులతో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గతేడాది ధాన్యం కొనుగోళ్ల సమయంలో గుర్తించిన సమస్యలు ఇప్పుడు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా గోనెసంచులు, లేబర్, గోనె సంచుల సరఫరాలో దళారుల ప్రమేయాన్ని అరికట్టడానికి అన్ని జిల్లాల జేసీలు చొరవ తీసుకోవాలి. ఈసారి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా పర్యవేక్షిస్తాం. రైతులు తమకు నచ్చిన మిల్లుకు, నచ్చిన సమయంలో ధాన్యాన్ని విక్రయించుకునే అవకాశం ఉంది' అని మంత్రి చెప్పారు. ధాన్యం విక్రయించిన 24నుంచి 48గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయాలని అధికారులను నాదెండ్ల మనోహర్ ఆదేశించారు.

ఆ పార్ట్‌టైం టీచర్లను తొలగించొద్దు

» సాంఘిక సంక్షేమ శాఖకు హైకోర్టు ఆదేశం

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఏపీ బాలయోగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 16 ఏళ్లుగా పార్ట్‌టైం టీచర్లుగా పనిచేస్తున్న పిటిషనర్లను తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు విధుల నుంచి తొలగించవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి, సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ కార్యదర్శిని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబరు 17కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.విజయ్ ఇటీవల మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ పాఠశాలలు, కళశాలల్లో పార్ట్‌టైం టీచర్లుగా పనిచేస్తున్న తమను రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తొలగిస్తోందని పేర్కొంటూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు.

'డ్రెడ్జ్ గోదావరి' రెడీ!..

» కొచ్చిలో అధునాతన డ్రెడ్జర్ నౌక ప్రారంభం


డ్రెడ్జ్ గోదావరి నౌక ప్రారంభ కార్యక్రమంలో విశాఖ పోర్టు, డీసీఐల సంయుక్త చైర్మన్ అంగముత్తు, కొచ్చి పోర్టు చైర్మన్ విశ్వనాథన్

విశాఖపట్నం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం కేంద్రంగా పనిచేసే డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (డీసీఐ) నూతనంగా సమకూర్చుకున్న 'డ్రెడ్జ్ గోదావరి' నౌక సేవలకు సిద్ధమైంది. విశాఖపట్నం పోర్టు, డీసీఐల సంయుక్త చైర్మన్ ఎం.అంగముత్తు, కొచ్చి పోర్టు చైర్మన్ విశ్వనాథన్‌తో కలిసి దీనిని కొచ్చిన్ షిప్‌యార్డులో శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రపంచంలోని బీగల్ సిరీస్‌లో 12వేల ఘనపు మీటర్ల సామర్థ్యం కలిగిన.. అత్యంత అధునాతన డ్రెడ్జర్లలో ఇదే మొదటిది కావడం విశేషం. డీసీఐ రూ.800 కోట్ల ఖర్చుతో దీనిని ఆర్డర్ చేసింది. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా నిర్మితమైన ఈ నౌక అధిక సామర్థ్యం, కచ్చితత్వం, పర్యావరణ హితమైనదని పోర్టు చైర్మన్ అంగముత్తు వెల్లడించారు.

ఆస్ట్రేలియాకు మంత్రి లోకేశ్

» నేటి నుంచి 24 వరకు పర్యటన
» వర్సిటీల్లో అధునాతన బోధనపై అధ్యయనం
» సీఫుడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఆస్ట్రేలియా ప్రతినిధులతో భేటీ
» సీఐఐ భాగస్వామ్య సదస్సుపై రోడ్‌షో నిర్వహణ

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ ఆదివారం నుంచి శుక్రవారం(ఈనెల 24) వరకు ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్(ఎస్‌వీపీ)లో పాల్గొనాల్సిందిగా ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి వచ్చిన ఆహ్వానం మేరకు లోకేశ్ ఈ పర్యటనకు వెళ్తున్నారు. మానవ వనరులు, సాంకేతికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా.. మంత్రి లోకేశ్‌ను ప్రత్యేక పర్యటనకు ఆహ్వానించింది. ఈ పర్యటనలో ఆస్ట్రేలియాలోని విశ్వవిద్యాలయాలను సందర్శించి అక్కడి అధునాతన విద్యాబోధనపై అధ్యయనం చేస్తారు. అదేవిధంగా వచ్చే నెల 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న పారిశ్రామిక భాగస్వామ్య సదస్సులో పాల్గొనాలని అక్కడి ప్రముఖ పారిశ్రామిక సంస్థలను కోరనున్నారు. అదేవిధంగా రోడ్‌షోలోనూ పాల్గొంటారు.

పర్యటన షెడ్యూల్ ఇలా..

19న: ఉదయం 11.30కు సిడ్నీ చేరుకుంటారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 8 గంటల వరకు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్స్ ఆవరణలో తెలుగు డయాస్పోరాలో పాల్గొంటారు.

20న: ఉదయం 9 గంటలకు రాండ్విక్‌లోని యూనివర్సిటీ ఆఫ్ న్యూసౌత్‌వేల్స్‌ను సందర్శిస్తారు. మధ్యాహ్నం ఒంటిగంటకు బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా ఆధ్వర్యంలో న్యూసౌత్ వేల్స్ ఎంపీలు, వ్యాపార ప్రతినిధులతో సమావేశమవుతారు. సాయంత్రం 3కు ఆస్ట్రేలియా స్కూల్ అండ్ ట్రైనింగ్ మంత్రి ఆండ్రూగిల్స్‌తో కలసి టాఫే ఎన్ఎస్‌డబ్ల్యూ అల్టిమో క్యాంపస్‌ను సందర్శిస్తారు. 6.30కు ఎన్ఎస్‌డబ్ల్యూ పార్లమెంట్ హౌస్ ఆవరణలో ఆస్ట్రేలియా-ఇండియా బిజినెస్ కౌన్సిల్ ప్రతినిధులతో కలసి రోడ్‌షోలో పాల్గొంటారు.

21న: ఉదయం 8.30కు పర్రమట్టలో సీఫుడ్ ఇండస్ట్రీ ఆఫ్ ఆస్ట్రేలియా నిర్వహించే ఆక్వా ప్రతినిధుల సమావేశంలో పాల్గొంటారు. ఉదయం 11కు వెస్టన్ సిడ్నీ వర్సిటీకి వెళ్తారు. ఈ వర్సిటీలో సీనియర్ ఎగ్జిక్యూటివ్, వ్యవసాయ సాంకేతిక నిపుణులతో సమావేశమవుతారు. 2 గంటలకు న్యూసౌత్‌వేల్స్ ఇన్నోవేషన్ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి అనోలాక్ చాంధీవోంగ్‌తో భేటీ అవుతారు.

22న: ఉదయం 9 గంటలకు గోల్డ్ కోస్ట్ సౌత్ పోర్టులోని గ్రిఫిత్ వర్సిటీకి వెళతారు. మధ్యాహ్నం 2కు బ్రిస్బేన్‌లో క్వీన్స్‌లాండ్ ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3కు క్వీన్స్‌లాండ్ మంత్రితో సమావేశమవుతారు. సాయంత్రం 4కు రాష్ట్రంలో అధునాతన స్పోర్ట్స్ స్టేడియం నిర్మాణంపై ఆర్కిటెక్ లీడర్‌షిప్ టీమ్‌తో భేటీ అవుతారు.

23న: ఉదయం 9.30కు వర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌కు వెళతారు. మధ్యాహ్నం 2కు విక్టోరియా స్కిల్స్ మినిస్టర్ బెన్ కరోల్‌ను కలుస్తారు. సాయంత్రం 4.30కు యర్రావ్యాలీలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన వైన్ ఇండస్ట్రీని, ట్రెజరీ వైన్స్ ఎస్టేట్‌ను పరిశీలిస్తారు.

24న: ఉదయం 9 గంటలకు మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా వాణిజ్య, పెట్టుబడుల కమిషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విద్యపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో లోకేశ్ పాల్గొంటారు. ఉదయం 11.30కు మెల్‌బోర్న్ గ్రాండ్ హయ్యత్ హోటల్‌లో ఏఐబీసీ ఆధ్వర్యంలో సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు విక్టోరియా క్రికెట్ గ్రౌండ్‌లో స్పోర్ట్స్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాలను పరిశీలిస్తారు. రాత్రి మెల్‌బోర్న్‌లో బయలుదేరి 25న హైదరాబాద్‌కు చేరుకుంటారు.

కారం.. భారం..!

లోకేశ్ వర్సెస్ ప్రియాంక్ ఖర్గే.. 'ఎక్స్'లో ఐటీ మంత్రుల వార్



బెంగళూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్, కర్ణాటక ఐటీ శాఖ మంత్రుల మధ్య 'ఎక్స్' వేదికగా వార్ కొనసాగుతోంది. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటుకు ఒప్పందం కుదిరిన తర్వాత ఇది మొదలైంది. 'ఆంధ్ర ఆహారం అంటే కారం అంటారు. ఆహారమే కాదు మా పెట్టుబడులు కూడా కారంగానే ఉంటాయి. మా పొరుగువారిలో కొందరికి అప్పుడే మంట పుట్టింది' అని ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్ గురువారం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. దీనికి కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే స్పందిస్తూ రీ పోస్టు చేశారు. 'ఆహారంలో కొంత కారాన్ని అందరూ ఇష్టపడతారు. కానీ పౌష్టికాహార నిపుణులు సమతుల్యమైన ఆహారాన్ని సూచిస్తారు. అర్థశాస్త్ర నిపుణులు సమతుల్యమైన బడ్జెట్‌ను సిఫారసు చేస్తారు. మా పొరుగు రాష్ట్రంవారికి భారం రూ.10 లక్షల కోట్లు దాటింది. ఆర్థిక లోటు (ఆదాయం కొరత) దయనీయస్థితిలో ఉంది. అది భారమే' అని ప్రియాంక్ ఖర్గే శుక్రవారం పోస్టు పెట్టారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఈ ఏడాది రూ.1.16 లక్షల కోట్ల రుణం తీసుకుందని ప్రస్తావించారు.

గూగుల్‌ను అడ్డుకునేందుకు జగన్ జట్టు యత్నం: ఎంపీ కలిశెట్టి

హైదరాబాద్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఏపీలో గూగుల్ హబ్‌ను అడ్డుకునేందుకు జగన్ టీం ప్రయత్నం చేస్తోందని టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆరోపించారు. 'ప్రపంచమంతా సీఎం చంద్రబాబు వైపు చూస్తుంటే, ఏదో ఒక వివాదంతో వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారు. జగన్... అసెంబ్లీకి వచ్చి బాధ్యతగా మాట్లాడు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయద్దు. రాయలసీమకు పెట్టుబడులు తెచ్చేందుకు మంత్రి లోకేశ్ కష్టపడుతున్నారు. దేశంలోని రాష్ట్రాలన్నీ చంద్రబాబును మెచ్చుకుంటుంటే సొంత రాష్ట్రంలోనే మీ తప్పుడు ప్రచారం ఏంటి?' అంటూ ఎంపీ కలిశెట్టి వైసీపీని నిలదీశారు.

కల్తీ మద్యంపై పారదర్శక విచారణ: మంత్రి కొలుసు

» నిందితులు ఏ పార్టీ వారైనా కఠిన చర్యలకు సిద్ధం
» మద్యం కుంభకోణాలపై వైసీపీ అసత్య ప్రచారాలు
» రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారు: మంత్రి పార్థసారథి

విజయవాడ సిటీ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): కల్తీ మద్యం, మద్యం కుంభకోణంపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణ పారదర్శకంగా జరుగుతోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నిందితులు ఏ పార్టీ వారైనా సరే కఠిన చర్యలు తీసుకొనేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. మద్యం కుంభకోణంతో ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడంతో పాటు, కల్తీ మద్యంతో వారి ఆరోగ్యాన్ని వైసీపీ నాయకులు పాడు చేశారని విమర్శించారు. ఈ కుంభకోణాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించేందుకు వైసీపీ అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు కృషితో రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయని చెప్పారు. తమ హయాంలో ప్రజలకు ఎలాంటి మేలు చేయని వైసీపీ నాయకులు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని గంజాయి వనంగా మార్చేశారని ఆరోపించారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా వారి వైఖరిలో మార్పులేదన్నారు. నిష్పక్షపాతంగా విచారణ చేస్తున్న అధికారులను వైసీపీ నాయకులు భయపెడుతున్నారని, చట్టబద్ధంగా పని చేసేవారికి కూటమి ప్రభుత్వం నిత్యం అండగానే ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేశ్ కనుసన్నల్లోనే ములకలచెరువులో రెండేళ్లుగా కల్తీ మద్యం తయారు చేస్తున్నామని నిందితుడు జనార్దన్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కల్తీ మద్యం వ్యవహారంలో కొందరు టీడీపీ నాయకులు ఉన్నట్లు తేలిందని, వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు చెప్పారు. కల్తీ మద్యాన్ని కూకటి వేళ్లతో పెకలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, దీనిలో భాగంగానే బార్ కోడ్, హోలోగ్రామ్ వంటి వాటితో పాటు ఎవరైనా స్వయంగా తనిఖీ చేసుకునేందుకు యాప్‌ను రూపొందించామని వివరించారు. దీన్ని జగన్ పత్రిక వక్రీకరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నింగిలోకి కేఎల్ యూనివర్సిటీ ఉపగ్రహాలు

» మూడు శాటిలైట్ల ప్రయోగం విజయవంతం
» వీక్షించిన కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామ హాజరు


కాన్ శాట్ ప్రయోగంలో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, కోనేరు నిఖిల

తాడేపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఉపగ్రహాల ప్రయోగం విజయవంతమైంది. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి క్లియరెన్స్ వచ్చాక శనివారం ఉదయం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని క్యాంపస్ నుంచి మూడు ఉపగ్రహాలను నింగిలోకి పంపారు. వివిధ అంశాల్లో పరిశోధనలకుగాను యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు రూపొందించిన కేఎల్ శాట్ 2, కేఎల్ జాక్, కాన్ శాట్ ఉపగ్రహాలు రోదశిలోకి వెళ్లాయి. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, కేఎల్‌యూ వైస్ చైర్మన్ కోనేరు నిఖిల, వీసీ సారథివర్మ సమక్షంలో కేఎల్ జాక్ శాటిలైట్ రూపకర్త కేసీహెచ్ శ్రీకావ్య విద్యార్థులతో కలిసి ఈ ప్రయోగం చేపట్టారు. శాస్త్రీయ పరిశోధన, రియల్‌టైం సమాచారం, పర్యావరణ పర్యవేక్షణకు కేఎల్ శాట్ 2 ఉపగ్రహాన్ని తయారుచేశారు. బెంగళూరుకు చెందిన రెడ్‌వింగ్ సంస్థ సహకారంతో ఫ్లయిట్ మోడ్ డ్రోన్ సాయంతో దీనిని నింగిలోకి పంపారు. నిర్దేశిత కక్ష్యలోనికి వెళ్లిన తరువాత ఈ శాటిలైట్ 12 కిలోమీటర్ల ఎత్తులో నిర్దేశిత కక్ష్యలో ఒక గంటపాటు 60 కిలోమీటర్లు సమాంతరంగా ప్రయాణించి మళ్లీ లాంచ్‌పాడ్‌పై విజయవంతంగా దిగింది. అత్యంత తేలికగా క్రెడిట్ కార్డు సైజ్ పీకో బెలూన్ మోడల్‌లో కేఎల్ జాక్ ఉపగ్రహాన్ని విద్యార్థులు రూపొందించారు. ఇక కాన్ శాట్ ఉపగ్రహం ప్రధానంగా వాతావరణ మార్పులను, గాలి నాణ్యతను అధ్యయనం చేస్తుంది. ఈ ఉపగ్రహం ఈ నెల 27న ఉత్తరప్రదేశ్‌లో ఇన్‌స్పేస్, ఇస్రో, ఏఎస్ఐ సంయుక్తంగా నిర్వహించే పోటీల్లో పాల్గొనడానికి ఎంపికైంది. ఈ సందర్భంగా శ్రీనివాస వర్మ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ లక్ష్యంలో భాగంగా జరుగుతున్న పోటీలకు కాన్ శాట్ ఉపగ్రహం ఏపీ నుంచి ఎంపికైందని చెప్పారు. ఇది ఒక చరిత్రాత్మక ఘట్టమన్నారు. రఘురామ మాట్లాడుతూ, ఒకేసారి మూడు ఉపగ్రహాలను ప్రయోగించడం గొప్ప విషయమన్నారు. ప్రధాని మోదీ చొరవతో దేశంలో శాస్త్ర, సాంకేతిక రంగం అభివృద్ధి చెందుతోందని చెప్పారు. కేఎల్‌యూ వైస్ చైర్మన్ కోనేరు నిఖిలా కార్తికేయన్ మాట్లాడుతూ, రాకెట్ ప్రయోగం దిశగా కూడా అడుగులు వేస్తామని, ఉపగ్రహాల రూపకల్పనలో విద్యార్థుల కృషి అమోఘమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, వెంకట్రామ్, రాజశేఖరరావు, రిజిస్ట్రార్ సుబ్బారావు, ఆర్ అండ్ డీన్ డాక్టర్ బీటీపీ మాధవ్, అన్ని విభాగాల డీన్‌లు, డైరెక్టర్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

కోస్తాకు వాయుగుండం!

» 21న బంగాళాఖాతంలో అల్పపీడనం
» 23న వాయుగుండంగా మారే చాన్స్
» కోస్తాలో తీరం దాటొచ్చని ఐఎండీ అంచనా
» 22 నుంచి రాష్ట్రంలో భారీ వర్షాలు

విశాఖపట్నం/అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రానున్న ఐదారు రోజుల్లో కోస్తాకు వాయుగుండం ముప్పు పొంచి ఉంది. అలాగే, ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో శనివారం ఉపరితల ఆవర్తనం ఆవరించింది. దీని ప్రభావంతో ఈనెల 21వ తేదీన ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది పశ్చిమ వాయవ్యంగా పయనించే క్రమంలో వాయుగుండంగా బలపడనుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత రెండు రోజుల్లో కోస్తాంధ్ర దిశగా పయనించి దక్షిణ కోస్తా, ఉత్తర తమిళనాడు మధ్య తీరం దాటనుందని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో తుపాన్‌గా మారే అవకాశం ఉందని, సోమవారం నాటికి మరింత స్పష్టత వస్తుందని వివరించారు. దీని ప్రభావంతో ఈనెల 22 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా అనేకచోట్ల వర్షాలు కురుస్తాయని, పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీవర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. కాగా, శనివారం ఆగ్నేయ అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం సాయంత్రానికి తీవ్ర అల్పపీడనంగా బలపడింది. ఇది వచ్చే 36 గంటల్లో పశ్చిమ వాయవ్యంగా పయనించి వాయుగుండంగా బలపడుతుందని ఐఎండీతెలిపింది. బంగాళాఖాతం నుంచి వీస్తున్న తూర్పుగాలుల ప్రభావంతో శనివారం రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల పిడుగులు, ఉరుములతో వర్షాలు కురిశాయి. నెల్లూరు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం పడటంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల వర్షాలు, ఒకటిరెండుచోట్ల భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కాగా ఆదివారం శ్రీకాకుళం, విజయనగరం, కోనసీమ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడతాయని విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

'దంగల్' నటికి పెళ్లయింది



ఆమీర్‌ఖాన్ నటించిన 'దంగల్' చిత్రంలో ఆయన చిన్న కూతురుగా నటించిన జైరా వసీమ్ గుర్తుంది కదూ. తొలి సినిమాతో అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా జాతీయ స్థాయిలో ఉత్తమ సహాయ నటి అవార్డ్ సైతం పొందింది. ఆ తర్వాత మరో చిత్రం 'సీక్రెట్ సూపర్ స్టార్' లో జైరా నటించింది. మరికొన్ని సినిమాల్లో నటించాలనుకుంది కానీ మతపరమైన కారణాల వల్ల 2019 లోనే కెరీర్‌కు గుడ్‌బై చెప్పేసిన జైరా మళ్లీ ఇప్పుడు వార్తల్లోకి వచ్చింది. తనకి పెళ్లయిందని పేర్కొంటూ శుక్రవారం సోషల్ మీడియాలో పోస్టింగ్ పెట్టి, రెండు ఫొటోలు షేర్ చేసింది. అయితే తన భర్త వివరాలు మాత్రం ఆమె ఆ పోస్ట్‌లో పేర్కొనలేదు.

మళ్లీ బ్లాక్‌బస్టర్ ఇచ్చారు



కిరణ్ అబ్బవరం

'ఈ దీపావళికి నాకు మళ్లీ బ్లాక్ బస్టర్ ఇచ్చారు. 'కె-ర్యాంప్' చిత్రానికి మేము ఊహించినదానికంటే ప్రేక్షకుల నుంచి ఎక్కువ స్పందన వస్తోంది. మహిళా ప్రేక్షకుల సంఖ్య అధికంగా ఉంది. ఆట, ఆటకూ కలెక్షన్లు పెరుగుతున్నాయి. ఇప్పుడున్న పోటీలో ఇంత మంచి కలెక్షన్లు రావడం సాధారణ విషయం కాదు. పండక్కి మంచి వినోదంతో పాటు సందేశం, ఒక వైట్ మూవీలో ఉండాలని చేసిన ప్రయత్నమిది. 'కె-ర్యాంప్'తో మంచి సక్సెస్ ఇచ్చిన అందరికీ కృతజ్ఞతలు' అని అన్నారు కిరణ్ అబ్బవరం. ఆయన కథానాయకుడుగా జైన్స్ నాని తెరెక్కించిన చిత్రమిది. సినిమా శనివారం విడుదలైన సందర్భంగా చిత్రబృందం సక్సెస్ మీట్ ఏర్పాటు చేసింది. నిర్మాత రాజేశ్ దండా మాట్లాడుతూ 'ఈ సినిమాను కేవలం నవ్వించడం కోసమే తీశాం. ఇందులో లాజిక్ వెదక్కూడదు' అని చెప్పారు.


ప్రేక్షకుల ప్రేమ మరువలేనిది



ప్రదీప్ రంగనాథన్

"డ్యూడ్' సినిమాని ఇంతలా ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మీరందించిన ప్రేమ మర్చిపోలేనిది. 'డ్రాగన్' కంటే నాలుగు రెట్లు ఎక్కువ వసూళ్లు వస్తున్నాయని నిర్మాతలు చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. నాకు ఇంత మంచి సినిమాని ఇచ్చిన డైరెక్టర్ కీర్తికి, నన్ను నమ్మిన నిర్మాతలకు కృతజ్ఞతలు' అని అన్నారు హీరో ప్రదీప్ రంగనాథన్. ఆయన కథానాయకుడిగా, మమిత బైజు కథానాయికగా కీర్తీశ్వరన్ తెరకెక్కించిన చిత్రమిది. సినిమా ఇటీవలె విడుదలైన సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ 'సినిమా విడుదలైన మొదటి రోజే ప్రపంచ వ్యాప్తంగా రూ.22 కోట్లు వసూళ్లు చేసింది' అని చెప్పారు.

క్రిస్మస్‌కు విడుదల



ఆదిసాయికుమార్ కథానాయకుడిగా మార్మిక శక్తుల నేపథ్యంలో రూపొందుతున్న చిత్రం 'శంబాల'. షైనింగ్ పిక్చర్స్ బేనర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహీధర్‌రెడ్డి నిర్మిస్తున్నారు. యుగంధర్ ముని దర్శకుడు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై ఆసక్తిని పెంచాయి. ఇటీవలే చిత్రీకరణ పూర్తి చేశారు. ప్రస్తుతం నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. తాజాగా చిత్రబృందం విడుదల తేదీని ప్రకటించింది. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 25న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా శంబాల కథా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తూ విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. భారీ బడ్జెట్‌తో విజువల్ వండర్‌గా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం, పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులను అలరిస్తుందనే నమ్మకం ఉంది అని నిర్మాతలు చెప్పారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీచరణ్ పాకాల, సినిమాటోగ్రఫీ: ప్రవీణ్ కె బంగారి




తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యకుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ వెన్నుకు సంబంధించిన ఇబ్బంది వల్ల అస్వస్థతకు గురై, ఆపరేషన్ చేయించకున్నారు. తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్, నటుడు సుమన్, రామకృష్ణ గౌడ్ ఇంటికి వెళ్లి ఆయన్ని పరామర్శించారు. తన ఆరోగ్యం కుదుటపడిందనీ, ఇప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేవని ఆర్.కె. గౌడ్ వారికి చెప్పారు.

భారీ యాక్షన్ ఎంటర్టైనర్




ఇటీవలె విడుదలైన 'సు ఫ్రమ్ సో'తో విజయం అందుకున్న కన్నడ నటుడు రాజ్.బి.శెట్టి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం 'జుగారి క్రాస్'. గురుదత్త గనిగ స్వీయ దర్శకత్వంలో సినిమాను నిర్మిస్తున్నారు. ప్రముఖ రచయిత పూర్ణచంద్ర తపస్వి రాసిన 'జుగారి క్రాస్' నవల ఆధారంగా చిత్రం రూపొందుతోంది. తాజాగా ఈ సినిమాను ప్రకటించి, టైటిల్ ప్రోమోను విడుదల చేశారు మేకర్స్. అద్భుతమైన విజువల్స్, గగుర్పాటుకు గురిచేసే బీజీఎం ప్రధానాకర్షణగా నిలిచాయి. ఇదో భారీ యాక్షన్ ఎంటర్టైనర్ అని చిత్రయూనిట్ తెలిపింది. ఇప్పటికే ఈ చిత్ర దర్శకుడు గురుదత్త, హీరో రాజ్.బి.శెట్టి కలసి 'కరావళి' అనే చిత్రం చేస్తున్నారు.





నేడు నగరంలో దీపావళి సంబరాలు

హాజరుకానున్న సీఎం చంద్రబాబు



విజయవాడ సిటీ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : దీపావళి వేడుకలకు నగరం సిద్ధమవుతోంది. పున్నమి ఘాట్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించే వేడుకలకు సొసైటీ ఫర్ వైబ్రెంట్-విజయవాడ సన్నాహాలు చేస్తోంది. ఈ ఉత్సవాల్లో సీఎం చంద్రబాబు పాల్గొంటారని నిర్వాహకులు ప్రకటించారు. దసరా శరన్నవరాత్రుల్లో 11 రోజుల పాటు పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్ జరిగిన విషయం తెలిసిందే. ఇదే ఉత్సాహంతో దీపావళి వేడుకలు నిర్వహించనున్నారు. సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ ఉత్సవాల్లో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. బాణాసంచా పేలుళ్లతో ఒకరోజు ముందే దీపావళి సంబరాలు నిర్వహిస్తారు.



ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని పురస్కరించుకుని కూచిపూడి గ్రామంలోని శ్రీసిద్ధేంద్రయోగి కళావేదికపై శనివారం సాయంత్రం ప్రదర్శించిన పలు నాట్యాంశాలు ఆకట్టుకున్నాయి. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత వేదాంతం రాధేశ్యామ్ సూత్రధారిగా కొనసాగిన 'భామాకలాపం' నృత్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సత్యభామగా అక్షర దేవెళ్ల ఆకట్టుకున్నారు.
- ఆంధ్రజ్యోతి, కూచిపూడి

ఇంటిదొంగలు

వాణిజ్య పన్నుల శాఖలో సబార్డినేట్ల చిత్రాలు

సీవీటీ తనిఖీల సమాచారం ముందే లీక్

- కీలకంగా మారుతున్న కిందిస్థాయి సిబ్బంది
- డీలర్లు, ఆడిటర్లకు అప్పటికప్పుడు సమాచారం
- చేతికి చిక్కిన వాహనాలతో బేరసారాలు
- వసూలు రాయుళ్లకు అధికారుల అండదండలు

సీవీటీ.. చెకింగ్ వెహికల్ ట్యాక్స్. వాణిజ్య పన్నుల శాఖ విధినిర్వహణలో ఇదొక భాగం. వివిధ ప్రాంతాల నుంచి సరుకులతో వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసి బిల్లులు ఉన్నాయా, ప్రభుత్వానికి పన్నులు చెల్లించారా లేదా అనే విషయాన్ని పరిశీలించేది సీవీటీ. అత్యంత గోప్యంగా ఉండాల్సిన ఈ సమాచారం కార్యాలయం గేట్లు దాటుతోంది. ఎక్కడ తనిఖీలు జరుగుతాయో ఆ ప్రదేశం వివరాలన్నీ ముందే డీలర్లు, ఆడిటర్లకు చేరుతున్నాయి. ఇది ఇప్పుడు వాణిజ్య పన్నుల శాఖలో హాట్ టాపిక్‌గా మారింది. అధికారుల వద్ద ఉండే కిందిస్థాయి సిబ్బంది నుంచి ఈ సమాచారం లీకవుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి.



నగరంలోని వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ) : ఉమ్మడి కృష్ణాజిల్లాలో మొత్తం మూడు డివిజన్లు ఉన్నాయి. విజయవాడ-1 డివిజన్ పరిధిలో నంది గామ, ఇబ్రహీంపట్నం, గొల్లపూడి, పార్కురోడ్డు, ఇంద్రకీలాద్రి, భవానీ పురం సర్కిళ్లు ఉన్నాయి. విజయవాడ-2 డివిజన్‌లో సామారంగంచౌక్, కృష్ణలంక, బెంజిసర్కిల్, సూర్యారావుపేట, ఆటోనగర్, గాంధీనగర్ సర్కిళ్లు ఉన్నాయి. విజయవాడ-3 డివిజన్‌లో బందరు, గుడివాడ, రామవరప్పాడు, పెనమలూరు, పటమట సర్కిళ్లు ఉన్నాయి. మొత్తం ఉమ్మడి జిల్లాలో 17 సర్కిళ్లు ఉన్నాయి. ఇవికాకుండా ఒక్కో డివిజన్‌లో స్పెషల్ సర్కిల్ ఉంటుంది. వాటితో కలిపి మొత్తం 20 సర్కిళ్లు ఉన్నాయి. ఈ సర్కిళ్లలో పనిచేసే కిందిస్థాయి ఉద్యోగులు మొత్తం చక్రం తిప్పుతున్నారని తేలిపోయింది. ఇప్పటి వరకు సబార్డినేట్లపై వచ్చిన ఫిర్యాదులను కొట్టిపారేసిన అధికారులు ఇప్పుడు సమాధానం చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు. వన్‌టౌన్‌లోని పంజా సెంటర్‌లో ఓ ట్రాన్స్‌పోర్టు కార్యాలయం నుంచి లంచం తీసుకుంటూ గవర్నరుపేట సర్కిల్ అటెండర్ కొండపల్లి శ్రీనివాసరావు ఏసీబీకి చిక్కిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత వాణిజ్య పన్నుల శాఖలోని అధికారులు, వారి కింద పనిచేసే సిబ్బంది సిత్రాలు బయటకు వస్తున్నాయి.

వసూళ్లు ఇలా..

సర్కిళ్లలో అధికారులు నిత్యం సీవీటీ తనిఖీలు చేస్తుంటారు. ఈ తనిఖీల్లో డీసీటీవో, ఏసీటీవో, ఇన్‌స్పెక్టర్ ఉంటారు. వారితో పాటు వాహనాలను ఆపడానికి అటెండర్లు, వాచ్‌మెన్లను కొంతమంది ఉపయోగించుకుంటున్నారు. కొంతమంది అధికారులు వారి వాహనాలను నడిపే డ్రైవర్లను తనిఖీలకు నియమించుకుంటున్నారు. ఒకప్పుడు డివిజన్లలో సర్కిల్ అధికారులు తోచినప్పుడల్లా తనిఖీలకు వెళ్లేవారు. వైసీపీ హయాంలో ఈ విధానం మొత్తం మారిపోయింది. కమిషనర్ కార్యాలయం నుంచి తనిఖీలకు వెళ్లమని ఆదేశాలు వస్తేనే సర్కిళ్ల నుంచి అధికారులు రహదారులపైకి రావాలి. కమిషనర్ కార్యాలయం నుంచి ఎలాంటి ఆదేశాలు లేకుండా తనిఖీలకు వెళ్లినట్టు తెలిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటారు. సీవీటీ తనిఖీలకు సంబంధించి కమిషనర్ కార్యాలయం మిగతా 8లో..



ఈ దీపావళికి మట్టి దీపాలు మార్కెట్‌లో ఆకట్టుకుంటున్నాయి. సరికొత్త ఆకృతుల్లో చూడముచ్చటగా ఉంటున్న వీటిని కొనేందుకు వినియోగదారులు ఆసక్తి చూపిస్తున్నారు. ఆధునిక విద్యుత్ దీపాలను వెనక్కి నెట్టి ముందు వరుసలో నిలిచిన వీటి తయారీ కొత్తూరు తాడేపల్లిలో జరుగుతోంది.

నేడు దుర్గగుడిలో మహాలక్ష్మీ యాగం

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ధనత్రయోదశిని పురస్కరించుకుని శ్రీదుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానంలోని నూతన యాగశాలలో ఆదివారం ఉదయం 8 గంటలకు శ్రీమహాలక్ష్మీ యాగం నిర్వహించనున్నారు. ఉదయం 9.30 గంటలకు ఈవో శీనానాయక్, ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సిబ్బంది అమ్మవారికి గాజులు సమర్పిస్తారు. సోమవారం దీపావళి సందర్భంగా దుర్గమ్మ ప్రధాన ఆలయంలో ధనలక్ష్మీ పూజ, దీపాలంకరణ, బాణాసంచా కాల్చడం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. రాత్రి 7 గంటలకు కవాట బంధనం చేసి ఆలయాలను మూసేస్తారు. తిరిగి మంగళవారం వేకువజామున యథావిధిగా ఆలయాన్ని తెరుస్తారు.



పండుగ సందడి

దీపావళి పండుగను పురస్కరించుకుని నగరం కోలాహలంగా మారింది. వరుస సెలవులు రావడంతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. అటు పూలు, పండ్ల మార్కెట్లతో పాటు ఇటు బాణాసంచా దుకాణాలు కిక్కిరిసి కనిపించాయి. శనివారం ధన త్రయోదశి కూడా రావడంతో బంగారం దుకాణాల్లో వినియోగదారుల రద్దీ కనిపించింది.

బంగారం దొంగ అరెస్టు

రూ. 8 లక్షల విలువచేసే 64 గ్రాముల గోల్డ్ స్వాధీనం

వన్‌టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో దొంగతనాలు, చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న బూరగ గోపీనాథ్ అలియాస్ గోపీ (20)ని అరెస్టు చేసినట్లు విజయవాడ క్రైమ్ ఏడీసీపీ ఎం.రాజారావు తెలిపారు. ఈ వివరాలను ఆయన శనివారం విలేకరులకు తెలిపారు. ఈనెల 13న చుట్టుగుంట కాకానినగర్‌లో సత్య ఏజెన్సీ బిల్డింగ్ మెటీరియల్స్ నిర్వాహకురాలు బాడిత సత్యవతి వద్దకు ఓ వ్యక్తి వెళ్లి ఏసీ రిపేర్ చేస్తానని నమ్మించాడు. ఆమె షాపు పక్కన ఖాళీగా ఉన్న పోర్షన్‌ను తనకు అద్దెకు కావాలని అడిగి మళ్లీ వస్తానని వెళ్లిపోయాడు. ఆరోజు రాత్రి 7.30 గంటలకు సత్యవతి ఒంటరిగా ఉండటాన్ని గమనించి ఆమె వద్దకు వెళ్లాడు. షాపు షట్టర్ వేసి మెడలో ఉన్న బంగారం ఇవ్వకపోతే చంపుతానని బెదిరించాడు. దీంతో బాధితురాలు బంగారు గొలుసు ఇవ్వడంతో అక్కడి నుంచి మిగతా 8లో..



కేసు వివరాలు తెలియజేస్తున్న క్రైమ్ ఏడీసీపీ ఎం.రాజారావు

రైళ్లలో చోరీకి పాల్పడుతున్న ఐదుగురి అరెస్టు
• రూ.6లక్షల విలువ చేసే బంగారం స్వాధీనం
8
బ్రాండ్ ఒకటి.. లేబుల్ మరొకటి.!
• గన్నవరంలో బీరు కలకలం

టాస్క్ పూర్తిచేశాడు..!

బదిలీని వదిలించుకుని తిరిగి టాస్క్‌ఫోర్స్‌కు..

- కమిషనరేట్‌లో వివాదాస్పదంగా ముగ్గురు కానిస్టేబుళ్ల వ్యవహారం
- సిటీ టాస్క్‌ఫోర్స్ నుంచి బదిలీ చేసిన పోలీసు కమిషనర్
- జి.కొండూరు పేకాట కేసులో ఆరోపణలతో చర్యలు
- నాలుగు రోజుల క్రితం తిరిగి పోస్టింగ్ తెచ్చుకున్న ఓ కానిస్టేబుల్
- మరో ఇద్దరు కూడా వచ్చేందుకు తీవ్ర ప్రయత్నాలు
- ఈ ముగ్గురికి సహకరిస్తున్న అధికారులపై ఆరా

ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్‌లో పోస్టింగ్‌లు చిత్రవిచిత్రంగా జరుగుతున్నాయి. ఉన్నతాధికారుల ఆలోచనలు ఒకలా ఉంటే.. వాటిని అమలు చేయాల్సిన కిందిస్థాయి అధికారులు మరోలా ఉంటున్నారు. ఆరోపణలు, అభియోగాలు లేని వారికి స్థానాలు కేటాయించాలని అధికారులు భావిస్తుంటే, మరకలు అంటించుకున్న సిబ్బంది మాత్రం కిందిస్థాయి అధికారులను ప్రసన్నం చేసుకుని స్థానాలు సర్దుబాటు చేసుకుంటున్నారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనమే సీటీఎఫ్ (సిటీ టాస్క్‌ఫోర్స్) విభాగంలో తాజాగా జరిగిన పరిణామం.

(ఆంధ్రజ్యోతి-విజయవాడ) : పోలీసు కమిషనరేట్‌కు టాస్క్‌ఫోర్స్ విభాగం గుండె కాయ వంటిది. మొత్తం విభాగాలన్నింటిలో దీనికి అత్యంత ప్రాధాన్యం ఉంటుంది. సర్వీసు ట్రాక్ రికార్డు బాగున్న వారికే ఇందులో స్థానం కల్పిస్తారు. ఈ విభాగం పర్యవేక్షణ విజయవాడతో పాటు ఎన్టీఆర్ జిల్లా మొత్తం ఉంటుంది. పోలీసు కమిషనర్ ఆధీనంలో ఉంటుంది. నగరంలో కీలకమైన కేసుల దర్యాప్తు బాధ్యతలను ఈ విభాగానికే అధికారులు అప్పగిస్తారు.

ఒకరి తర్వాత ఒకరు

టాస్క్‌ఫోర్స్ పేరును ఉపయోగించుకుంటే ఎలాంటి మేలు జరుగుతుందో తెలుసుకున్న ఈ త్రిమూర్తులుకు దానిపై ప్రేమను ఏమాత్రం తగ్గించుకోలేదు. ఇక్కడి నుంచి మహిళా పీఎస్‌కు బదిలీ అయిన కానిస్టేబుల్ తిరిగి సీటీఎఫ్‌లో పోస్టింగ్ దక్కించుకున్నాడు. నాలుగు రోజుల క్రితమే మహిళా పీఎస్ నుంచి ఇక్కడికి వచ్చి రిపోర్టు చేశారు. ఒక అధికారి సహకారంతో ఆయన టాస్క్‌ఫోర్స్‌లో అడుగుపెట్టినట్టు తెలుస్తోంది. త్రిమూర్తుల్లో ఒకరికి మార్గంసుగమం కావడంతో మిగిలిన ఇద్దరూ అదే బాటలో వెళ్లడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ట్రాఫిక్‌లో ఉన్న కానిస్టేబుల్ సీటీఎఫ్‌కు రావడానికి ప్రయత్నాలు ముమ్మరం చేశాడు. ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని తనకు అనుకూలంగా ఉన్న వారితో మంతనాలు చేస్తున్నాడు. ఇతనికీ లైన్‌క్లియర్ అయిపోతే విజిలెన్స్‌లో ఉన్న కానిస్టేబుల్ కూడా ఇక్కడికి రావడానికి అడుగులు వేయాలని చూస్తున్నాడు. పోలీసు కమిషనర్‌కు కొంతమంది అధికారులు అసలు విషయం చెప్పకుండా ఆయన బిజీగా ఉన్న సమయాల్లో బదిలీ ఉత్తర్వులపై సంతకాలు చేయించుకుంటున్నారన్న ప్రచారం కమిషనరేట్‌లో జరుగుతోంది.



ఆ ముగ్గురు బదిలీ

కొద్దినెలల క్రితం జి.కొండూరులో జరిగిన పేకాట శిబిరంపై దాడిచేసి పట్టుకోవడానికి ఒక బృందం అక్కడికి వెళ్లింది. ఆ సమయంలో ఈ బృందం వ్యవహరించిన తీరుపై భారీగా ఆరోపణలు వచ్చాయి. పేకాట శిబిరం నిర్వహణకు సంబంధించి అసలు సూత్రధారిని తప్పించారన్నది ప్రధాన ఆరోపణ. పేకాటరాయుళ్ల నుంచి స్వాధీనం చేసుకున్న మొత్తానికి, జి.కొండూరు పోలీసులకు అప్పగించిన మొత్తానికి మిగతా 6లో..

జియో డిటెక్ అసెట్‌తో కచ్చితమైన మ్యాప్‌లు
» 1910 నాటి స్టాండర్డ్ బెంచ్ మార్క్ పునరుద్ధరణ శిలాఫలకం ఆవిష్కరణలో కలెక్టర్
8



అన్నప్రసాదంలో నాణ్యత తప్పనిసరి
• ఈవో శీనానాయక్

మట్టి దివ్వెలు



ఆంధ్రజ్యోతి, విజయవాడ రూరల్: దీపావళి పండుగలో బాణా సంచాకు ఎంత ప్రాముఖ్యత ఉందో మట్టి దీపాలకు అంతే ప్రాధాన్యత ఉంది. పండుగ నాడు ఇల్లంతా దీపాలతో అలంకరిస్తే వచ్చే కళను లక్ష్మీకళగా భావిస్తుంటారు. ముఖ్యంగా మహిళలు ఇంటి గుమ్మాల ముందు, ఆరు బయట దీపాలు పెట్టి మురిసిపోతుంటారు. దీపాలతో ఇంటికి వచ్చే కళ కోసం మహిళలు పడే తాపత్రయం అంతా ఇంతా కాదు. గతంలో సాధారణ మట్టి ప్రమిదలలో నూనె వేసి, ఒత్తులు పెట్టి దీపాలను సిద్ధం చేసేవారు. కాలక్రమేణా ఆధునీకత పుణ్యమాని చాలా ఇళ్లలో విద్యుత్ దీపాలు రావడంతో మట్టి దీపా ల వినియోగం దాదాపుగా తగ్గిపోయింది. ఈ పరిస్థితుల్లో ఆధునిక విద్యుత్ దీపాలను తల దన్నేలా నేడు మట్టి దీపాలు మళ్లీ జీవం పోసు కున్నాయి. ఆధునికతను సంతరించుకుని విద్యు త్ దీపాలను వెనక్కి నెట్టి వివిధ ఆకృతుల్లో మళ్లీ ముందు వరుసలోకి వచ్చేశాయి. విజయవాడ నగరానికి సమీపంలోని కొత్తూరు తాడేపల్లి గ్రామం మోడల్ మట్టి ప్రమిదలకు కేరాఫ్‌గా మారింది. నగరంలోని పలు ప్రాంతాల్లో నేడు అందుబాటులోకి వచ్చాయి.



- మళ్లీ జీవం పోసుకున్న మట్టి దీపాలు
- సరికొత్త ఆకృతుల్లో మార్కెట్‌లోకి..







రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ మల్లిఖార్జునరావు దంపతులకు దుర్గమ్మ చిత్రపటం అందచేస్తున్న ఈవో శీనానాయక్

దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మల్లిఖార్జునరావు దంపతులు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న దుర్గగుడిలో కనకదుర్గమ్మను శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టీ మల్లిఖార్జునరావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఈవో శీనానాయక్, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేద ఆశీర్వచన మండపంలో అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఈవో వారికి దుర్గమ్మ చిత్రపటం, లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

దుర్గమ్మకు బంగారు లక్ష్మీకాసుల హారం కానుక



దాతకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న ఏఈవో

దుర్గగుడిలో కనకదుర్గమ్మకు తెలంగాణ రాష్ట్రం వరంగల్‌కు చెందిన జీ రామకృష్ణ దంపతులు శనివారం అధికారులు, అర్చకులను కలిసి సుమారు రూ. 4 లక్షల విలువైన 34 గ్రాముల బంగారు లక్ష్మీ కాసుల హారం కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు రామకృష్ణ కుటుంబ సభ్యులకు అమ్మవారి దర్శనం కల్పించగా, వేద పండితులు వేద ఆశీస్సులు అందజేశారు. అనంతరం ఏఈవో బీ వెంకట రెడ్డి రామకృష్ణకు దుర్గమ్మ చిత్రపటం, కానుక రశీదును అందజేశారు.

బ్రాండ్ ఒకటి.. లేబుల్ మరొకటి.!

- గన్నవరంలో బీరు కలకలం



విజయవాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత బీరు, మద్యానికి సంబంధించిన విషయాల్లో తేడాలు వివాదాస్పదమవుతున్నాయి. తాజాగా గన్నవరం లో ఓ వైన్స్ షాపు వద్ద బీరు సీసాపై ఒక బ్రాండ్, లేబుల్ మరో బ్రాండ్ ఉండడం వివాదాస్పదమైంది. గన్నవరంలోని యాపిల్ వైన్స్‌లో శుక్రవారం రాత్రి కొంతమంది యువకులు కింగ్‌ఫిషర్ బీర్ కొనుగోలు చేశారు. వారు తీసుకున్న సీసాపై కింగ్ ఫిషర్ అని ముద్రణ ఉన్నప్పటికీ లేబుల్ మాత్రం కల్యాణి అని ఉంది. దీనితో యువకులు గొడవ చేశారు. తాము కింగ్‌ఫిషర్ బీరు కొనుగో లు చేస్తే కల్యాణి బ్రాండ్ బీరు ఇచ్చారని ఆందోళన చేశారు. సమాచా రం తెలుసుకున్న ఎక్సైజ్ పోలీసులు అక్కడికి చేరుకుని ఉన్నతాధికారులకు వాటి వివరాలను పంపించారు. కల్యాణి బీరును తయారుచేసే డిస్టలరీ శ్రీకాకుళం జిల్లాలో ఉంది. ఈ కంపెనీ కింగ్ ఫిషర్‌కు సంబంధించిన బీరు సీసాలను రీ సైక్లింగ్ చేస్తుంది. దీంతో కింగ్‌ఫిషర్ అని ముద్రణ ఉన్న సీసాల్లో కల్యాణి బీరు నింపి డిపోలకు పంపుతున్నారు. ఈవిషయాన్ని నిడమానూరు డిపో మేనేజర్ గన్నవరం ఎక్సైజ్ సిబ్బందికి తెలిపారు. పోలీసులు వివరించి చెప్పడంతో యువకులు శాంతించారు.



నిందితుల వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌లు

రైళ్లలో చోరీకి పాల్పడుతున్న ఐదుగురి అరెస్టు

రైల్వేస్టేషన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో ప్రయాణికుల వద్ద విలువైన వస్తువులు చోరీకి పాల్పడుతున్న వేర్వేరు కేసుల్లో ఐదుగురు నిందితులను రైల్వే పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులు వారి నుంచి రూ.6.10 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల విజయవాడకు వచ్చే పలు రైళ్లలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. బాధితుల ఫిర్యాదుల మేరకు రైల్వే పోలీసులు కేసులు నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జీఆర్‌పీ సీఐ జేవీ రమణ, ఆర్‌పీఎఫ్ ఎస్‌ఐ ఆలీ, తమ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి స్టేషన్ ప్రాంగణంలోని సీసీ ఫుటేజీలను పరిశీలించారు. రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తులను పోలీసులు గుర్తించారు. శనివారం రైల్వే మినీ స్టేడియం బస్టాప్ వద్ద నలుగురు నిందితులు, 9వ నెంబరు ప్లాట్‌ఫారం వద్ద మరో నిందితుడు అనుమానాస్పదంగా తిరుగుతున్నారని సమాచారం తెలుసుకుని పోలీసులు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని విచారించారు. చిత్తూరు జిల్లా, నగరి మండలం, ఓజీ కుప్పంకు చెందిన గోగుల జానా నరసింహులు (55), పసుపులేటి సులోచన (61), పసుపులేటి బాబు (67), కే జనార్ధన్ (60) వద్ద సుమారు రూ.5లక్షల విలువైన బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్‌లు, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. 9వ నెంబరు ప్లాట్ ఫారం వద్ద అదుపులోకి తీసుకున్న ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రావూరి నాగరాజు (25) వద్ద రూ.1.10లక్షల విలువైన బంగారు చైన్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వారిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ప్రతి శనివారం సైకిల్ ఉపయోగిద్దాం

- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర సైకిల్ ర్యాలీలో కృష్ణా మిల్క్ యూనియన్ సభ్యుల స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ
- ఫ్యాక్టరీ నుంచి సీతమ్మ వారి పాదాల వరకు ర్యాలీ
- కార్పొరేషన్ ఎదురు స్థలంలో చెత్త క్లీన్



పీఎంసీ ఎదురుగా పరిసరాలను శుభ్రం చేస్తున్న యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పాలక వర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది

చిట్టినగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా శనివారం చిట్టినగర్ కృష్ణా మిల్క్ యూనియన్‌లో స్వచ్ఛ వాయు ప్రతిజ్ఞ, సైకిల్ ర్యాలీ, వ్యర్థాల తొలగింపు, పరిశుభ్రత నిర్వహించారు. సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ప్రతి నెల 3వ శనివారం నిర్వహించబడే స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా స్వచ్ఛాంధ్ర-శుభ్రమైన వాయు ప్రతిజ్ఞను యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు, పాలకవర్గ సభ్యులు, సమితి అధికారులు, సిబ్బందితో కలిసి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ చలసాని ఆంజనేయులు మాట్లాడుతూ శుభ్రమైన వాయువు మన ఆరోగ్యానికి, పర్యావరణానికి, భవిష్యత్తుతరాలకు అవసరమన్నారు. పర్యావరణహితమైన రవాణా మార్గాలను ప్రోత్సహించడం సమాజహితం కోసం తీసుకున్న ఒక మంచి అడుగని అన్నారు. పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటేందుకు చిట్టినగర్ ఫ్యాక్టరీ ఆవరణ నుంచి సీతమ్మ వారి పాదాల వరకు చైర్మన్ చలసాని ఆంజనేయులు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సీతమ్మ వారి పాదాల పరిసర ప్రాంతాల్లో చెత్త, వ్యర్థాల తొలగింపు, పరిశుభ్రత చేపట్టారు. సీఎం చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా కలిసికట్టుగా స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, శుద్ధమైన ఏపీ నిర్మాణంలో భాగస్వాములం కావాలని పిలుపునిచ్చారు. అన్ని పాలసేకరణ కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లు పార్లర్లలోనూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్యే కార్యాలయ ప్రధాన కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్, కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ సభ్యులు బొట్టు రామచంద్రరావు, నెక్కళపు వాణిశ్రీ, నెలకుదిటి నాగేశ్వరరావు, ఇంజం రామారావు, సమితి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జియో డిటెక్ అసెట్‌తో కచ్చితమైన మ్యాప్‌లు

- స్టాండర్డ్ బెంచ్ మార్కులను సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షించడం అభినందనీయం
- రాష్ట్రంలో పునరుద్ధరించిన తొలి ఎస్‌బీఎంగా కలెక్టరేట్‌లోని 1910 నాటి జియోడెటిక్ అసెట్: కలెక్టర్ లక్ష్మీశ



కలెక్టరేట్‌లోని 1910 నాటి జియోడెటిక్ అసెట్

కలెక్టరేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పటాల (మ్యాపుల) తయారీకి, సర్వేకు అత్యంత కీలకమైన స్టాండర్డ్ బెంచ్ మార్కులను సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షించడం అభినందనీయమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కలెక్టరేట్‌లోని 1910 నాటి స్టాండర్డ్ బెంచ్ మార్క్ పునరుద్ధరణ శిలాఫలకాన్ని సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడాతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మీశ మాట్లాడుతూ రాష్ట్రంలో స్టాండర్డ్ బెంచ్ మార్కులు (ఎస్‌బీఎం) 89, బెంచ్ మార్కులు (బీఎం) వేయికి పైగా ఉన్నాయని, కలెక్టరేట్‌లోని 1910 నాటి స్టాండర్డ్ బెంచ్ మార్కును సర్వే ఆఫ్ ఇండియా మొట్టమొదటిగా పునరుద్ధరించిందన్నారు. ఈ బెంచ్ మార్కుల సహాయంతో అత్యంత కచ్చితత్వంతో (పొజిషన్) స్థానాన్ని చెప్పవచ్చన్నారు. సర్వేకు, మ్యాపుల రూపకల్పనకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి, శాస్త్ర పరిశోధనకు ఈ బెంచ్ మార్కులు దోహదం చేస్తాయని, విపత్తు నిర్వహణలో వీటి పాత్ర కీలకమన్నారు. మైదాన ప్రాంతాల్లోని బెంచ్ మార్కులేకాక ఎత్తయిన కొండలపై గల బెంచ్ మార్కులను కూడా సర్వే ఆఫ్ ఇండియా పరిరక్షిస్తుండటం అభినందయనీయమన్నారు. సర్వే ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల డైరెక్టర్ బీసీ పరిడ మాట్లాడుతూ జియోడెటిక్ రిజిస్టర్‌ను రూపొందిస్తున్నామని, ఎన్టీఆర్ జిల్లాలోని బెంచ్ మార్కుల సమాచారంతో కూడిన ఈ రిజిస్టర్‌ను త్వరలో జిల్లా యంత్రాగానికి అందచేస్తామన్నారు. సర్వేకు, మ్యాపులకు కీలకమైన ఈ బెంచ్ మార్కులు బ్రిటీష్ హయాంలో ఏర్పాటు చేశారని వీటిని పునరుద్ధరిస్తున్నామన్నారు. దీనికై మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డీఎస్‌ఎల్‌వో వై మోహన్‌రావు, సర్వే ఇనస్పెక్టర్ ఏ జగన్మోహన్, సర్వే ఆఫ్ ఇండియా ఆఫీసర్లు సమీరుద్దీన్ ఖాన్, పీ నిత్యానందం పాల్గొన్నారు.

అయ్యప్ప మాలతో ఉన్న విద్యార్థులను అనుమతించని స్కూల్ యాజమాన్యం

- స్కూల్ వద్ద వీహెచ్‌పీ శ్రేణుల హడావుడి

విద్యాధరపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక విద్యాధరపురానికి చెందిన ఇద్దరు సోదరులు బెజవాడ రాజారావు హైస్కూల్‌లో 5, 7వ తరగతి చదువుతున్నారు. శుక్రవారం వారు తల్లితో కలిసి అయ్యప్పమాలలో స్కూల్‌కు వెళ్లారు. స్కూల్ యాజమాన్యం క్లాస్లుకు అనుమతించకపోవడంతో వెళ్లిపోయింది. శనివారం ఉదయం విద్యార్థుల తండ్రి స్కూల్ నిర్వాహకులు బెజవాడ రాజారావుకు ఫోన్‌చేసి తమ పిల్లలను దీక్షామాలలో ఎందుకు అనుమతించరంటూ ప్రశ్నించటంతో నిబంధనల మేరకే పిల్లలను అనుమతిస్తామన్నారు. 10 నిమిషాల తరువాత విద్యార్థుల తల్లిదండ్రులు సుమారు 50 మంది వీహెచ్‌పీ శ్రేణులు, అయ్యప్పస్వామి దీక్షాదారులను వెంట బెట్టుకుని స్కూల్ వారితో గొడవ పడ్డారు. కొందరు వీహెచ్‌పీ శ్రేణులు పాఠశాల మొదటి అంతస్తులోని క్లాస్‌లోకి వెళ్లి పిల్లలను బయటకు పంపించే ప్రయత్నం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారటంతో భవానీపురం సీఐ ఉమామహేశ్వరరావు సిబ్బందితో వచ్చి వివరాలు తెలుసుకున్నారు. ఈ విషయం డీఈవోకు తెలియపరచి ఆయన ఆదేశాలతో చర్యలు తీసుకుంటానన్నారు.

సందేశాత్మక చిత్రం 'రోషాగ్ని': రాజావీర్

గాంధీనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): 'రోషాగ్ని' సందేశాత్మక చిత్రమని దర్శక, నిర్మాత రాజావీర తెలిపారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. చిన్నప్పటి నుంచి కరాటేలో శిక్షణ పొంది తమిళ, కన్నడ ఇండస్ట్రీలో ఫైట్ మాస్టార్‌గా సుమారు 1000 చిత్రాలకు పని చేశానన్నారు. రోషాగ్ని చిత్రాన్ని నవంబర్ 9న శైలజా థియేటర్‌లో విడుదల చేయనున్నట్టు తెలిపారు. ఇప్పటికే కన్నడ భాషలో విడుదలై మంచి విజయాన్ని సాధించామన్నారు. ఆడపిల్లలకు రక్షణ కరువైన ప్రస్తుత పరిస్థితుల్లో తమను తాము కాపాడుకునేలా ఈ చిత్రాన్ని రూపొందించడం జరిగిందన్నారు. తెలుగువాడినైన తనను మహిళా ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

అన్నప్రసాదంలో నాణ్యత తప్పనిసరి

- ఈవో శీనానాయక్



అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులను నాణ్యత గురించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో భక్తులకు వడ్డించే అన్నప్రసాదంలో నాణ్యత తప్పనిసరిగా ఉండాలని ఈవో వీకే శీనానాయక్ అన్నారు. అమ్మవారి సన్నిధిలో భక్తులకు ఏర్పాటు చేసిన సదుపాయాలపై శనివారం ఆయన మహామండపం 7వ అంతస్తు నుంచి మెట్లమార్గంలో అన్న ప్రసాదశాల వద్దకు చేరుకొని, క్యూలో భక్తులతో మాట్లాడి ఎంత సమయం నుంచి అన్న ప్రసాదం కోసం వేచి ఉన్నారో తెలుసుకున్నారు. దర్శనానికి ఎంత సమయం పట్టిందని ఆరా తీశారు. దర్శనం త్వరగా అయిందని, అన్నదానం క్యూలోకి ఇప్పుడే వచ్చామని భక్తులు తెలిపారు. భోజనం చేస్తున్న భక్తులతో మాట్లాడి సంతృప్త స్థాయి తెలుసుకున్నారు. అమ్మవారి అన్న ప్రసాదం బాగా ఏర్పాటు చేస్తున్నారని భక్తులు పేర్కొన్నారు. అనంతరం భక్తులతో కలిసి ఈవో శీనానాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బీ రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ సీహెచ్ రంగారావు అన్నప్రసాదం స్వీకరించారు. ప్రతి రోజు అన్నప్రసాదం విభాగం ఏఈవో, సూపరింటెండెంట్‌లు భక్తులతో కలిసి భోజనం చేయాలని, పదార్థాల రుచి గురించి భోజనాలు పూర్తయ్యేలోపు నివేదిక ఇవ్వాలని, భక్తులకు సరిపడినంత ఆహారం ఏర్పాటు చేయాలని, ఓం శ్రీ కనక దుర్గాయ నమహ స్తోత్రం ఛాంటింగ్ నిరంతరం అన్న ప్రసాదశాలలో వినిపించేలా చర్యలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు. అనంతరం మెట్ల నుంచి మహా మండపం కిందకు చేరుకొని వినియోగంలో లేని సామగ్రి తీసివేయాలని, లిఫ్ట్ ప్రాంతంలో మరిన్ని బెంచీలు భక్తులకు ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. ఆలయంలో ఆధ్యాత్మికత పెంపొందేలా చర్యలు తీసుకోవాలని, శ్లోకాలు, భక్తి సూత్రాల బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు.

టాస్క్ పూర్తిచేశాడు..!

(5వ పేజీ తరువాయి)

మధ్య వ్యత్యాసం కూడా కనిపించింది. ఈ వ్యవహారాన్ని మొత్తం ముగ్గురు కానిస్టేబుళ్లు చక్కబెట్టారు. పేకాట విషయం, అక్కడ జరిగిన తతంగం మొత్తం బయటకు రావడంతో ఈ ముగ్గురు గుమ్మడికాయ దొంగ అంటే భుజాలు తడుముకున్నారు. నాడు టాస్క్‌ఫోర్స్‌కు ఏడీసీపీగా పనిచేసిన అరిటాకుల శ్రీనివాసరావును వెంటబెట్టుకుని పోలీసు కమిషనర్ కార్యాలయానికి వెళ్లారు. తాము ఏ తప్పూ చేయకుండా బురద జల్లుతున్నారని అతి వినయాన్ని ప్రదర్శించారు. అప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోని పోలీసు కమిషనర్ తర్వాత విచారణ చేయించారు. ఈ ముగ్గురూ పేకాట శిబిరం వద్ద ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించారన్న వాస్తవాలు తెలిశాయి. దీంతో ఉన్నట్టుండి టాస్క్‌ఫోర్స్ నుంచి ఈ ముగ్గురిని తలో విభాగానికి బదిలీ చేశారు. ఒక కానిస్టేబుల్‌ను మహిళా పోలీస్ స్టేషన్‌కు, మరో కానిస్టేబుల్‌ను ట్రాఫిక్‌కు, ఇంకో కానిస్టేబుల్‌ను సీసీఎస్‌కు బదిలీ చేశారు. ఈ బదిలీని నిలుపుదల చేసుకోవడానికి త్రిమూర్తులు అనేక ప్రయత్నాలు చేశారు. అయినా చివరికి బదిలీ వేటు తప్పలేదు.

బంగారం దొంగ అరెస్టు

(7వ పేజీ తరువాయి)

పరారయ్యాడు. ఈ ఘటనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆమె నివాసం సమీపంలో ఉన్న సీసీ కెమెరాలు, ఇతర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. నగరంలోని లెనిన్ నగర్‌లో ఉంటున్న బూరగ గోపీనాథ్‌గా నిర్ధారించారు. నిందితుడు గవర్నరుపేట రాజగోపాలాచారి వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్నాడని సమాచారం తెలుసుకున్న క్రైమ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేశారు. రూ.8,32,000 విలువ చేసే 64 గ్రాముల బంగారు ఆభరణాలను, దొంగతనాలకు ఉపయోగించే చిన్న చాకును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

ఇంటిదొంగలు

(7వ పేజీ తరువాయి)

నుంచి డివిజన్ల పరిధిలో సర్కిళ్లకు ఆదేశాలు వస్తున్నాయి. ఒక సర్కిల్ పరిధిలో జరిగే తనిఖీలకు మరో సర్కిల్ అధికారులను రంగంలోకి దింపుతున్నారు. ఈ సీటీటీ తనిఖీల సమాచారం వాహనాల్లో సరుకులను పంపే సంస్థల అధినేతలకు చేరుతోంది. కొన్నిచోట్ల మాత్రం తనిఖీల సమయంలో లోపాలను గుర్తించిన అధికారులు వెంటనే బేరాలు మొదలుపెడుతున్నారు. ఈ లావాదేవీల్లో గుమస్తాలు, అటెండర్లు, వాచమెన్లు, డ్రైవర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. సీటీటీల్లో జరుగుతున్న వ్యవహారాలు ఉన్నతాధికారుల దృష్టికి చేరడంతో జిల్లాలోని అధికారులకు క్లాస్ తీసుకున్నారు.

అధికారులు, సిబ్బంది సత్సంబంధాలు

బిల్లులో లోపాలను గుర్తించి డబ్బు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు సీన్‌లో కనిపించకుండా కిందిస్థాయి సిబ్బందితో వ్యవహారాలు చక్కబెట్టిస్తున్నారు. సిబ్బంది వసూళ్లు చేసి అధికారులకు వాటాలు ఇవ్వడంతో వారిపై ఈగ వాలకుండా కాపాడుకుంటున్నారు. అధికారులకు కిందిస్థాయి సిబ్బందికి సంబంధాలు బలంగా ఉండటానికి కారణం ఇదేనని తెలుస్తోంది. తాజా ఘటనతో అయినా వాణిజ్య పన్నుల శాఖలో మార్పు వస్తుందా అని వ్యాపార వర్గాల్లో చర్చ నడుస్తోంది.

కవి కొల్లూరికి ఘనంగా నివాళి

విజయవాడ కల్చరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ కవి, ఎక్స్‌రే సాహిత్యసేవా సంస్థ వ్యవస్థాపకుడు, మినీ కవితా సారథి కొల్లూరి అక్టోబరు 16న గుండెపోటుతో కన్నుమూశారు. వయస్సు 72 ఏళ్లు. భార్య, కుమార్తె ఉన్నారు. తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రిలో కాలికి చికిత్స నిమిత్తం 15 రోజుల క్రితం చేరిన ఆయన కిడ్నీ సమస్యలతో డయాలసిస్ తీసుకొంటూ గురువారం రాత్రి గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. ఆంధ్రబ్యాంకు అధికారిగా జీవితం ఆరంభించిన కొల్లూరి అమలాపురంలో వంశపారంపర్య కొల్లూరి సత్రం నిర్వహించేవారు. ప్రముఖ సినీ దర్శక, రచయిత విజయబాపినీడు తెచ్చిన చిరంజీవి పత్రికకు సంపాదక సారథ్యం వహించేందుకు ఆంధ్రబ్యాంకు ఉద్యోగం వదిలిపెట్టి మద్రాసు వెళ్లారు. 1993లో విజయవాడకు చేరుకొని బావమరిది సాయంతో కొంతకాలం అంజలి వారపత్రిక నడిపారు. అంతకుముందే ఎక్స్‌రే పేరుతో అచ్చంగా కవిత్వం కోసం ఓ పత్రిక నడిపారు. మహాకవి శ్రీశ్రీ కూడా మినీ కవిత్వానికి వేదికగా నిలిచిన ఆ పత్రికకు చందా మొత్తాన్ని మనియార్డర్ చేశారు. మినీ కవితా సారథిగా పేరు గడించారు. సాంస్కృతిక రాజధానిగా పేరొందిన విజయవాడలో 90వ దశకంలో ఉన్నపళంగా స్తబ్ధత ఆవరించగానే ఎక్స్‌రే పేరుతో సాహిత్య సేవా సంస్థను ఏర్పాటు చేసి నెలనెలా వెన్నెలతో పాటు మరెన్నో చేపడుతూ సాహిత్య వాతావరణం ఉట్టిపడేలా చేశారు. సినారెను విజయవాడలో ఆంజనేయ విలాస్ హోటల్‌పై సభా కార్యక్రమానికి విజయవాడకు రప్పించారు. దిగంబర కవులు నిఖిలేశ్వర్, జ్వాలాముఖి, నగ్నమునితో పాటు ఇంకా కె.శివారెడ్డి వగైరా ప్రముఖ తెలుగు కవులతో మాంటిస్సోరి కళాశాలలో 24 గంటల కవి సమ్మేళనం నిర్వహించారు. కొల్లూరి, ఏటా పది ఉత్తమ కవితలకు ఎక్స్‌రే అవార్డులు ఇస్తూ వస్తున్నారు. అది చాలదన్నట్లు కొంతకాలం హరికథా వారోత్సవాలు నిర్వహించారు. మదర్‌థెరిసా పేరుతో లెక్కలేనంత మందిని సత్కరించారు. కమ్యూనిస్టుల కంచుకోట బెజవాడలో మహాకవి శ్రీశ్రీకి విగ్రహం లేకపోవడం చిన్నతనంగా, అవమానంగా భావించి తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో మహాకవి శ్రీశ్రీ విగ్రహ ఏర్పాటుతో పాటు 2010లో శ్రీశ్రీ శత జయంతి మహాసభలు ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ విజయవాడ అంజలి చార్టర్ అధ్యక్షుడిగా సేవలందించారు. వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్‌గా చేశారు. విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యవర్గ సభ్యుడిగా చురుగ్గా వ్యవహరించారు. కొల్లూరి ఆకస్మిక మృతి పట్ల పలువురు నగర ప్రముఖులు, కవులు, రచయితలు, పుస్తక ప్రచురణకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	137,146, 157
చికెన్ విత్ స్కిన్	264
చికెన్ స్కిన్‌లెస్	274

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 560

చిన్నారుల అభిరుచికి అనుగుణంగా దీపావళి వేడుకలు



విజయవాడ సిటీ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): నగరంలోని పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్(పీయూఆర్ఈ) కార్యాలయంలో శనివారం దీపావళి వేడుకలు జరిగాయి. అనాథ శరణాలయంలోని 40మంది చిన్నారులతో కలిసి ప్యూర్ ప్రతినిధులు ఈ వేడుకలు జరిపారు. చిన్నారుల అభిరుచికి అనుగుణంగా దీపాలను వెలిగించి వారికి ఇష్టమైన టపాసులను అందించారు. ప్యూర్ ప్రతినిధులు షైల, సన్మిశ్రీ, అంకరాజు, గోపి, దేవిశ్రీ, స్నేహలత, భావన, తేజస్వి, సరిక పాల్గొన్నారు.



సాసా కార్యక్రమంలో పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ ఏ.వీ.రావు, సిబ్బంది

జీజీహెచ్‌లో వాయు కాలుష్యంపై అవగాహన

విజయవాడ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో శనివారం సాసా (ఎస్ఏఎస్ఏ) కార్యక్రమం నిర్వహించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ ఏ.వెంకటేశ్వరరావు పాల్గొని నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులకు వాయు కాలుష్యంపై అవగాహన కల్పించారు. వాయు కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వాటి నివారణ చర్యలు గురించి వివరించారు. వాతావరణం, కాలుష్యం, ఆరోగ్యానికి మధ్య ఉన్న సంబంధాన్ని వివరిస్తూ, ప్రతి ఒక్కరూ సుస్థిర వాతావరణం కోసం బాధ్యత వహించాలని పేర్కొన్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులు, అధ్యాపకులు, శానిటేషన్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పల్మనాలజీ హెచ్‌వోడీ డాక్టర్ సుధీనా, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక ధైర్యంతో ఉండాలి

పాతరాజరాజేశ్వరి పేట: ప్రతి ఒక్కరూ మానసిక ధైర్యం కలిగి ఉంటేనే ఆరోగ్యంగా ఉండగలుగుతామని జిల్లా అడిషనల్ మెడికల్ ఆఫీసర్, ఎన్టీఆర్ జిల్లా లెప్రసీ ఆఫీసర్ డాక్టర్ బి.భానునాయక్ అన్నారు. నవజీవన్ బాలభవన్ విజయవాడ ఆధ్వర్యంలో శనివారం పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాసకేంద్రంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ బాధిత కుటుంబాలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఏడీ ఫాదర్ తంబీ జోసఫ్, ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ పాల్గొన్నారు.

కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన గాలిని అందిస్తాం

మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



స్వచ్ఛాంధ్ర ర్యాలీలో పాల్గొన్న మంత్రి నారాయణ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, తదితరులు

భారతీనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కాలుష్యాన్ని తగ్గించి ప్రతి ఒక్కరికీ స్వచ్ఛమైన గాలిని అందించి జీవన ప్రమాణాలను పెంచడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తూర్పునియోజకవర్గంలోని 13వ డివిజన్ ఆర్టీసీ కాలనీ రామాలయం ప్రాంతంతో స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్‌ను స్ఫూర్తిగా తీసుకొని సీఎం చంద్రబాబు ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని విజయవంతం చేయాలని కోరారు. కాలుష్యం వల్ల ఊపిరితిత్తులకు వ్యాధితో ప్రతి ఏటా 80లక్షల మంది చనిపోతున్నారన్నారు. కాలుష్యాన్ని తగ్గించడానికి మొక్కలు నాటాలని, పరిశుభ్రత పాటించాలన్నారు. సీఎన్‌జీతో పాటుగా సోలార్, విండ్ పవర్‌ను ఉపయోగించాలని అన్నారు. ప్రభుత్వం సూర్యఘర్ పథకాన్ని ప్రోత్సహిస్తుందని మంత్రి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాయితీలు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ కాలనీ వాసులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. సూర్యఘర్ పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ ప్యానల్స్‌ను అమర్చుకోవాలన్నారు. అనంతరం అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ పుల్లయ్య, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, జోనల్ కమిషనర్ షమ్మి, ఈఈ సామ్రాజ్యం, ఏఎంవోహెచ్ గోపాల్‌నాయక్, ఏపీసీపీడీసీఎల్ హరి, సీడీవో ఉమామహేశ్వరి, పీపీసీ అనున్మయి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న సిద్ధార్థ కాలేజీ ప్రొఫెసర్లు, విద్యార్థులు

ప్రభుత్వాసుపత్రి : ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో భాగస్వాములవుదామని సిద్ధార్థ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్‌లు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించారు. వాతావరణంలో పెరుగుతున్న గాలి కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.



కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బైక్ స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం

జీఎస్టీ సంస్కరణలతో వాహన రంగానికి ఉత్తేజం

డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం

కలెక్టరేట్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ 2.0 సంస్కరణలతో సొమ్ము ఆదా అవుతోందని డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం అన్నారు. రవాణా శాఖ అధ్వర్యంలో శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బైక్స్ స్టాల్స్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాక్టర్లపై 12శాతం జీఎస్టీ వుండగా అది 5 శాతానికి తగ్గిందన్నారు. రవాణా వాహనాల విడిభాగాలు, ఉపకరణాలు (టైర్లు, విడిభాగాలు, ఉపకరణాలు)పై 28 శాతం వున్న జీఎస్టీ 18 శాతానికి తగ్గిందన్నారు. ఆర్‌టీవోలు ఆర్.ప్రవీణ్, కె.వెంకటేశ్వరరావు, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జి.ప్రియదర్శిని పాల్గొన్నారు.

దుర్గగుడిలో అన్నదాన పథకానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో నిత్యాన్నదాన పథకానికి దాతలు శనివారం ఆలయ అధికారులకు విరాళాలు అందజేశారు. విజయవాడ శ్రీరామచంద్రనగర్‌కు చెందిన బత్తుల బాలాత్రిపుర సుందరి కుటుంబం రూ.1,01,116లు, తూర్పుగోదావరి జిల్లా వెంకటాయపాలెంకు చెందిన ముక్కామల నారాయణమూర్తి విజయలక్ష్మి దంపతులు రూ.1,81,500 విరాళం అధికారులకు అందజేశారు.

మర్యాదపూర్వక కలయిక

సీఎం చంద్రబాబును కలిసిన సేఫ్ న్యూటియంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్య డైరెక్టర్లు బొర్రా లక్ష్మీ సింధూర, పరుచూరి సాయికుమార్



సీఎం చంద్రబాబును కలిసిన బొర్రా లక్ష్మీసింధూర, పరుచూరి సాయికుమార్

భారతీనగర్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసే దిశలో భాగం గా గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకువచ్చిన సందర్భంగా సీఎం కార్యాలయంలో శనివారం చంద్రబాబును ప్రముఖ కార్డియాలజీ సర్వీస్ ప్రొవైడర్స్ లక్ష్మీ ఆరుష్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, సేఫ్ న్యూటియంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్య డైరెక్టర్లు బొర్రా లక్ష్మీ సింధూర, పరుచూరి సాయికుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లోని కార్డియాలజీ విభాగాల చీఫ్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బి.విజయచైతన్య ఆధ్వ ర్యంలో జరుగుతున్న సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారన్నారు.



సిద్ధార్థలో ఘనంగా అంతర్జాతీయ చెఫ్‌డే

మొగల్రాజపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మొగల్రాజపురం సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ చెఫ్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆయా రాష్ట్రాల వస్త్రధారణతో కలినరీ ఐకాన్, టేస్ట్ ఆఫ్ ట్రెడిషన్, క్వీన్ ఆఫ్ కిచెన్ వంటి అంశాల్లో వివిధ రకాల పండివంటలు, స్వీట్లు, పచ్చళ్లు తయారు చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు మసాలాదినుసుల ప్రాముఖ్యత తెలిసేలా చిత్రప్రదర్శనలు నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా అకాడమీ కార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు, వైస్ ప్రెసిడెంట్ వెల్లంకి నాగభూషణ్‌రావు పాల్గొన్నారు. విద్యార్థులు తయారు చేసిన పదార్థాలను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ యు.అరవింద్‌బాబు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి



సీపీఆర్‌పై అవగాహన కల్పిస్తున్న ఎన్టీఆర్ జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.సమరం

బెంజ్‌సర్కిల్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : సీపీఆర్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి, గుండె ఆగినప్పుడు ప్రాణాలను కాపాడే నైపుణ్యాన్ని ప్రతి ఒక్కరూ నేర్చుకోవాలని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ జి.సమరం అన్నారు. శనివారం వాసవ్య మహిళ మండలిలో సీపీఆర్ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సీపీఆర్ అవగాహన వారోత్సవాలో భాగంగా 1377 మందికి అవగాహన కలిగించామన్నారు. కాలేజీ విద్యార్థులు, బ్యాంక్ ఉద్యోగులు, ఐఎంఏ పారామెడికల్ స్టాఫ్, పలు స్వచ్ఛంద సంస్థల సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్స్, ప్రభుత్వ అధికారులు, బస్ డ్రైవర్లు, కండక్టర్లు, గృహిణులు, సాధారణ ప్రజలు ఉన్నారని తెలిపారు.

చర్మ వ్యాధులపై అవగాహన

చర్మం మన శరీరానికి రక్షణ గోడలాంటిదని, కాలుష్యం, వాతావరణ మార్పులు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారణంగా అనేక రకాల చర్మ సమస్యలు ఏర్పడుతున్నాయని ప్రముఖ చర్మ వ్యాధుల నిపుణులు డాక్టర్ కె.కీర్తి అన్నారు. శనివారం వాసవ్య నర్సింగ్ హోంలో డాక్టర్ జి.సమరం అధ్యక్షతన ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చర్మ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శారీరక శుభ్రత అంతగా పాటించని వాళ్లల్లోనూ తామర వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఎక్కువగా వస్తాయన్నారు. సదస్సులో పలువురు అడిగిన సందేహాలను ఆమె నివృత్తి చేశారు.

కార్మిక నాయకుడు అబ్దుల్ ఖాదర్ మృతి

ఆటోనగర్, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి): విజయవాడ జవహర్ ఆటోనగర్ కార్మిక నేత, జమాక్ హౌసింగ్ సొసైటీ మాజీ కార్యదర్శి, కానూరు సనత్‌నగర్ మక్కా మసీద్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ (59) శనివారం ఆటోనగర్‌లోని తన స్వగృహంలో మృతి చెందారు. జవహర్ ఆటోనగర్ ఐలా మాజీ చైర్మన్ సుంకర దుర్గాప్రసాద్, ఐలా వర్క్స్ కమిటీ మాజీ హెడ్ కత్తిక శివ నాగేశ్వరరావు, ఆటో ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షుడు అబ్దుల్ కలాం, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి అన్నే గోపాలకృష్ణ మూర్తి, ఆటోమొబైల్స్ మెకానిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంధం వెంకటేశ్వరరావు, ప్రేమ్‌చంద్, శ్రీనివాసరెడ్డి తదితరులు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

నకిలీ మద్యం తయారీలో సూత్రధారుడు జోగి

రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శివరామప్రసాద్ గౌడ్

విద్యాధరపురం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): నకిలీ మద్యం తయారీ కేసులో సూత్రధారుడు మాజీ మంత్రి జోగి రమేష్ అని రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ శొంఠి శివరామప్రసాద్ గౌడ్ అన్నారు. ఆటోనగర్‌లోని టీడీపీ కార్యాలయంలో నాయకులతో కలిసి శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కూటమిపై జోగి రమేష్ నకిలీ మద్యం తయారీ చేస్తున్నట్లు అసత్యప్రచారాలు చేసి అడ్డంగా దొరికిపోయాడన్నారు. వైసీపీ పాలకులు చేసిన పాపాలకు సహకరించినందుకు పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు జైలుకు వెళ్లారని విమర్శించారు. ఇంత జరిగినా జోగి రమేష్ సిగ్గులేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కల్తీమద్యం తయారీ కేసులో జోగి రమేష్ తప్పించుకోలేడని, తన పార్టనర్ జనార్ధన్‌రావు ఇచ్చిన వాగ్మూలం ప్రకారం జోగి మెడకు ఉచ్చు బిగుస్తుందన్నారు. సమావేశంలో బీసీ నాయకులు వి.కుటుంబరావు, పి.గోపీచంద్, ఎస్.రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

జిమ్నాస్టిక్ విజేతలకు బహుమతులు



లబ్బీపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిమ్నాస్టిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో శనివారం జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. 80మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు ముఖ్యఅతిథిగా పాల్గొన్న కనకదుర్గ ఫైనాన్స్ కంపెనీ అధినేత ఎస్.లక్ష్మీనారాయణ బహుమతులు అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసాన్ని, మంచి ఆరోగ్యాన్ని పొందుతారన్నారు.



FLATS FOR SALE

» విజయవాడ, ఆటోనగర్, THE JAMAC CO.OP Stores Housing Complex నందు 1261 చ.గ గల 2BHK ఫ్లాటు అమ్మకం. సంప్ర:98857 40131, 98481 13815 AJB-235843

» VJA టిక్కిల్ రోడ్ Food Plaza వెనుక, స్మిత టవర్స్, 1st బ్లాక్, 2nd ఫ్లోర్ 3 BHK Flat అన్ని సౌకర్యాలతో అమ్మకం. ✆ 81426 68666 AJB-235825

» సింగ్‌నగర్ ఆంధ్రప్రభ కాలనీ నందమూరి నగర్ మారుతి కార్ల షోరూం వెనుక, షిర్డీసాయి హైట్స్‌లో ఫుల్లీ ఫర్నిషింగ్ 3BHK ఫ్లాట్స్ Total Plinth 1431SFT 4th Floor W/F, Ready to Occupy. 53 లక్షలు. బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. ✆ 98492 42413 AJB-235752

» దేవినగర్ 5వ లైన్ నందు 2BHK FLAT మరియు 164 చ.గ.ల ఖాళీస్థలము అమ్మకమునకు కలవు. సంప్రదించండి: ✆ 94408 20644, 62813 02599 AJB-235751

» కానూరు, మురళీనగర్, బల్లెంవారి వీధిలో E/W, న్యూ 3 BHK (1400 S.ft) ఫ్లాట్స్, కబోర్డ్స్, కారు పార్కింగ్., 56 లక్షలు. 8919570872 / 9642847736 AJB -1352

PLOT FOR SALE

» విజయవాడ గొల్లపూడి, ఇబ్రహీంపట్నం, కంచికచర్ల, పరిటాల పరిసర ప్రాంతాలలో ప్లాట్లు అమ్మదలచిన , కొనదలచిన వారు సంప్ర : 93947 17262 AJB-235824

» మైలవరం దగ్గర, చంద్రగూడెం తారురోడ్డు అనుకొని, నేషనల్ హైవేకి 2వ బిట్టు, నార్త్‌ఫేస్, 50 సెంట్లు (204x108) గ్రావెల్ నింపి చుట్టూ ఫెన్సింగ్ ఉన్న స్థలం అమ్మబడును. ✆ 77998 67077 AJB-304

» CRDA ఓపెన్ ప్లాట్లు, ఇండిపెండెంట్ హౌసెస్, విల్లాస్. ఔటర్ రింగ్, వెస్ట్ బైపాస్, గన్నవరం ఎయిర్ పోర్ట్ దగ్గరలో బ్యాంక్ లోన్ సౌకర్యంతో అమ్మకం. 98490 79557 AJB-305

» కంకిపాడు, ప్రొద్దుటూరు శివాలయం వీధిలో తూర్పు, 40 అడుగుల రోడ్డుతో CRDA లేఔట్ లో, ప్రహరీ, బోర్, కరెంట్‌తో 187.5 చ.గ.ల ప్లాట్ అమ్మకం. Rs. 12,000/- గజం. 8885633111 AJB -1353

» ఉయ్యూరు దగ్గర అప్రూవుడ్ లేఅవుట్‌లో 224 గ.లు మరియు కురుమద్దాలి మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 7 1/2 సెంట్లు అమ్మకమునకు. సంప్రదించండి: ✆ 99481 74488 AJB-1396

BUILDING FOR SALE

» విజయవాడ ఆంధ్ర హాస్పిటల్ ప్రక్కన, నక్కల రోడ్డును అనుకొని ఉన్న 6 ఫ్లోర్ల న్యూ కమర్షియల్ బిల్డింగ్, ఫ్లోర్ 5337 Sft వెస్ట్ ఫేస్ ఫ్లోర్‌గా గాని, బిల్డింగ్ మొత్తంగా గాని అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 88856 64444, 92479 86114 AJB-235640

BUILDING FOR SALE COMMERCIAL

» విజయవాడ వెటర్నరీ కాలనీ సర్వీసు రోడ్డులో బేకర్స్ ఇన్ దగ్గర 3 అంతస్థుల (291 గజాలు) కమర్షియల్ బిల్డింగ్ అమ్మకానికి కలదు. సంప్ర. 80087 92222 AJB-293

COMMERCIAL SALE

» VJA, ఆటోనగర్ నందు 2&3 రోడ్లకి కనెక్షన్ కలిగిన 2000 చ.గ.ల గ్రౌండ్ ఫ్లోర్ నందు 5 షాపులు, ఫస్ట్ & సెకండ్ శ్రీదేవి లాడ్జి మరియు 3వ రోడ్‌లో 5 షాపులు, ఫస్ట్ ఫ్లోర్‌లో డార్మిటరీ (16 బెడ్స్) సెకండ్ ఫ్లోర్ నందు 2BHK-2, 1BHK-1 కూడిన 2000 చ.గ.లు అమ్మకానికి కలదు. సంప్రదించండి : సెల్ : 98493 22411. AJB-235833

HOUSE FOR SALE

» 22 లక్షలకే కంసాలిపేటలో 40 గజాల దాబా అమ్మకం, ఏలూరు రోడ్డు మారుతీనగర్‌లో 90 గజాల రేకుల ఇల్లు 40 లక్షలకు, పంజా సెంటర్ వించిపేటలో 46 గజాల రేకుల ఇల్లు 37 లక్షలకు అమ్మకం. ✆ 93810 60509 AJB-235837

» విజయవాడ, 1టౌన్ రాజా రంగయ్య అప్పారావు స్ట్రీట్ నందు డోర్ నెం.11-22-45 నందు గల పాత బిల్డింగ్ స్థలము 99 చ.గ. అమ్మకు: ✆ 87625 89777, 94906 07869 AJB-1401

★ పద్మారావునగర్, సికింద్రాబాద్, ఇండిపెండెంట్ బంగ్లా G+2, తూర్పు, 6000 చ.అ. 5BHK.2012. 40 అ" రోడ్డు, లిఫ్ట్, AC, బ్యాకప్ 23KV. కార్ పార్కింగ్ సంప్ర: 7569604150 AJH-116

★ గుమ్ములూరు రోడ్డులో 15 సెంట్లలో నిర్మించబడిన 10 సం.ల ఓల్డ్, W/F, ఇండిపెండెంట్ హౌస్ G+1 శ్రీకృష్ణ దేవరాయ రోడ్డు, అకివీడు, ప.గో. ఫోన్: 7569604150 AJH-117

TO-LET

» విజయవాడ, సత్యనారాయణపురం, శివరావువీధి, 23-23-47, గ్రౌండ్ ఫ్లోర్ (1100 S.Ft) 1st Floor 1320 (1320 S.Ft) కలిగి ఆఫీస్ / గోడౌన్ అద్దెకు కలవు. సెల్ : 94001 73164 AJB - 235773

» ఊర్మిళనగర్, 100 అడుగుల మెయిన్ రోడ్డు, బ్రహ్మంగారి గుడిదగ్గర, నెలవారీ అద్దెకు విశాలమైన పార్కింగ్ సదుపాయం. సంప్రదించండి: ✆ 99483 54748 AJB-235774

TOLET-COMMERCIAL

» హాస్టల్స్/హాస్పిటల్స్‌కు అనువైన 12 B/R విత్అటాచ్ బాత్‌రూమ్స్ 1&2 ఫ్లోర్లు అద్దెకు కలదు, చుట్టుగుంట సెంటర్ సిగ్నల్స్ దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. ✆ 94905 11849 AJB-235771

» విజయవాడ, కామయ్యతోపు, చలసానినగర్‌లో బందరు రోడ్డుకు అతి దగ్గరలో 3 అంతస్థుల బిల్డింగ్ (Each Floor 2000 S.Ft.) కార్ పార్కింగ్‌తో అద్దెకు. సెల్ : 63034 98345, 94410 83767 AJB - 235818

WANTED

» విజయవాడ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌కు అనుభవము ఉన్న లేడీ రిసెప్షనిస్ట్, టీం లీడర్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సెల్ : 84999 40666 AJB - 235817

» కొటక్ బ్యాంకు నందు పనిచేయుటకు రిటైర్డ్, VRS స్టేట్ మరియు సెంట్రల్ ఎంప్లాయిస్, టీచర్స్, రియల్‌ఎస్టేట్ వారు కావలెను. వ : 35-70, Q: 10th, జీ : 12-15 వేలు, సంప్ర॥ 6304181391. AJG-10314

» విజయవాడ మొబైల్ షోరూమ్‌లో సేల్స్‌కి చురుకుగా వర్క్ చేయగలిగిన లేడీస్ కావలెను. వయస్సు 16-25 సం.లోపు. జీతం 12 వేలు నుండి. సంప్ర : 99484 49999, 95053 63636 AJB - 761

బిల్డింగ్ డిమాలిష్

» పాత బిల్డింగ్‌లు, అపార్ట్‌మెంట్‌లు, రేకుల షెడ్‌లు, పెంకుటిల్లు పగలగొట్టి నేలమట్టం చేసి ఇవ్వబడును. పాత కలప, రేకులు కొనబడును. సంప్ర॥ 8639394993. AJG-783

EDUCATION

» ఆంధ్రా, నాగార్జున యూనివర్శిటీల ద్వారా Degree, P.G, MBA, MCA, డైరెక్టు 10th ఒకే సం.లో ఇంటర్, భవ్య అకాడమి (Since : 2001) ✆ 99486 65678 AJB -115

DISTANCE EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940 AJB-235770

ఫర్నిచర్స్ అమ్మకం

» సిటీ ఫర్నిచర్స్, 6 1/2 బీరువా రూ. 7,000/-కే 6 x 4 మంచం + పరుపుతో రూ. 7,500/- కే, డైనింగ్ టేబుల్ + 4 కుర్చీలు రూ. 7,500/-కే, 4 x 2 ఆఫీస్ టేబుల్ రూ. 3,500/- కే, ఐరన్ రాక్ 6 x 3 రూ. 1600/- కే డ్రెస్సింగ్ టేబుల్ స్టూల్ తో రూ. 3,000/-కే. న్యూ హోటల్ ఐలాపురం స్ట్రీట్ ఎదురు, తాళ్ మ్యూజికల్స్ ప్రక్కన, రామారావువీధి, గాంధీనగర్, VJA-3. ✆ 99661 09136 AJB-235768

OLD AGE HOME

» OLD AGE HOME: కేవలం 15 వేలతో అన్ని సౌకర్యాలతో వృద్ధాశ్రమం పెనమలూరు, విజయవాడ. సంప్ర: సెల్:72870 18838, 96522 19416 AJB-235769

ASTROLOGY

కేరళ మహంకాళి మాంత్రిక జ్యోతిష్యం, మీ ఎటువంటి గుప్త కఠిన సమస్యలకు 20రోజులలో శాశ్వత పరిష్కారం, స్త్రీ పురుష వశీకరణ గ్యారంటీ వి.డి.భట్ సెల్: 7702905608 AJD-244466

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

వారికి ప్రతి ఏడాది దీపావళి ముందే వచ్చేస్తుంది.
మాటలు టపాసుల్లా పేలుతాయి. నవ్వులు మతాబుల్లా విరుస్తాయి.
చిరు చిరు జ్ఞాపకాలు చిచ్చుబుడ్లలా వెలుగుతాయి..
ఇక గిల్లికజ్జాలు... ఆటలు... పాటలు.. మాటలు... వీటికి కొదవే ఉండదు.
అందరూ చిన్నపిల్లలైపోతారు. ఆ కాసేపు... మెగాస్టార్, సూపర్‌స్టార్,
మామూలు స్టార్... ఇలాంటి భేదాలేవీ ఉండవు. ఇదంతా ఎక్కడంటారా?
'80' రీ-యూనియన్‌లో! ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారీ... రీ-యూనియన్
జరిగింది. ఆ ముచ్చట్లను అలనాటి హీరోయిన్లు సుహాసిని, లిజి, కుష్బూ,
పూర్ణిమా భాగ్యరాజా - 'నవ్య' కోసం ప్రత్యేకంగా పంచుకున్నారు..

స్టార్స్ ధమాకా!


కుష్బూ


సుహాసిని

అందరికీ ఒకే డ్రస్‌కోడ్ ఉంటుందా?

లిజి: దీని వెనక చాలా ప్లానింగ్ ఉంటుంది. రీ-యూనియన్ పార్టీలోనే- వచ్చేసారి ఎక్కడ నిర్వహించాలి? థీమ్ ఏమిటి? డ్రస్ కోడ్ ఏమిటనే విషయాన్ని నిర్ణయించుకుంటాం. ఆ తర్వాత ఎవరి డిజైనర్‌తో వాళ్లు డిజైన్ చేయించుకుంటారు. పార్టీకి వచ్చే వారు డ్రస్‌కోడ్‌ను పాటించాలి. డ్రస్ కోడ్‌తో పాటుగా రకరకాల ఆటలు ఉంటాయి. పెర్ఫార్మెన్స్‌లు ఉంటాయి.

సుహాసిని: సరదాగా ఇబ్బంది పెట్టే గేమ్స్ ఉంటాయి. అందరూ వాటిని ఆడాల్సిందే! ఉదాహరణకు సిల్క్‌స్మితలా డ్యాన్స్ చేయాలి అంటే - ఎంత పెద్ద సూపర్‌స్టార్ అయినా అలా డ్యాన్స్ చేయాల్సిందే! అందరం ఫ్రెండ్సే కదా... ఎలాంటి తారతమ్యాలు ఉండవు.

80 రీ-యూనియన్ ఎలా మొదలయింది?

లిజి: నేను ఒక ఫంక్షన్‌లో సుమలత, మోహన్‌లను కలిశాను. నేను, మోహన్ ఒకే ఊళ్లో (చెన్నైలో) ఉంటాం కానీ ఎప్పుడూ కలవం. వాళ్లను కలిసినప్పుడు నాకు చాలా హ్యాపీగా అనిపించింది. 'చెన్నైలో ఉన్నవాళ్లందరం ఒకసారి కలిస్తే...' అనే ఆలోచన వచ్చింది. హాసిని (సుహాసిని)కి చెప్పాను. "చెన్నై నుంచే ఎందుకు? మిగిలిన ఊళ్ల నుంచి కూడా పిలుద్దాం" అంది. 'వాళ్లు వస్తారా?'అని నాకు అనుమానం వచ్చింది. బెంగళూరు, హైదరాబాద్, త్రివేండ్రం... ఇలా అన్ని ప్రాంతాల్లో ఉన్న వారిని పిలిచాం. వాళ్ల స్పందన చూసి మేము చాలా ఆశ్చర్యపోయాం. ఆలోచన నాదే అయినా... హాసిని అందరినీ ఒక చోట కలపగలిగింది. ఈ కథ అలా మొదలయింది.

కుష్బూ: నేను 80ల చివర్లో సినీ రంగానికి వచ్చాను. అందుకని నన్ను మొదటి సంవత్సరం పార్టీకి పిలవలేదు. రీ-యూనియన్ జరుగుతోందని తెలిసిన తర్వాత నేనే గేట్ క్రాష్ చేసి వచ్చేశా!

పూర్ణిమ: మొదటి కొన్నేళ్లు మా ఆయన (భాగ్యరాజా) రాలేదు. సాధారణంగా ఆయన ఎవరినీ కలవటానికి ఇష్టపడరు. "నేను డైరక్టర్‌ని కదా... మీ అందరూ యాక్టర్స్" అనేవారు. కొన్నేళ్ల తర్వాత ఒకసారి వచ్చారు. ఆ తర్వాత ప్రతి ఏడాది 'రీ-యూనియన్ ఎప్పుడొస్తుందా?' అని ఎదురుచూస్తూ ఉంటారు.


లిజి


పూర్ణిమా భాగ్యరాజా

అందరినీ పిలుస్తారా? కొందరికే ఎంట్రీ ఉంటుందా?

సుహాసిని: అందుబాటులో ఉన్నవారందరినీ పిలుస్తాం. బాలీవుడ్ హీరో, హీరోయిన్లను కూడా పిలుస్తాం. 'రా వన్' సినిమా విడుదల సమయంలో షారుక్‌ఖాన్ చెన్నైకి వచ్చారు. తనకు ఏదో సాయం అవసరమయింది. నాకు ఫోన్ చేశారు. '80 రీ-యూనియన్ పనుల్లో బిజీగా ఉన్నా.. ఎల్లుండి ఫోన్ చేస్తా" అన్నా. షారూక్- " నన్ను కూడా పిలవచ్చు కదా" అన్నారు. "మీరు 90లలో సినిమా ఇండస్ట్రీకి వచ్చారు కదా..." అన్నా. "కాదు, కాదు... నేను నటించటం మొదలుపెట్టింది 80లలోనే..." అన్నారు. ఆ రీ-యూనియన్‌కి ఆయన కూడా వచ్చారు. ఆమిర్‌ఖాన్ తాను కూడా వస్తానని ఫోన్ చేశారు. పద్మినీ కొల్హాపూరి, మీనాక్షి శేషాద్రి, అనిల్ కపూర్, జాకీ ష్రాఫ్... ఇలా కొందరు రీ-యూనియన్‌కు వచ్చారు. మరి కొందరు మిస్ అవుతూ ఉండచ్చు. ఎవరిని పిలవాలనే విషయం హోస్ట్‌పై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు హైదరాబాద్‌లో దీన్ని హోస్ట్ చేస్తున్నారనుకుందాం. ఎవరైతే హోస్ట్ చేస్తున్నారో... వారు తమ ఫ్రెండ్స్‌ను పిలవచ్చు. ఆ తర్వాత ఏడాది హోస్ట్ వాళ్లను పిలవకపోవచ్చు. అది వారిష్టం.

రీ-యూనియన్ పూర్తయిన తర్వాత ఎలా అనిపిస్తుంది?

పూర్ణిమ: 10 రోజులు వెల్‌నెస్ సెంటర్‌లో రిఫ్రెష్ అయి వచ్చినట్లుంది. ఆ ఆనందం బయట వాళ్లకు కూడా కనిపిస్తుంది.

లిజి: ఒక విధమైన హ్యాంగోవర్‌లో ఉంటాను. నా మిగిలిన స్నేహితులు "వచ్చేసారి థీమ్ ఏమిటి?" అని అడుగుతూ ఉంటారు.

సుహాసిని: రీ-యూనియన్ పూర్తయిపోయి ఇంటికి వెళ్తున్న సమయంలో ఒక విధమైన సంతృప్తి కలుగుతుంది. సంతోషంగా అనిపిస్తుంది. అదే సమయంలో మనసులో అందరినీ వదిలి వెళ్తున్నాననే బాధ కూడా కలుగుతుంది. 'అందరం ఒకే చోట ఉండిపోతే బావుంటుంది కదా!' అనిపిస్తుంది. ఈసారి శోభనకు త్రివేండ్రంలో ఒక ప్రోగ్రాం ఉంది. అది పూర్తి చేసుకొని 11 గంటల విమానం ఎక్కి, పార్టీకి 12.45కి వచ్చింది. మేమందరం ఉదయం 3.45 దాకా కలిసే ఉన్నాం. అయినా ఎవరూ కదలలేదు.

ఇప్పటి దాకా జరిగిన వాటిలో... చిరంజీవిగారి ఇంట్లో జరిగిన రీ-యూనియన్ చాలా స్పెషల్. అందరం చాలా ఎంజాయ్ చేశాం. అది ఇప్పటికీ మా అందరికీ గుర్తుంది.. (సుహాసిని, కుష్బూ, లిజి, పూర్ణిమ)

అందరిలోను బాగా చలాకీగా.. చిలిపిగా ఉండేదెవరు?

కుష్బూ: మొత్తం అందరిలోను చిలిపి జయరాం!

సుహాసిని: నా ఉద్దేశంలో కుష్బూనే చిలిపి. బయట పెద్ద నటి కావచ్చు, రాజకీయ నాయకురాలు కావచ్చు. కానీ రీ-యూనియన్‌లో మాత్రం ఆ పొరలన్నీ తొలగిపోతాయి..

పూర్ణిమ: నా ఉద్దేశంలో సుహాసినే అందరి కన్నా చలాకీగా ఉంటుంది. అందరితోనూ కలిసిపోతుంది. నవ్వుతూ ఉంటుంది. నవ్విస్తూ ఉంటుంది.

ఎవరు ఏం చేయాలనే విషయాన్ని ఎవరు నిర్ణయిస్తారు?

సుహాసిని: ఎవరు ఏ పెర్ఫార్మెన్స్ చేయాలనే విషయాన్ని డిజైన్ చేసేది నేనే! ఈసారి రీ-యూనియన్‌లో నదియా, నేను, కుష్బూ, జయశ్రీ చేసిన డ్యాన్స్ క్లిప్స్ బయటకు వచ్చాయి. ఇదంతా కేవలం పదిశాతం మాత్రమే! సాధారణంగా ఈ క్లిప్స్‌ను ఎప్పుడూ బయటకు వదలం- ఎందుకంటే అందరం ఫ్రెండ్స్ కదా! ఈ డ్యాన్స్‌ను నదియా కంపోజ్ చేసింది. మేమందరం ఎలాంటి రిహార్సల్స్ లేకుండా ఆమెతో స్టెప్స్ వేసామంతే! ఇక్కడ మీకో విషయం చెప్పాలి. నేను మంచి డ్యాన్సర్‌ను కాను. ఎప్పుడూ మిగిలిన పనుల్లో బిజీగా ఉంటా... అయినా మొదటి వరసలో నేనుంటా! ఎందుకంటే నేనే డిజైన్ చేస్తాను కాబట్టి స్టెప్స్ నాకు బాగా గుర్తుంటాయి. ఇక 'మిడ్లి' (అన్ని పాటల కదంబం)ల కోసం మేము రిహార్సల్స్ చేస్తాం. మాకు అదొక పిక్నిక్‌లా అనిపిస్తుంది. మొదట అందరూ "మాకు ఆ స్టెప్ రాదు... మేము ఆ స్టెప్ వేయలేం"... ఇలా రకరకాల కారణాలు చెబుతారు. కానీ చివరకు అందరూ కలిసే డ్యాన్స్ చేస్తాం. ఒకసారి శోభన ఒక డ్యాన్స్ కంపోజ్ చేసింది. నేను, అర్జున్, శోభన- ముగ్గురం దానిలో ఉన్నాం. ఆ డ్యాన్స్ అంతా ఏక్రోబాటిక్స్‌లా ఉంటుంది. దాన్ని నేను ఎప్పుడూ మర్చిపోలేను. 2011లో అంబరీష్, సుమలత ఒక ప్రొఫెషినల్ కొరియోగ్రాఫర్‌ను పెట్టుకొని... 'రియల్ నుంచి డిజిటల్ వరకు' అని ఒక డ్యాన్స్ చేశారు. దాన్ని కూడా మరచిపోలేను.

మీ అందరూ ఒకప్పటి పోటీదారులే కదా.. ఇప్పుడెలా స్నేహితులైపోయారు?

పూర్ణిమ: ఆ రోజులు దాటిపోయాయి. ఇప్పుడు మేమందరం ఫ్రెండ్స్. ఆ ఒక్క విషయాన్ని మాత్రమే గుర్తుపెట్టుకుంటాం. ఇక నా విషయానికి వస్తే- పెళ్లి అయిన తర్వాత నేను నటించటం మానేశాను. గృహిణిగా స్థిరపడ్డాను. అలాంటి సమయంలో మేమందరం రీ-యూనియన్ కోసం కలవటం మరపురాని విషయం.

సుహాసిని: ఒకప్పుడు మేము మిస్ అయిన వాటిని గుర్తు తెచ్చుకుని నవ్వుకుంటాం కూడా! ఉదాహరణకు భాగ్యరాజా తీసిన 'డార్లింగ్.. డార్లింగ్...డార్లింగ్'లో హీరోయిన్‌గా నేను నటించాలి. కానీ డేట్స్ లేకపోవటంతో పూర్ణిమ నటించింది. ఆమెకు భాగ్యరాజాతో పరిచయం అక్కడే! "నావల్లే నీకు భాగ్యరాజా దొరికాడు" అంటూ ఉంటా!

• సీవీఎల్ఎన్ ప్రసాద్

ఒకే దారి... ఒకే సారి!

**ఎంతో ఇష్టపడి న్యాయవాద డిగ్రీని అందుకున్నా...
కుటుంబ బాధ్యతల కారణంగా
ప్రాక్టీస్‌కు దూరమైన తల్లి...
తల్లి స్ఫూర్తితో 'లా' చదివి, అమ్మ చదువును
సార్థకం చేయాలని తపించిన కుమార్తె...
వారిద్దరూ ఇటీవల ఒకేసారి ఏపీ బార్ కౌన్సిల్‌లో
న్యాయవాదులుగా పేర్లు నమోదు చేసుకున్నారు.
పేదలకు న్యాయం జరిగేలా చూడాలన్నదే తమ
ఆశయం అంటున్నారు...
కాకినాడకు చెందిన మెహెరాణి, లక్ష్మీ ఐశ్వర్య.**

మెహెరాణికి చదువంటే ఎంతో ఇష్టం. తన అన్నయ్యలా న్యాయవిద్య అభ్యసించాలని ఆమె కోరిక. అయితే... ఆమె బీఎస్సీ మొదటి సంవత్సరంలోనే ఉండగానే... పోలీస్ శాఖలో ఎస్ఐ అయిన గాజుల వీరవెంకట సత్యనారాయణతో వివాహం అయింది. చదువు కొనసాగించాలనే మెహెరాణి తపనను గుర్తించిన భర్త... ఆ దిశగా ఆమెను ప్రోత్సహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా బీఏ పూర్తి చేసిన మెహెరాణి... రాజీవ్ గాంధీ లా డిగ్రీ కళాశాలలో మూడేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సులో చేరి తన కలను నెరవేర్చుకున్నారు. 2015లో తను కోరుకున్న న్యాయవాద డిగ్రీని అందుకున్నారు. అయితే.. భర్త ఉద్యోగ రీత్యా వివిధ ప్రాంతాలకు తిరగడం వల్ల ఎక్కడా ప్రాక్టీస్ చేసే అవకాశం ఆమెకు లభించలేదు. మెహెరాణి, సత్యనారాయణ దంపతులకు ఇద్దరు పిల్లలు. కుమారుడు మెహెర్... బిట్స్-పిలానీలో ఇంజినీరింగ్, యూఎస్‌లో ఎంఎస్ చేశారు. విదేశాల్లో డేటా సైంటిస్ట్‌గా స్థిరపడ్డారు. కుమార్తె లక్ష్మీ ఐశ్వర్య మాత్రం తల్లిలా న్యాయ విద్యను అభ్యసించాలనుకున్నారు. హ్యూమానిటీస్ గ్రూప్‌తో ఇంటర్ పూర్తి చేశాక... 2020లో ఒడిశాలోని నేషనల్ లా యూనివర్సిటీలో... అయిదేళ్ల బీబీఏ- ఎల్ఎల్‌బీ (ఆనర్స్) కోర్సులో చేరి.. ఐదేళ్ల విద్యను అభ్యసించారు.



అమ్మ గురించి ఆలోచించి...

"ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో... బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా పేరు నమోదు చేసుకోవాలనుకున్నప్పుడు... అమ్మ గురించే ఆలోచించాను. తను ఎంతో ఇష్టంగా 'లా' చదివి, ఖాళీగా ఉండడం నాకు నచ్చలేదు. అమ్మ చదువుకు సార్థకత ఉండాలనుకున్నాను. అందుకే అమ్మకు నచ్చజెప్పాను. ప్రస్తుతం విజయవాడ ఏసీబీ విభాగంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న మా నాన్న మమ్మల్ని ఎంతగానో ప్రోత్సహించారు" అని చెప్పారు లక్ష్మీ ఐశ్వర్య. "నా తల్లిదండ్రులు మల్లిపూడి బాబామెహెర్ ప్రసాద్, శ్యామల, భర్త, కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో 'లా' చదివాను. కుటుంబ బాధ్యతలను, చదువును సమన్వయం చేసుకోవడం మొదట్లో కష్టంగా ఉండేది. న్యాయవాద కోర్సు పూర్తిచేసి, పట్టా అందుకున్నా... ప్రాక్టీస్ చేయడం సాధ్యపడలేదు. ఇప్పుడు మా అమ్మాయి కోరిక మేరకు ప్రాక్టీస్‌కు సిద్ధమయ్యాను. ఇటీవల బార్ కౌన్సిల్‌లో న్యాయవాదులుగా ఒకే రోజు మా పేర్లు నమోదు చేసుకున్నాం. న్యాయం కోసం వచ్చే పేదలకు సాయపడాలనేదే మా ఆశయం" అంటున్నారు మెహెరాణి. ఐఏఎస్ కావాలి. సమాజానికి సేవ చెయ్యాలి. ఇదే నా లక్ష్యం" అంటున్న లక్ష్మీ ఐశ్వర్య... ప్రస్తుతం హైదరాబాద్‌లోని నల్సార్‌లో ఎల్ఎల్ఎం చేస్తున్నారు.



• పీవీవీ వరప్రసాద్, కాకినాడ

ఈ వారమే విడుదల

ఈ ఆదివారం నుంచి వచ్చే శనివారంలోగా విడుదలవుతున్న సినిమాలు, వెబ్‌సిరీస్‌ల వివరాలు

ఓటీటీ వేదిక	సినిమా/సిరీస్	విడుదల తేదీ
నెట్‌ఫ్లిక్స్		
ఓజీ	తెలుగు చిత్రం	అక్టోబర్ 23
అమెజాన్ ప్రైమ్		
హోస్ట్	ఒరిజినల్ మూవీ	అక్టోబర్ 22
జియో హాట్‌స్టార్		
పిచ్ టూ గెట్ రిచ్	వెబ్‌సిరీస్	అక్టోబర్ 20
భద్రకాళి	తెలుగు చిత్రం	అక్టోబర్ 24
మనోరమా మ్యాక్స్		
స్టేషన్ 5	మలయాళ చిత్రం	అక్టోబర్ 18

బడ్జెట్ దీపావళి

పండగ కచ్చితంగా ఖర్చుతో కూడుకున్న వేడుకే! అలాగని సంబరాలు చేసుకోవడం మానుకోలేం కాబట్టి, వీలైనంత చవకగా దీపావళి పండగ జరుపుకొనే మార్గాల కోసం అన్వేషించాలి. అలాంటి మార్గాల్లో ఇవి కొన్ని..



క్యాండిల్స్ బదులుగా దివ్వెలు!: బల్బులు, క్యాండిల్స్‌తో దీపావళి వెలుగులు విరజిమ్మాలంటే ఖర్చు తడిసి మోపెడవుతుంది. కాబట్టి ఈ దీపావళినాడు మట్టి ప్రమిదలు సేకరించి, వాటి మీద ఆక్రిలిక్ కలర్స్‌తో డిజైన్లు గీయండి. వీటిలో నూనె లేదా మైనం నింపి వెలిగించండి. మట్టి ప్రమిదలు క్యాండిల్స్ కంటే ఎక్కువ సమయంపాటు వెలుగుతాయి.

పువ్వుల రంగోలి: రసాయనాలతో తయారైన కృత్రిమ రంగులకు బదులు పూల రేకులు, పసుపు, బియ్యం పిండిలతో రంగోలి తయారుచేయండి. వీటి ఖరీదు తక్కువ. పైగా అలంకరణ కూడా తేలికే! ఇంటి వాకిలి లేదా హాల్‌ను పూల రంగోలీలతో నింపేస్తే ఇంట్లో పండుగ శోభ వెల్లివిరుస్తుంది.

వెలుగులు విరజిమ్మేలా: వాడకుండా వదిలేసిన సీసాలను సేకరించి వాటికి రంగులేయండి. వాటి లోపల ఫెర్రీ లైట్లను నింపి, కిటికీల దగ్గర ఉంచి ఆన్ చేయండి. రంగు కాగితాలతో పూలను తయారుచేసి, సీసాల్లో నింపినా బాగుంటుంది. సీసాల్లో గోళీలు, గులకరాళ్లు నింపి, ఫెర్రీ లైట్లను కూడా అలంకరించుకోవచ్చు.

దుపట్టాతో డెకరేషన్: గది సీలింగ్ నుంచి మూలలకు రంగురంగుల దుపట్టా లేదా చీరలతో అలంకరించుకోవచ్చు. కిటికీలకు, తలుపుల దగ్గర కర్టెన్లుగానూ వాడవచ్చు. బెడ్ వెనకాల గోడకు డిజైన్‌లా దుపట్టాలను అలంకరించి, వాటి మీద అక్కడక్కడా పువ్వులను గుచ్చండి. గదికి పండగ శోభ వస్తుంది.

దాండియా!: డిజె లేదని దిగాలు పడవలసిన అవసరం లేదు. స్నేహితులను పోగు చేసి దాండియా ఆడుకోవచ్చు. వినసొంపైన పాటల లిస్ట్ తయారుచేసుకుని దీపావళి రాత్రి దాండియాతో హంగామా చేయవచ్చు. ఇందుకోసం దాండియా స్టిక్స్, మిలమిలమెరిసే దాండియా దుస్తులు ఉంటే చాలు.

భలే బహుమతులు!: ప్రమిదలకు ఆకర్షణీయమైన రంగులతో పెయింట్ చేసి స్నేహితులకు ఇవ్వవచ్చు. మైనం కొని క్యాండిల్స్ తయారుచేసి బహూకరించవచ్చు. స్వీట్లు తయారుచేసే సామర్థ్యం ఉంటే వాటిని అందంగా గిఫ్ట్ ప్యాక్ చేసి స్నేహితులు, బంధువులకు బహూకరించవచ్చు.

దీప కాంతుల ధగధగలు

దీపావళి పండుగ రోజున ఇల్లంతా దీపాలతో అలంకరించుకుంటూ ఉంటాం. పూజ సమయంలో మట్టి ప్రమిదల్లో నువ్వుల నూనె లేదా ఆవు నెయ్యితోపాటు ఒత్తులు వేసి వెలిగిస్తాం. ఇంటిని అలంకరించడానికి కొవ్వొత్తులు, మైనం దీపాలు, ఎలక్ట్రిక్ దీపాలు, రంగురంగుల ఎల్ఈడీ లైట్లు ఉపయోగిస్తుంటాం. వీటితోపాటు ప్రస్తుతం రకరకాల దీపాలు మార్కెట్లో లభ్యమవుతున్నాయి. వాటిపై ఓ లుక్కేద్దామా..!



వేలాడే దీపాలు

దేవతా మూర్తుల విగ్రహాలు, నెమళ్లు, హంసలు, శంఖు చక్రాలు, కలశం రూపాలతో కూడిన దీపపు కుందులకు పొడవాటి చెయిన్, హుక్ అమరుస్తారు. పండుగ రోజున వీటిని పూజగదిలో, హాల్లో వేలాడదీసుకుని చక్కగా వెలిగించుకోవచ్చు. పండుగ తరువాత దీపం వెలిగించకపోయినా డెకరేషన్ ఐటెమ్స్‌గా నిలిచి ఉంటాయి. మట్టి, ఇత్తడి, పంచలోహాలతో రూపొందించిన రకరకాల వేలాడే దీపాలు అందుబాటులో ఉన్నాయి.



స్టాండ్ దీపాలు

దీపావళి రోజున ఇంట్లో, ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులు వేసి పూలతో అలంకరించి సాయంత్రం కాగానే దీపాలు పెట్టుకుంటాం. ఇలా చేయడం కొంచెం శ్రమ అనుకునేవారికోసమే స్టాండ్ దీపాలు వచ్చేశాయి. పండుగ శోభ ఉట్టిపడేలా వివిధ ఆకారాల్లో ఇవి లభ్యమవుతున్నాయి. వీటిని తెచ్చుకుని ఇంట్లో అందంగా అమర్చుకుని దీపాలు వెలిగిస్తే చాలు. ఇంటికి ఎలాంటి అలంకరణ చేయనవసరం లేదు.



3డీ దీపాలు

దీపం వెలిగించగానే చుట్టూరా అందమైన ముగ్గు ప్రత్యక్షమవుతుంది. అయిదారు దీపాలను పూజగదిలో లేదా హాల్ మధ్యలో అందంగా అమర్చి వెలిగిస్తే చాలు చక్కని రంగవల్లి ఆవిష్కృతమవుతుంది. నూనెతో వెలిగించేవి, మైనంతో తయారుచేసినవి, నీళ్ల పోస్తే వెలిగేవి అందుబాటులో ఉన్నాయి. ఎల్ఈడీ బల్బులు, వాటర్ సెన్సర్ టెక్నాలజీలతో రూపొందించిన రంగురంగుల తామర పువ్వుల దీపాలను ఓ నీళ్ల కంచంలో ఉంచితే చాలు ఇల్లంతా పండుగ శోభతో మెరిసిపోతుంది.



మంత్ర దీపం

పండుగ రోజున మనసారా దేవుని స్మరించుకుంటూ దీపం వెలిగిస్తాం. వెంటనే దీప శ్లోకం లేదా గాయత్రీ మంత్రం చదువుకుంటూ ఉంటాం. అవి చదవడం రానివారి కోసమే ఈ మంత్ర దీపం అందుబాటులోకి వచ్చేసింది. ఇది ఎలక్ట్రిక్ దీపం. దీనికి చిన్న ఎల్ఈడీ బల్బు అమర్చి ఉంటుంది. దీపం వెనక ఉన్న మీట నొక్కగానే బల్బు దీపంలా వెలుగుతుంది. అంతేకాదు గాయత్రీ మంత్రం, ఓంకారం, పంచాక్షరీ మంత్రం ఇలా మనకు నచ్చిన చాంటింగ్ వినవచ్చు. ఈ దీపం రీఛార్జబుల్ కూడా.



నీళ్ల దీపాలు

పేరుతోనే అందరిలో ఉత్సుకత కలిగిస్తుంటాయి ఈ దీపాలు. ప్రమిదలో యానోడ్, క్యాథోడ్ అనే రెండు వైర్లతో పాటు బటన్ సెల్, సెన్సర్ అమరుస్తారు. ప్రమిదలో నీళ్లు పోయగానే సెన్సర్ ద్వారా వైర్ల మధ్య కరెంట్ ప్రవహిస్తుంది. దీంతో బల్బు వెలుగుతుంది. ఒక్కో బటన్ సెల్ సుమారు 50 గంటలపాటు బల్బుని వెలిగిస్తుంది. పువ్వులు, కొవ్వొత్తులు, కుందులు ఇలా రకరకాల ఆకారాల్లో నీటి దీపాలు లభ్యమవుతున్నాయి. పండుగ రోజునే కాదు చిన్న ఫంక్షన్లు, పూజలు, ఇతర వేడుకల సమయాల్లో; గృహాలంకరణకు కూడా ఈ నీటి దీపాలను వెలిగించుకోవచ్చు.



జర్మనీలో పారిశ్రామికవేత్తలతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

రాష్ట్రంలో పెట్టుబడులకు జర్మనీ సిద్ధం!

» మంత్రి కొండపల్లి.. అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశాలు

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): జర్మనీకి చెందిన పారిశ్రామికవేత్తలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చెప్పారు. ఐదు రోజులుగా జర్మనీ, స్విట్జర్లాండ్‌లలో పర్యటిస్తున్న ఆయన శనివారం జ్యూరిచ్, ఫ్రాంక్‌ఫర్ట్, బెర్లిన్‌లలో ఉన్నతస్థాయి సమావేశాల్లో పాల్గొన్నారు. ఫ్రాంక్‌ఫర్ట్ వాణిజ్య పరిశ్రమల చాంబర్ డైరెక్టర్, సీనియర్ ప్రతినిధులతో చర్చించారు. జర్మన్-ఏపీ పారిశ్రామికవేత్తల మధ్య వ్యాపార సహకారం, ఉమ్మడి వ్యాపారాలను సులభతరం చేయడానికి విజయవాడలో జర్మనీకి చెందిన చాంబర్ ఆఫ్ కామర్స్ ఏపీ చాప్టర్‌ను స్థాపించాలని కోరినట్లు మంత్రి తెలిపారు. ఐక్యరాజ్యసమితి పారిశ్రామికాభివృద్ధి సంస్థ(యునిడో) ప్రతినిధులతోను, ఫ్రాంక్‌ఫర్ట్‌లోని యాక్సెంచర్ ఇండో-జర్మన్ పారిశ్రామికవేత్తలతోనూ మంత్రి శ్రీనివాస్ చర్చలు జరిపారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు.

నెల్లూరు టీడీపీ నేతలపై అధిష్ఠానం సీరియస్

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): నెల్లూరు టీడీపీ నేతలు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి నడుమ వివాదం టీడీపీ కేంద్ర కార్యాలయానికి చేరింది. శనివారం వారిని కార్యాలయానికి పిలిపించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్.. పరస్పరం ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంపై సీరియస్ అయ్యారు. క్రమశిక్షణకు టీడీపీ పెట్టింది పేరని, అలాంటి పార్టీలో వ్యక్తిగత కక్షలతో పరస్పరం విమర్శలు చేసుకుంటూ పార్టీని రోడ్డున పడేయడం ఏమిటని నిలదీశారు. మరోసారి ఇలాంటిది పునరావృతమైతే కఠినచర్యలు తప్పవని పార్టీ అధినేత చంద్రబాబు స్పష్టంగా తెలియజేయమన్నారని చెప్పారు. నెల్లూరు జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్‌తోనూ పల్లా మాట్లాడారు.

కులాలకు ఆపాదించడం సిగ్గుచేటు

» గుడ్లూరు ఘటనపై కందుకూరు నియోజకవర్గ కాపు నేతలు

కందుకూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఇద్దరు స్నేహితుల మధ్య తలెత్తిన విభేదాలు, ఆపై జరిగిన దుర్ఘటనకు కులాలకు ఆపాదించాలని కొందరు ప్రయత్నం చేయడం సిగ్గు చేటని కందుకూరు నియోజకవర్గ కాపునేతలు మండిపడ్డారు. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దారకానిపాడు ఘటన నేపథ్యంలో శనివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఘటన బాధాకరమని, బాధిత కుటుంబానికి మద్దతు తెలియజేస్తున్నారని చెప్పారు. చనిపోయిన తిరుమణిశెట్టి లక్ష్మయ్యనాయుడు కూడా టీడీపీ కార్యకర్త అని పేర్కొంటూ అతడి సభ్యత్వ కార్డును వారు చూపించారు. అయితే దుర్ఘటన పేరు చెప్పి కొంతమంది రెండు కులాల మధ్య, రెండు పార్టీల మధ్య చిచ్చు పెట్టేందుకు కుటిలయత్నాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. వారి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ ఘటనలో ఇద్దరు స్నేహితుల మధ్య వ్యక్తిగత, ఆర్థిక అంశాలు ఉన్నాయని, దుశ్చర్యకు పాల్పడ్డ నిందితులను పోలీసులు వెంటనే అరెస్టు చేశారని వెల్లడించారు. ప్రభుత్వపరంగా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు కూడా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రయత్నిస్తున్నారని కాపునేతలు పేర్కొన్నారు. అయితే ఎమ్మెల్యేపై కొందరు ఆరోపణలు చేస్తూ ఒక కులానికి ఈ దుర్ఘటనను ఆపాదించాలని చూస్తుండటాన్ని నియోజకవర్గ కాపు నేతలుగా సహించబోమన్నారు.



విలేకరులతో కందుకూరు కాపు నేతలు

హరిత టపాసులతో దీపావళి వెలుగులు

» ప్రజలకు పీసీబీ చైర్మన్ కృష్ణయ్య పిలుపు

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగను ప్రతి ఒక్కరూ హరిత టపాసులతో జరుపుకోవాలని, కాలుష్య రహిత పర్యావరణ కోసం సహకరించాలని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. గ్రీన్ క్రాకర్స్‌నే తయారు చేయడం, అమ్మడం చేయాలని సూచించారు. బాణాసంచా అమ్మకం, వినియోగంపై కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖలకు పీసీబీ శనివారం సర్క్యులర్ జారీచేసింది. దీనిపై చైర్మన్ కృష్ణయ్య వివరిస్తూ.. సాధారణ బాణసంచా వల్ల కంటికి కనిపించని అతి సూక్ష్మ ధూళి కణాలు, సల్ఫర్ డై ఆక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటివి అధిక మొత్తంలో విడుదలై, వాయు కాలుష్యానికి కారణమౌతాయన్నారు. సంప్రదాయ టపాసుల తయారీలో సల్ఫర్, పొటాషియం నైట్రేట్ వంటివి వినియోగిస్తారని, గ్రీన్ క్రాకర్లలో ఈ రసాయన సమ్మేళనం అతి తక్కువ మోతాదులో ఉంటుందన్నారు. బాక్సులపై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే అందులోవి గ్రీన్ క్రాకర్స్ అవునో కాదో తెలుస్తుందని, వాటినే ప్రజలు కొనుగోలు చేయడం ఉత్తమమని పేర్కొన్నారు.

గనుల శాఖ డైరెక్టర్‌గా చంద్రశేఖర్

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్‌గా డబ్ల్యూటీ చంద్రశేఖర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం చంద్రశేఖర్ గనుల శాఖలో అదనపు డైరెక్టర్ హోదాలో పనిచేస్తున్నారు. ఈమేరకు గనుల శాఖ ఇన్‌చార్జి ముఖ్య కార్యదర్శి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.



ఆయన మాటల్లోనే విందాం!

విశాఖకు గూగుల్ డేటా హబ్ గురించి ప్రభుత్వం ఏమంటోంది.. వైసీపీ నేతలు ఏమంటున్నారనే విషయాన్ని కాసేపు పక్కనపెడదాం! ఇటీవల వందలమంది సమక్షంలో జరిగిన ఒక సదస్సులో గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ ఏమన్నారో విందాం! "నేను దక్షిణాది రాష్ట్రాల్లో రైలులో ప్రయాణించేవాడిని. అక్కడ వైజాగ్ అనే నగరం ఉంది. సముద్ర తీరాన ఉన్న అందమైన నగరమది. బాగా అభివృద్ధి చెందుతోంది. విశాఖ కేంద్రంగా అమెరికా బయట అతిపెద్ద ఏఐ ఇన్వెస్ట్‌మెంట్ ప్రకటించాం. ఇది 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి! ఈ ప్రాజెక్టులో 80 శాతం హరిత ఇం ధనం వినియోగిస్తాం. సముద్ర గర్భంలో కేబుల్స్ వస్తాయి. ఈస్థాయి పెట్టుబడితో ఆ ప్రాంత ముఖచిత్రం పూర్తిగా మా రే అవకాశముంది. విశాఖపట్నంలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు ఒక గొప్ప మైలురాయి.' - సుందర్ పిచాయ్

గట్టిగా తిప్పికొట్టండి!

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ కార్యకలాపాలతోపాటు వైసీపీ చేస్తున్న కుట్రలు, దుష్ప్రచారాలపైనా పార్టీ నేతలకు ఆయన దిశానిర్దేశం చేశారు. "కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ఒకప్పుడు వైసీపీ వైపు ఉన్న దళితులు క్రమేణా ఆ పార్టీకి దూరమవుతున్నారు. దీంతో వారిని రెచ్చగొట్టేందుకు జగన్ పలు కుట్రలకు తెరదీశారు. చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో దళితుల ఆరాధ్యదైవం అంబేడ్కర్ విగ్రహాన్ని తన పార్టీ సర్పంచితో తగులబెట్టించి, ఆ నెపాన్ని మనపై వేసేందుకు ప్రయత్నం చేశారు. ఇలాంటి నేర మనస్తత్వం ఉన్న వైసీపీని.. జగన్‌ను.. సమర్థవంతంగా ఎదుర్కోవడంలో మ్‌నం తడబడుతున్నాం" అని సీఎం పేర్కొన్నారు. నకిలీ మద్యం కేసులో ఆరోపణలు వచ్చిన వెంటనే టీడీపీ నియోజకవర్గ స్థాయి నేతను సస్పెండ్ చేశామని, కానీ వైసీపీ అంబేడ్కర్ విగ్రహాన్ని దహనం చేసిన తమ పార్టీ సర్పంచిపై కనీస చర్యలు తీసుకోకుండా ఆయనను వెనకేసుకొస్తోందని విమర్శించారు. ఈ విషయాన్ని దళితుల్లోకి బలంగా తీసుకెళ్లాల్సి ఉండగా, ఆ పనిచేయడంలో పూర్తిగా విఫలమయ్యామని సీఎం వ్యాఖ్యానించారు. "అధికారంలో ఉండగా వైసీపీ నేతలు దళితులను హత్యలు చేయడమే కాకుండా, చంపేసిన దళితులను డోర్ డెలివరీ కూడా చేశారు. ఐదేళ్ల పాలనలో దళితులపై వైసీపీ చేసినన్ని అరాచకాలు గతంలో ఎప్పుడూ చూడలేదు. మళ్లీ అధికారం కోసం దళితులను పావులుగా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటి కుట్రలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలి. పార్టీ కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు ఇలాంటి అంశాలపై నేతలకు సమాచారం.. సూచనలు అందిస్తుండాలి" అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..



ఉర్సు మహోత్సవాలకు చంద్రబాబును ఆహ్వానిస్తున్న మత పెద్దలు

లిక్కర్ స్కామ్ నుంచి దృష్టి మరల్చేందుకే..

"ఐదేళ్ల పాలనలో లిక్కర్ స్కామ్‌తో రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టడమే కాకుండా ప్రజల ఆరోగ్యంతో వైసీపీ నేతలు చెలగాటమాడారు. మనం అధికారంలోకి రాగానే ఈ స్కామ్ గుట్టురట్టు చేశాం. వైసీపీ నేతలు ఈ కేసులో వరుసగా జైలుకు పోతున్నారు. దీని నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు నకిలీమద్యాన్ని వైసీపీ నేతలతో తయారుచేయించి, నెపాన్ని మనపై నెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇలాంటి విషయాల్లో మనం అప్రమత్తంగా ఉండాలి. ఏం జరుగుతుందో ప్రజలకు సవివరంగా వివరించాలి."

పీపీపీ విషయంలోనూ కుట్రలే..

"మెడికల్ కాలేజీల పీపీపీ విధానం విషయంలో వైసీపీ నేతల దుష్ప్రచారాన్ని మనం సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నాం. ప్రభుత్వం వాటిని నిర్మించాలంటే కనీసం పది, పదిహేనేళ్లు పడుతుంది. పీపీపీ విధానంలో రెండున్నరేళ్లలోనే పూర్తి చేయవచ్చు. అదే సమయంలో ప్రభుత్వం నిర్వహించిన దానికంటే ఈ విధానంలో 150 సీట్లు ఎక్కువగా పేద విద్యార్థులకు అందుబాటులోకి వస్తాయి. అలాగే 70 శాతం వైద్యసేవలు పూర్తి ఉచితంగా అందివ్వగలుగుతాం. 33 ఏళ్ల తర్వాత కాలేజీ, ఆస్పత్రి భవనాలన్నీ ప్రభుత్వపరమవుతాయి. ఈ విషయాలన్నింటినీ సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నాం. చిన్నపాటి కోడికత్తి గాయానికే జగన్ ఎక్కడికి వెళ్లారో ప్రజలందరికీ తెలుసు. వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి తల్లి అస్వస్థతకు గురైతే ఆమెను ఎక్కడ చేర్చారు? జగన్ కానీ, అవినాశ్ రెడ్డి తల్లి కానీ ప్రభుత్వ ఆస్పత్రులకు ఎందుకు వెళ్లలేదు? కార్పొరేట్ ఆస్పత్రులకే ఎందుకు వెళ్లారు? వీరికి చిన్నపాటి గాయాలకు సైతం కార్పొరేట్ వైద్యం కావాలి. పేదలకు మాత్రం కార్పొరేట్ వైద్యం అందుబాటులో ఉండకూడదా? ఈ విషయాలను బలమైన ఉదాహరణలతో ప్రజల్లోకి తీసుకెళ్లండి" అని చంద్రబాబు నిర్దేశించారు.

టీడీపీ కార్యాలయ భవనాల పరిశీలన

టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రెండు భవనాలను సీఎం చంద్రబాబు పరిశీలించారు. కొత్తతరం నాయకులను తయారుచేయడానికి ఈ భవనాల్లో చేస్తున్న ఏర్పాట్లను చంద్రబాబు సవివరంగా అడిగి తెలుసుకున్నారు. పార్టీ శ్రేణుల శిక్షణ తరగతులను త్వరగా పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, కార్యాలయానికి వచ్చినవారికి చక్కని వసతి, వారి ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు తగిన ఏర్పాట్లు ఉండాలని సూచించారు. కార్యాలయం చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుచేస్తే, రాత్రిపూట బస చేసేవారు ఉదయాన్నే వాకింగ్ చేసేందుకు అవకాశం ఉంటుందని సూచించారు. లైబ్రరీ, సమావేశ మందిరాల్లో ఏర్పాట్లనూ సీఎం పరిశీలించి కొన్ని సూచనలు చేశారు.

అమీన్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలకు రండి

» చంద్రబాబును ఆహ్వానించిన దర్గా పీఠాధిపతి

అమరావతి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కడప అమీన్ పీర్ దర్గా ఉర్సు మహోత్సవాలకు రావాల్సిందిగా సీఎం చంద్రబాబును దర్గా పీఠాధిపతి హజ్రత్ కేఎస్ఎస్ ఆరిఫుల్లా హుస్సేనీ ఆహ్వానించారు. శనివారం సచివాలయంలో సీఎంను ఆరిఫుల్లా కలిశారు. జాతీయస్థాయిలో పేరున్న ఈ ఉత్సవాలు నవంబరు 5 నుంచి 10 వరకు జరుగుతాయని, వాటికి తప్పనిసరిగా రావాలని సీఎంను కోరారు. ఉర్సు మహోత్సవ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్న సీఎం, ప్రభుత్వపరంగా తగిన సహకారం అందించాలని అధికారులను ఆదేశించారు. సీఎంను కలిసినవారిలో అమీన్ పీర్ దర్గా మేనేజర్ మొహ్మద్ అలీఖాన్ తదితరులు ఉన్నారు.

విశాఖకు గూగుల్ ప్రతినిధులు

» డేటా సెంటర్లకు కేటాయించిన భూముల పరిశీలన

విశాఖపట్నం, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): దిగ్గజ టెక్నాలజీ సంస్థ గూగుల్ ప్రతినిధులు శనివారం విశాఖపట్నం వచ్చారు. జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులను కలిశారు. విశాఖ జిల్లాలోని అడవివరం, ఆనందపురం మండలం తర్లువాడ, అనకాపల్లి జిల్లాలోని రాంబిల్లిలో గూగుల్ డేటా సెంటర్లు ఏర్పాటు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రెవెన్యూ అధికారులతో కలసి కంపెనీ ప్రతినిధులు ఆయా ప్రాంతాలను సందర్శించారు. కాగా తొలుత తర్లువాడలోనే పనులు ప్రారంభించాలని గూగుల్ నిర్ణయించినట్టు తెలిసింది. దీనిపై త్వరలో ప్రకటన చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

కొత్తగా 106 పీజీ వైద్య సీట్లు

» ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అదనపు కేటాయింపు

» ఐదు కొత్త కళాశాలల్లో 60 సీట్లకు ఎన్ఎంసీ అనుమతి: సత్యకుమార్

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పీజీ సీట్లు భారీగా పెరిగాయని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు. గైనిక్, జనరల్ మెడిసిన్, ఇతర స్పెషాలిటీ కోర్సుల్లో ప్రస్తుతమున్న వాటికి అదనంగా 106 సీట్ల భర్తీకి జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. కొత్తగా అడ్మిషన్లు చేపట్టిన ఐదు కళాశాలల్లో 60 సీట్లు వచ్చాయని తెలిపారు. పీజీ వైద్య విద్యలో ప్రస్తుతం ప్రభుత్వ కాలేజీల్లో 1,763 బ్రాడ్ స్పెషాలిటీ, నాలుగు డిప్లొమా కోర్సు సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. అదనపు సీట్ల కేటాయింపు విషయమై కేంద్ర ఆరోగ్య మంత్రి నడ్డాతో స్వయంగా చర్చించామన్నారు. పీజీ వైద్య విద్యలో అదనపు సీట్ల మంజూరు కోసం అనుమతి కోరుతూ కూటమి ప్రభుత్వం గతేడాది చివర్లో కళాశాలల వారీగా ఎన్ఎంసీకి దరఖాస్తు చేసిందని మంత్రి వివరించారు. ఈ మేరకు ఎన్ఎంసీ నుంచి తాజాగా వచ్చిన సమాచారంలో 11 ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కలిపి కొత్తగా 106 సీట్లు వచ్చాయని పేర్కొన్నారు. జనరల్ మెడిసిన్‌లో 20 సీట్లు, గైనిక్‌లో 20, పీడియాట్రిక్స్ విభాగంలో 26, ఎనస్థీషియాలో 12, రేడియాలజీలో 4 సీట్లతో పాటు మరికొన్ని విభాగాల్లో అదనపు సీట్లను ఎన్ఎంసీ మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో మచిలీపట్నం మెడికల్ కాలేజీకి 12, నంద్యాలకు 16, రాజమండ్రికి16, విజయనగరానికి12, ఏలూరుకాలేజీకి నాలుగుసీట్లు కేటాయించిందని వివరించారు. గుంటూరు మెడికల్ కాలేజీలో రేడియాలజీ 4, ఆంధ్రా మెడికల్ కళాశాలలో ఎమర్జెన్సీ మెడిసిన్ 4, పీడియాట్రిక్‌లో 4 సీట్లు చొప్పున వచ్చాయి. అనంతపురం వైద్య కళాశాలకు 15, కడప 7, కర్నూలు 4, శ్రీకాకుళం 8 చొప్పున సీట్ల అదనంగా వచ్చాయి.

ప్రతి ఇంటికీ రక్షిత తాగునీరు!

పక్కా ప్రణాళికలతో జల్ జీవన్ మిషన్ పనులు.. ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బందికి మొట్టమొదటిసారిగా శిక్షణ

» డిప్యూటీ సీఎం పవన్ చొరవతో గడువు పొడిగించిన కేంద్రం

(అమరావతి-ఆంధ్రజ్యోతి)

రాష్ట్రవ్యాప్తంగా జల్‌జీవన్ మిషన్ పనులు వేగం పుంజుకున్నాయి. ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు, ప్రతి గ్రామానికి రక్షిత నీటి భద్రత లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈ పనుల వేగవంతానికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పక్కా ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. ప్రతి గ్రామీణ కుటుంబానికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించే విధంగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. సిబ్బంది సామర్థ్యాల పెంపు, నీటి నాణ్యత, శుద్ధి, సరఫరాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామీణ రక్షిత తాగునీటి సరఫరా విభాగం సిబ్బందిలో అంతర్గత సామర్థ్యాలు పెంచేలా క్షేత్రస్థాయిలో చిన్న ఉద్యోగి నుంచి రాష్ట్రస్థాయిలోని ఉన్నత ఇంజనీర్ వరకు శిక్షణ ఇస్తున్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం జల్‌జీవన్ మిషన్ లక్ష్యాలను దెబ్బతీస్తే...పవన్‌కల్యాణ్ కృషి, ప్రణాళిక జల్‌జీవన్ మిషన్‌కు కొత్త ఉత్సాహాన్ని ఇస్తోంది. గత ప్రభుత్వ ధోరణి కారణంగా నిధులు మురిగిపోయే పరిస్థితి తలెత్తగా...సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభ్యర్థనలతో కేంద్రం జల్‌జీవన్ మిషన్ పథకం నిర్దేశిత గడువును నాలుగేళ్లపాటు పొడిగించింది. ఈ ఏడాది ఐదు జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లతో పనులు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే కోటి మంది దాహార్తి తీరుతుంది. దీంతో రానున్న 30 ఏళ్ల కాలానికి, 1.21 కోట్ల మందికి రక్షిత తాగునీరు ఇవ్వాలన్న సంకల్పం నెరవేరనుంది.

ప్రకాశం జిల్లాలో అతి పెద్ద ప్రాజెక్టు..

ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతానికి తాగునీటి కష్టాలు తీర్చడమే లక్ష్యంగా జల్‌జీవన్ మిషన్ పథకం కింద జూలై 4వ తేదీ రూ.1,290 కోట్లతో మెగా ప్రాజెక్టుకు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఫ్లోరైడ్ సమస్యతో ఇబ్బందిపడుతున్న పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజల తాగునీటి అవసరాలు ఈ ప్రాజెక్టుతో తీరుతాయి. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రకాశం జిల్లాలో ఇంత పెద్ద తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించలేదు. అలాగే, ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, గుంటూరు, చిత్తూరు జిల్లాల్లోనూ తాగునీటి సరఫరా మెగా ప్రాజెక్టులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయి. ప్రతి ప్రాజెక్టును పవన్ కల్యాణ్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మొట్టమొదటసారిగా సిబ్బందికి నీటి భద్రత, నాణ్యత పెంపు, సుస్థిర నిర్వహణ, వ్యర్థ జలాల పునర్వినియోగం, క్షేత్రస్థాయి పరిశీలన తదితర అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఎస్ఈ, ఈఈ స్థాయి అధికారుల నుంచి జిల్లా స్థాయిలో డిప్యూటీ ఎంపీడీఓలు, ఏఈ స్థాయి వరకు సుమారు 1400 మందికి శిక్షణ పూర్తి చేశారు. గ్రామస్థాయి సిబ్బందికి నవంబరు, డిసెంబరుల్లో శిక్షణ ఇవ్వనున్నారు. తక్కువ ఖర్చుతో నాణ్యమైన తాగునీటి సరఫరాకు సాంకేతిక వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు. రోజుకు ప్రతివ్యక్తికి 55 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలన్న ప్రధాని సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ జల్‌జీవన్ మిషన్ పనులను ముందుకు తీసుకెళ్తున్నారు.

దశలవారీగా సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు



'ఉద్యోగులకు మంచి చేయాలనే ఉద్దేశంతో సీఎం నిర్వహించిన ఈ సమావేశాన్ని స్వాగతిస్తున్నాం. ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉంది. అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు. దీపావళికి ముందు ఉద్యోగులు, పోలీసులకు సీఎం తీపి కబురు చెప్పి, ఆ కుటుంబాల్లో దీపావళి వెలుగులు నింపారు. పీఆర్సీ కమిటీ చైర్మన్ ఎంపికను తనకు వదిలేయాలని సీఎం చెప్పారు. మంత్రివర్గ ఉపసంఘాన్ని ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని ఆదేశించారు. త్వరలోనే మరోసారి మంత్రివర్గ ఉపసంఘంతో కూర్చుని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకుంటాం. ఉద్యోగుల సమస్యలపై సరైన సమయంలో స్పందించినందుకు సీఎంకు, మంత్రివర్గ ఉపసంఘానికి, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు.'

- ఎ.విద్యాసాగర్, రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీఎన్‌జీవో అసోసియేషన్, చైర్మన్, ఏపీ జేఏసీ

ఆ ఐదేళ్లలో కనిపించని ఆనందాన్ని ఇప్పుడు చూస్తున్నాం



'గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కనిపించని ఆనందాన్ని ఇప్పుడు మేం చూస్తున్నాం. దీపావళికి ఉద్యోగులకు ఏదో ఒకటి చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం తీసుకున్న చొరవ మాకు సంతోషాన్ని ఇచ్చింది. గత ఐదేళ్లలో సీఎం ఎప్పుడూ ఇలా ఉద్యోగ సంఘాలతో కూర్చున్న దాఖలాల్లేవు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఉద్యోగ సంఘాలతో చర్చించిందీ లేదు. మొదటిసారి ఉద్యోగులు అడక్కుండానే ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మేం ఊహించిన దానికన్నా మెరుగ్గా స్పందించారు. మళ్లీ 2014-19 నాటి పరిస్థితులను చూస్తున్నాం.'

- బొప్పరాజు వెంకటేశ్వర్లు, చైర్మన్, ఏపీజేఏసీ, అమరావతి

సీఎం చంద్రబాబు ఉద్యోగుల పక్షపాతి

'చంద్రబాబు ఉద్యోగుల పక్షపాతి అని నిరూపించుకున్నారు. మా కుటుంబ పెద్దగా ఉంటూ ఉద్యోగులకు అన్ని విధాలా న్యాయం చేస్తారన్న నమ్మకముంది. సీఎం ఆదేశాలు పాటిస్తూ రాష్ట్రాభివృద్ధిలో మా వంతు పాత్ర పోషిస్తాం.'

- జి.రామకృష్ణ, మాజీ కార్యదర్శి, ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం

మిగిలిన సమస్యలూ త్వరగా పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం: యూటీఎఫ్, ఏపీటీఎఫ్

యూటీఎఫ్, ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు, హృదయరాజు మాట్లాడుతూ, 'ఉపాధ్యాయులకు ఊరటనిచ్చేలా సీఎం సానుకూల నిర్ణయాలు తీసుకున్నారు. మిగిలిన సమస్యలు త్వరగా పరిష్కరిస్తారని ఆశిస్తున్నాం' అని అన్నారు. 2004 సెప్టెంబరుకి ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానం అమలు చేస్తామని చెప్పడంపై ఏపీసీపీఎస్ఈఏ రాష్ట్ర నేతలు కోరుకొండ సతీశ్, సీఎం దాస్ హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం ముగ్గురు ఐపీఎస్‌లకు మాత్రమే పాత పెన్షన్ విధానం అమలు చేసిందని, కూటమి ప్రభుత్వ నిర్ణయంతో 11 వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, ఆంధ్ర పెన్షనర్స్ పార్టీ అధ్యక్షుడు సుబ్బరాయన్ పాలంకి తదితరులు వేర్వేరు ప్రకటనల్లో ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు.



వెంకటేశ్వర్లు, హృదయరాజు

ఉద్యోగులకు దీపావళి ధమాకా.. ఒక డీఏ కానుక

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చంద్రబాబు వారితో భేటీ అయ్యారు. ఒక విడత డీఏతో సహా అనేక నిర్ణయాలను స్వయంగా ప్రకటించారు. ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు రాగానే పీఆర్సీని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా పోలీసులకు ఒక విడత ఈఎల్స్(ఆర్జిత సెలవులు) ఇస్తామని, దీన్ని రెండుసార్లుగా నవంబరులో రూ.105 కోట్లు, జనవరిలో రూ.105 కోట్లు చెల్లిస్తామని సీఎం చెప్పారు. ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్న హెల్త్‌కార్డు సేవలను 60 రోజుల్లో వారి అవసరాలకు తగినట్టుగా మెరుగుపరుస్తామని తెలిపారు. అలాగే, 180 రోజుల చిన్నారుల సంక్షరణ సెలవుల(చైల్డ్‌కేర్ లీవు)ను వారు రిటైర్ అయ్యేలోగా ఎప్పుడైనా వాడుకోవచ్చని వెల్లడించారు. ఉద్యోగ సంఘాల కార్యాలయాలకు ఒకప్పుడు ఆస్తిపన్నుకి మినహాయింపు ఇచ్చామని, తర్వాత మునిసిపాలిటీల్లో ఆస్తి పన్ను కట్టాలంటూ వారికి జరిమానాల మీద జరిమానాలు వేశారని చెప్పారు. ఇప్పుడు వాటన్నింటినీ రద్దు చేస్తున్నామని, ఇకపై ఆస్తిపన్ను కట్టాల్సిన అవసరం లేకుండా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫ్యాన్, వాచ్‌మెన్, అటెండర్, జూనియర్ అసిస్టెంట్, ప్లంబర్ విధులు నిర్వహించే ఉద్యోగాల పేర్లు గౌరవప్రదంగా మార్చుతామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. 2004కి ముందు ఇచ్చిన నోటిఫికేషన్ ద్వారా భర్తీ అయి, ఉద్యోగాల్లోకి వచ్చిన వారికి ఓపీఎస్ వర్తించేలా సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం అమలుచేసేందుకు మంత్రి వర్గ ఉపసంఘం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఉద్యోగుల ఇతర సమస్యలపై కూడా ఈ కమిటీ ఎప్పటికప్పుడు చర్చించి సరైన నిర్ణయాలు తీసుకుంటుందని వెల్లడించారు. కాగా, పోలీసులకు 4 విడతల సరెండర్ లీవుల సొమ్ము చెల్లించాలి. ఒక్కొక్క విడతకు దాదాపు రూ.210 కోట్ల చొప్పున మొత్తం రూ.835 కోట్లు ఉంటుందని ముఖ్యమంత్రి వివరించారు.

మొత్తం డీఏల బాకీ ఇదీ!

» ఉద్యోగులకు మొత్తం నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి.
» 1-1-2024న ప్రకటించిన 3.64 శాతం చొప్పున రూ.3527 కోట్లు.
» 1-7-2024న ప్రకటించిన 2.73 శాతం చొప్పున రూ.1,393.84 కోట్లు.
» 1-1-2025న ప్రకటించిన 2.73 శాతం మేరకు రూ.1,132 కోట్లు.
» 1-7-2025న ప్రకటించిన 2.73 శాతం చొప్పున రూ.453 కోట్లు.
» ఉద్యోగులకు మొత్తం డీఏల బకాయి రూ.7,000 కోట్లు.

ఇతర రాష్ట్రాల్లో తగ్గిస్తున్నారు!

దక్షిణాది రాష్ట్రాలన్నీ తమ ఉద్యోగుల జీతాలు, పెన్షన్లు, ఇతర నిర్వహణ ఖర్చులు తగ్గించుకుంటూ, వాటిని మూలధనంగా ఖర్చు చేస్తూ ఆదాయం సంపాదిస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. కానీ, రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉనాయన్నారు. ఈ విషయం ప్రతి ఉద్యోగికీ, ప్రజలకు అర్థం కావాలన్నారు. "దాపరికం లేదు. ప్రజల పక్షాన ట్రస్టీగా పనిచేస్తున్నాం. ఎక్కడా ఎవరినీ కించపరచడం లేదు. 2024-25లో మనరాష్ట్రం సొంత ఆదాయంలో జీతాలు, పెన్షన్లు, ఇతర నిర్వహణ ఖర్చులు 93 శాతానికి చేరా యి. 2025-26లో 93.5 శాతం ఉన్నాయి. 2024-2 5లో రూ.51,462 కోట్లు, 2025-26లో రూ.51,202 కోట్లు మానవ వనరుల(హెచ్ఆర్)కు ఖర్చు పెడుతున్నాం. కానీ, 2020-21లో తమిళనాడు 63 శాతం ఉన్న హెచ్ఆర్ ఖర్చును ఇప్పుడు 42 శాతానికి, కేరళ 106 శాతం నుంచి 68 శాతానికి, కర్ణాటక 49 శాతం నుంచి 38 శాతానికి, తెలంగాణ 58 శాతం నుంచి 38 శాతానికి తగ్గించుకున్నాయి. ఏపీలో మాత్రం పరిస్థితులు రివర్స్‌లో ఉన్నాయి. జీఎస్‌డబ్ల్యూఎస్ వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు. ఆప్కాస్, ఆర్టీసీ అన్ని కలిపి రూ. 10,0 00 కోట్ల అదనపు ఖర్చు వచ్చి చేరింది. ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగలేదు. 94 కేంద్ర ప్రాయోజిత పథకాలకు వైసీపీ హయాంలో డబ్బులివ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాక రూ.9,371 కోట్లు ఖర్చు చేసి వాటిని పునరుద్ధరించాం. జల్‌జీవన్ మిషన్‌పై కేంద్రం రూ.2 లక్షల కోట్లు ఖర్చు పెడితే రాష్ట్రంలో కేవలం రూ.2,000 కోట్లు కూడా జరగలేదు." అని సీఎం అన్నారు.

> ప్రజల పక్షాన ట్రస్టీగా పనిచేస్తున్నాం. ఎవరినీ కించపరచడం లేదు. 2024-25లో జీతాలు, పెన్షన్లు, ఖర్చులు 93 శాతానికి చేరాయి. 2025-26లో 93.5 శాతానికి పెరిగాయి. 2024-25లో రూ.51,462 కోట్లు, 2025-26లో రూ.51,202 కోట్లు హెచ్‌ఆర్‌కు ఖర్చు పెడుతున్నాం. - సీఎం చంద్రబాబు

తప్పులు సరిచేస్తున్నాం..

16 నెలలుగా రూ.15,920 కోట్ల పెండింగ్ సొమ్మును చెల్లించామని సీఎం చంద్రబాబు చెప్పారు. పాత బిల్లులన్నీ రూ.23,556 కోట్లు సిస్టమ్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. పునరుద్ధరించిన కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.9,371 కోట్లు ఖర్చు పెట్టినట్టు తెలిపారు. ఆర్థిక సంఘం గ్రాంట్లు రూ.2,793 కోట్లు చెల్లించామన్నారు. "సంక్షేమ కార్యక్రమాలు 'సూపర్-6' అమలు చేశాం. ఉద్యోగుల బాధ్యత కూడా మాదే. మనసుంది కానీ మార్గం లేదు. ఇవ్వలేని పరిస్థితి తీసుకొచ్చారు. కారణాలు ఏవైనా కావచ్చు దక్షిణాదిలో వెనుకబడిపోతున్నాం. ఆదాయం పెరగాలి. అభివృద్ధి కూడా ముందుకెళ్లాలి. ఒకప్పుడు రోడ్లన్నీ గుంతలే. అవి వేరే రాష్ట్రాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కానీ, ఆ సమస్యను మనం అధిగమించాం. ఇది ప్రారంభం మాత్రమే." అని చంద్రబాబు తెలిపారు.

మాట్లాడితే చంపేస్తామని బెదిరించారు!

జగన్ పాలనలో అనుభవాలను సీఎంతో పంచుకున్న ఉద్యోగ సంఘాల నేతలు

సీఎం చంద్రబాబుతో భేటీ సందర్భంగా పలు ఉద్యోగ సంఘాల నాయకులు గత జగన్ పాలనలో తమకు ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. ఓ సంఘం నాయకుడు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం లో తమ సమస్యలపై నోరు విప్పనీయలేదని పేర్కొన్నారు. ఏద న్నా సరే.. బయటకు చెబితే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. మరో నేత స్పందిస్తూ.. జగన్ హయాంలో ఉద్యోగులకు స్వేచ్ఛ లేకుండా పో యిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఏ రోజూ తమ సమస్యలు పట్టించుకోలేదని తెలిపారు. మరో ఉద్యోగ సంఘం నాయకుడు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన 16 మాసాల్లోనే ఉద్యోగుల సంక్షేమం గురించి ఆలోచన చేస్తోందని సంతోషం వ్యక్తం చేశారు.

నూజివీడులో నకిలీ మద్యం?

- నియోజకవర్గంలోని మామిడి తోటలో తయారీ
- గన్నవరం వైన్‌షాప్‌లో 'బీర్ బ్రాండ్'పై వాగ్వాదం
- బాటిల్‌పై ఒక పేరు, మరో పేరుతో స్టిక్కర్

నూజివీడు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గంలో నకిలీ మద్యం తయారీ కలకలం రేపుతోంది. ఆగిరిపల్లి మండల పరిధిలో నూజివీడు-గన్నవరం నియోజకవర్గాల సరిహద్దులో అటవీ ప్రాంతం సమీపంలో ఉన్న మామిడి తోటలో తయారు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. శనివారం గన్నవరంలోని ఒక వైన్‌షాపులో బీర్ బాటిల్ కొనుగోలు చేసిన ఓ వినియోగదారుడు ఆ షాపులోనే ఉన్న సిట్టింగ్‌లో తాగడానికి వెళ్లాడు. బాటిల్‌పై ఒక పేరు, మరో పేరుతో స్టిక్కర్ ఉండటం గమనించి షాపు నిర్వాహకులను ప్రశ్నించాడు. ఈ సందర్భంగా కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. వినియోగదారుడు ఈ విషయాన్ని ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేశాడు. ఈ రెండు బ్రాండ్లు తయారు చేసేది ఒకే కంపెనీ అని, బాటిల్ రీ సైక్లింగ్‌లో జరిగిన పొరపాటు అని ఎక్సైజ్ కానిస్టేబుల్ సర్దిచెప్పినట్టు ప్రచారం జరుగుతోంది. మద్యం గోడౌన్ నుంచి వచ్చిన బాటిల్‌నే తాము విక్రయిస్తున్నట్లుగా సదరు మద్యం షాపు యజమాని చెప్పి చేతులు దులుపుకొన్నాడు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎక్సైజ్ కానిస్టేబుల్ చెప్పి వినియోగదారుడిని బుజ్జగించినట్లు సమాచారం.

జనార్దనరావు-జోగి

బలమైన మద్యం బంధం!

- ఒక్కొక్కటిగా బయటపడుతున్న ఆధారాలు
- ఇద్దరూ దర్జాగా కూర్చున్న ఫొటోలు వైరల్
- రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారు చేసినట్టు ఇప్పటికే అద్దేపల్లి వీడియో
- వాట్సాప్ చాటింగ్ వివరాలూ బయటకు
- మాజీ మంత్రి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు

(ఆంధ్రజ్యోతి-విజయవాడ)

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు, వైసీపీ మాజీ మంత్రి జోగి రమేశ్ మధ్య బలమైన బంధమే ఉంది.! ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని, సీఎం చంద్రబాబు కావాలని తనను ఇరికిస్తున్నారని జోగి రమేశ్ చెబుతున్నా.. మరోవైపు జనార్దనరావుతో ఆయనకు సన్నిహిత సంబంధాలున్నట్టుగా ఆధారాలు రోజుకొకటి బయటకు వస్తూనే ఉన్నాయి. ఓ కార్యక్రమంలో జోగి రమేశ్, జనార్దనరావు పక్కపక్కనే దర్జాగా కూర్చుని ఉన్న ఫొటోలు తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. 'జనార్దనరావు, నేను ఒకే వీధిలో ఉండటం వల్ల పరిచయాలు ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని నకిలీ మద్యం కేసులో నన్ను చేరుస్తున్నారు' అని కొద్ది రోజుల కిందట జోగి రమేశ్ పలు సందర్భాల్లో చెప్పారు. జనార్దనరావు వీడియో విడుదల చేసిన తర్వాత ఆయనలో కలవరం మొదలైంది. తనకేం సంబంధం లేదన్నట్టు జగన్ మీడియా ముందు హడావుడి చేశారు. అయితే జోగి రమేశ్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారు చేసినట్టు వీడియో ద్వారా అద్దేపల్లి జనార్దనరావు వెల్లడించాడు. ఆ తర్వాత జోగి రమేశ్‌తో వాట్సాప్ ద్వారా జనార్దనరావు చేసిన చాటింగ్ వివరాలు బయటపడ్డాయి. ఇప్పుడు జోగి రమేశ్ పక్కనే జనార్దనరావు కూర్చుని ఉన్న ఫొటోలు బయటకొచ్చాయి. ఈ కేసు నుంచి తప్పించుకోవడానికి జోగి నానా తంటాలు పడుతుంటే.. జనార్దనరావుతో ఉన్న నాటి బంధాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి.

దీపావళి తర్వాత జోగిపై ఫోకస్

నకిలీ మద్యం కేసులో ఇప్పటికే సుమారుగా 12 మందిని అరెస్ట్ చేశారు. వారంతా వివిధ జైళ్లలో రిమాండ్ ఖైదీలుగా ఉన్నారు. ముఖ్యంగా అద్దేపల్లి జనార్దనరావు, జగన్‌మోహనరావును విచారించడానికి 10 రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని ఎక్సైజ్ పోలీసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఈ నెల 22న తీర్పు రాబోతుంది. తనను జోగి రమేశ్ మోసం చేశారని ఇప్పటికే జనార్దనరావు వీడియోలో స్పష్టం చేశారు. పోలీసు విచారణలో జోగి రమేశ్‌కు సంబంధించి జనార్దనరావు చాలా తక్కువ విషయాలను వెల్లడించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. మిగిలిన విషయాలను కస్టడీలో రాబట్టడానికి ఎక్సైజ్ పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈ దశలోనే నకిలీ మద్యం తయారీపై ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇప్పటికే ఈ కేసులో జోగి రమేశ్ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. జనార్దనరావు త్వరలో వెల్లడించే వివరాలతో మరింత ఉచ్చు బిగిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన తర్వాత జోగి రమేశ్ రెండుమూడు రోజులు మాత్రమే జనబాహుళ్యంలో కనిపించారు. ఆ తర్వాత ఆయన ఎక్కడా మీడియా ముందుకు కాని, కార్యకర్తల ముందుకు కాని రాలేదు. జోగి అజ్ఞాతంలో ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. జనార్దనరావుతో జోగికి ఉన్న బంధాలకు సంబంధించి బయటపడుతున్న ఆధారాలు ఆయనలో కలవరాన్ని రేకెత్తిస్తున్నాయి.



ఓ కార్యక్రమంలో పక్కపక్కనే కూర్చుని ఉన్న జనార్దనరావు, జోగి రమేశ్



కట్టా సురేంద్రనాయుడును శుక్రవారం విచారణకు తీసుకెళుతున్న ఎక్సైజ్ పోలీసులు

అందరం కలిసే చేశాం

విచారణలో సురేంద్రనాయుడు ఒప్పుకోలు

మదనపల్లె/ములకలచెరువు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): అందరం కలిసే నకిలీ మద్యం వ్యవహారాన్ని నడిపించామని ఈ కేసులో నిందితుడు కట్టా సురేంద్రనాయుడు సిట్ అధికారులు, ఎక్సైజ్ ఉన్నతాధికారులకు వెల్లడించినట్టు తెలిసింది. "ములకలచెరువు నుంచి మా ఇంటి వద్దకే నకిలీ మద్యం బాటిళ్ల బాక్సులు పంపేవారు. నేను వాటిని పెద్ద తిప్పసముద్రం మండలంలోని బెల్ట్‌షాపులకు పంపేవాడిని. నా పేరు మీద ఉన్న మద్యం దుకాణాన్ని జయచంద్రారెడ్డి బావమరిది ఎం.గిరిధర్‌రెడ్డి నడిపారు. నా పేరున మద్యం దుకాణం టెండర్ కూడా వారే వేశారు. ములకలచెరువులోని రాక్‌స్టార్, నా పేరున ఉన్న ఆంధ్రా వైన్స్ మద్యం దుకాణం నిర్వహణను జనార్దన్‌రావు చూసుకునేవారు. నకిలీ మద్యం వ్యవహారం గుట్టుగా చేద్దామంటూ గిరిధర్‌రెడ్డి ద్వారా నన్ను జనార్దన్‌రావు కలిశారు" అని వెల్లడించినట్లు తెలిసింది. ఈ కేసులో తొలుత అరెస్టయిన పదిమంది నిందితులను విచారించేందుకు కోర్టు అనుమతితో ఎక్సైజ్ పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. వీరిని సిట్ అధికారి శ్రీనివాసరావు, కడప ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏసీ చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఎస్ జోగేంద్ర విచారించారు. నిందితులందరినీ కలిపి ఒకసారి, ఒక్కొక్కరిగా మరోసారి ప్రశ్నించి కీలక విషయాలు రాబట్టారు.

నేడూ సురేంద్రనాయుడు విచారణ

నకిలీ మద్యం కేసులో ఏ-3గా ఉన్న ఇబ్రహీంపట్నానికి చెందిన సయ్యద్ హాజీ నుంచి సిట్ అధికారి శ్రీనివాసరావు కీలక విషయాలను రాబట్టినట్లు తెలుస్తోంది. ఏ-1 అద్దేపల్లి జనార్దన్‌రావు సూచనతో తాను, కట్టా రాజుతో కలిసి తమిళనాడు, ఒడిశాకు చెందిన కూలీలను మొలకలచెరువు తీసుకొచ్చామని హాజీ వెల్లడించినట్లు సమాచారం. కాగా, తంబళ్లపల్లె కోర్టు ఇచ్చిన కస్టడీ గడువు శనివారంతో ముగియడంతో సురేంద్రనాయుడు మినహా మిగిలిన తొమ్మిది మంది నిందితులను ఎక్సైజ్ పోలీసులు మదనపల్లె సబ్‌జైలులో అప్పగించారు. కోర్టు సురేంద్రనాయుడును ఆదివారం వరకూ కస్టడీకి ఇచ్చింది.



కూచిపూడి కళాకారుల అభినయం

తరాలు మారినా కూచిపూడి వన్నె తగ్గదు: రాధేశ్యామ్

కళాపీఠంలో ఘనంగా ప్రపంచ కూచిపూడి దినోత్సవం

కూచిపూడి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): తరాలు మారినా వన్నె తగ్గనిది కూచిపూడి అని కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు వేదాంతం రాధేశ్యామ్ అన్నారు. శనివారం ప్రపంచ కూచిపూడి దినోత్సవాన్ని పురస్కరించుకుని కూచిపూడి గ్రామంలోని కళాపీఠంలో నాట్య సదస్సు నిర్వహించారు. సాయంత్రం శ్రీసిద్ధేంద్రయోగి కళావేదికపై పలు నాట్యాంశాలను ప్రదర్శించారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాధేశ్యామ్ కూచిపూడి పుట్టుక, విశిష్టత, యక్షగానాలు, కలాపాలు, నృత్య నాటకాలు, వ్యస్త నృత్యాంశాలు, పగటి వేషాలు తదితర అంశాలపై ప్రదర్శనాపూర్వక ప్రసంగం చేశారు. 'సేవ్ కూచిపూడి' ఆర్టిస్ట్ నిర్వాహకురాలు భావనా పెదప్రోలు, డాక్టర్ చింతా రవిబాలకృష్ణ, యేలేశ్వరపు శ్రీనివాస్, వెంపటి దుర్గాభవాని, డేగల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, కూచిపూడి శ్రీబాలాత్రిపుర సుందరీదేవి దేవస్థానం సహకారంతో కళావేదికపై ప్రదర్శించిన పలు నాట్యాంశాలు ఆకట్టుకున్నాయి. వేదాంతం రాధేశ్యామ్ సూత్రధారిగా కొనసాగిన 'భామాకలాపం' నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సత్యభామగా అక్షర దేవెళ్ల, శ్రీకృష్ణుడికి యశశ్రీ, మాధవిగా డేగల సాంబశివరావు హావభావాలు అబ్బురపరిచాయి.

ముగిసిన లీప్ క్రికెట్ టోర్నీ

- ఛాంపియన్‌గా శ్రీకాకుళం సన్‌రైజర్స్
- రన్నరప్‌గా కృష్ణా రాయల్స్

అమరావతి, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ సిబ్బందికి నిర్వహించిన లీప్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. రాష్ట్ర వ్యాప్తంగా 16 జట్లు తలపడ్డాయి. శనివారం హోరాహోరీగా జరిగిన ఫైనల్స్‌లో శ్రీకాకుళం సన్‌రైజర్స్ జట్టు విజయం సాధించగా.. కృష్ణా రాయల్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామంతోపాటు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకుంటే ఒత్తిడిని జయించవచ్చన్నారు. కేజీబీవీ సెక్రటరీ డి.దేవానందరెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.భానుమూర్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో ఎమ్మెల్యే

పుట్టా నుంచి 1.07 కోట్లు కాజేసిన కేటుగాళ్లు

- మనీ లాండరింగ్ కేసు పేరుతో భయపెట్టి, అరెస్టు చేస్తామంటూ బెదిరించి లూటీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మనీలాండరింగ్ చట్టాల ప్రకారం డిజిటల్ అరెస్టులు అనేవి లేవంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పదే పదే చెబుతోంది. సైబర్ నేరాలపై ప్రభుత్వం, పోలీసులు అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. అయినా దేశంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. వాళ్ల మాయలో పడి ప్రజలు కోట్ల రూపాయలు నష్టపోతూనే ఉన్నారు. తాజాగా సైబర్ నేరగాళ్ల బారిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పడ్డారు. ఉగ్రవాదుల బ్యాంకు లావాదేవీలతో ప్రమేయం ఉందంటూ మనీ లాండరింగ్ పేరు చెప్పి ఎమ్మెల్యేను సైబర్ నేరగాళ్ల ముఠా భయపెట్టింది. నకిలీ పత్రాలు చూపిస్తూ ఏక్షణంలోనైనా అరెస్ట్ చేస్తామని బెదిరించి రూ. 1.07 కోట్లు కొల్లగొట్టింది. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు హైదరాబాద్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ హైదరాబాద్ బంజారాహిల్స్ నివాసంలో ఉన్నపుడు ఈ నెల 10న ఉదయం 7.30 గంటల ప్రాంతంలో 9220373818 నంబర్ నుంచి ఆయనకు ఫోన్ వచ్చింది. ఫోన్ చేసిన వ్యక్తి తాను ముంబై క్రైం బ్రాంచ్ అధికారి గౌరవ్ శుక్లాగా పరిచయం చేసుకున్నాడు. మనీ లాండరింగ్ కేసుల దర్యాప్తులో భాగంగా ఇటీవల అరెస్ట్ చేసిన ఉగ్రవాది ఖాతా నుంచి మీ బ్యాంకు ఖాతాకు డబ్బు బదిలీ అయ్యిందని చెప్పి, దానికి సంబంధించి నోటీసులు, సీబీఐ అరెస్ట్ వారెంట్ అంటూ కొన్ని పత్రాలు చూపాడు. కొద్దిసేపటి తర్వాత మరో నంబర్ 7842581950 నుంచి వీడియో కాల్ చేసిన నేరగాడు, ముంబై సైబర్ క్రైం బ్రాంచ్ అధికారి విక్రమ్‌గా పరిచయం చేసుకున్నాడు. ఉగ్రవాది సదాఖాన్ ఖాతా నుంచి రూ.3కోట్లు మీ ఖాతాకు బదిలీ అయ్యాయని, ఈ కేసు విచారణకు ముంబై సైబర్ క్రైం కార్యాలయానికి రావాలంటూ భయపెట్టాడు. మీ బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేశామంటూ మరిన్ని నకిలీ పత్రాలు చూపాడు. దర్యాప్తునకు సహకరించకపోతే ఏక్షణంలోనైనా అరెస్ట్ చేస్తామంటూ బెదిరించాడు. బ్యాంకు ఖాతాను పరిశీలించాలంటూ పలు దఫాలుగా రూ. 1.07 కోట్లు తమ ఖాతాలకు బదిలీ చేయించుకున్నారు. తర్వాత పోలీస్ క్లియరెన్స్, క్రిమినల్ రికార్డ్ క్లియరెన్స్, క్లీన్ చిట్, మహిళల అక్రమరవాణా, మనీలాండరింగ్ కేసులకు సంబంధించి తుది క్లియరెన్స్‌కు మరో రూ. 60 లక్షలు డిమాండ్ చేశారు. దాంతో మోసపోయానని గ్రహించిన ఎమ్మెల్యే ఇటీవల హైదరాబాద్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు బ్యాంకు ఖాతాల ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107, Editor : N.Rahul Kumar, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.